సప్తగిరి రియల్ ఎస్టేట్స్

# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 12 సంచిక : 193 శనివారం, డిసెంబర్ 13, 2025 , www.news9-india.com విశాఖపట్నం - హైదరాబాద్ పేజీలు - 12 వెల: 4/-

# ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవం, వ్యవసాయాధారిత రంగాలు

**ఐటీ, ఫార్మా, డిఫెన్స్ రంగాల్లో పెట్టుబడులకు అవకాశం**

**జర్మనీ ప్రతినిధి బృందంతో డిప్యూటి సిఎం భట్టి, శ్రీధర్ బాబుల చర్చ**



**హైదరాబాద్,డిసెంబర్ 12:** ఐటీ, ఫార్మా, డిఫెన్స్ రంగాల్లో తెలంగాణలో భారీ పెట్టుబడుల అవకాశాలు ఉన్నాయని, జర్మన్ కంపెనీలు రాష్ట్రంతో కలిసి పనిచేసేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. భవిష్యత్ దృష్టితో నిర్మాణంలో ఉన్న భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవనం, వ్యవసాయ ఆధారిత రంగాల అభివృద్ధి వంటి ప్రాజెక్టుల్లో కూడా జర్మన్ సంస్థలకు కీలక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం, జర్మనీ మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా శుక్రవారం ప్రజాభవన్‌లో కీలక సమావేశం జరిగింది. డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ మిగతా2లో...

# అల్లూరి జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం


**లోయలో పడ్డ బస్సు.. పదిమంది దుర్మరణం**

**చింతూరు ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు**

**మృతుల కుటుంబాలకు 2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన**

**తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు**



## అంధుల మహిళా క్రికెటర్లకు
# పవన్ అభినందనలు

**● ఒక్కొక్కరికి 5లక్షల చొప్పున చెక్కుల అందచేత**

**● శిక్షకులకు 2లక్షల చొప్పున చెక్కులు పంపిణీ**



**అమరావతి,డిసెంబర్ 12:** ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టుతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. మహిళా అంధ క్రికెటర్లు సాధించిన విజయం దేశానికే గర్వకా రణమన్నారు. శుక్రవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో క్రికెటర్లు, శిక్షకులు, సహాయక సిబ్బందితో డిప్యూటీ సీఎం సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా ప్రపంచ కప్ సాధించిన క్రికెటర్లను అభినందించిన పవన్.. ఒక్కో క్రికెటర్‌కు రూ. 5 లక్షల మిగతా2లో...




# హైదరాబాద్‌లో అఖిలేశ్ యాదవ్

## - సిఎం రేవంత్, కెటిఆర్‌లతో వేర్వేరుగా భేటీ



- రూ.11,718 కోట్లను కేటాయించిన కేంద్రం
- డిజిటల్ జనగణను చేపట్టాలని నిర్ణయం
- పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా ఉపాధిహామీ పేరు
- బీమారంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు
- పీఎం కిసాన్ సమ్మాన్ యోజన..రూ.6,వేల నుంచి రూ.10వేలకు పెంపు
- పిఎం ఆవాస్ యోజన కింద అదనంగా 1.5 కోట్ల గృహాల నిర్మాణం
- నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తికి రూ.35,000 కోట్లతో జాతీయ మిషన్
- ఉభయ తెలుగు రాష్ట్రాలకు నాలుగేసి కేంద్రీయ విద్యాలయాలు
- రాష్ట్రాల మూలధనం పెంపునకు రూ.1.3లక్షల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ
- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు..వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్

## దేశంలో రెండుదశల్లో
# జన కులగణన

**న్యూఢిల్లీ,డిసెంబర్ 12 :** ప్రధాన నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర క్యాబినెట్ ఇవాళ (శుక్రవారం) కీలక నిర్ణయాలు తీసుకుంది. అందులో ముఖ్యమైనది జనగణన కోసం నిధులు కేటాయించడం. ఈ సారి జనగణన కోసం కేటాయించిన రూ. 11,718 కోట్ల బడ్జెట్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 2027లో రెండు విడతల్లో జనగణన జరగనుంది. అయితే ఈసారి డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించి మిగతా2లో...



## భూకంపాలపై చర్యలకు
# ఆదేశించండి

**సుప్రీంలో పిటిషన్‌పై సుప్రీం ఆగ్రహం**

**అందరినీ చంద్రమండలానికి తరలించాలా అని వ్యాఖ్య**

**న్యూఢిల్లీ,డిసెంబర్ 12 :** ప్రజల్ని చంద్రుడి పైకి తరలించాలా? మరెక్కడికైనా పంపాలా? అంటూ సుప్రీం శుక్రవారం పిటిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. భారతదేశ జనాభాలో 75 శాతం మంది భూకంపాల జోన్‌లోనే ఉన్నారని, భూకంపాల వల్ల కలిగే నష్టాన్ని మిగతా2లో...

## విమాన టిక్కెట్ ధరలపై
# నియంత్రణ అసాధ్యం

**నిరంతరాయంగా పరిమితి విధించడం సాధ్యం కాదు**

**లోక్‌సభలో మంత్రి రామ్మోహన్ నాయుడు**



**న్యూఢిల్లీ,డిసెంబర్ 12 :** విమానయాన రంగంలో ఏడాది పొడవునా టికెట్ ఛార్జీలపై నియంత్రణ సాధ్యం కాదని కేంద్రం తెలిపింది. అలాగే ధరలపై పరిమితి విధించడం కూడా అసాధ్యం అని పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. టికెట్ ధరల డీ-రెగ్యులేషన్ వల్ల వినియోగదారులకు కూడా ప్రయోజనకరమని చెప్పారు. పండగల సీజన్‌లో మాత్రం టికెట్ ధరలు పెరగడం సహజమని పేర్కొన్నారు. ఇండిగో సంక్షోభం నేపథ్యంలో విమాన టికెట్ ధరలను నియంత్రించాలంటూ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ప్రైవేట్ మెంబర్ బిల్లుపై శుక్రవారం రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. మిగతా2లో...

## పంచాయితీ ఫలితాలతో
# కాంగ్రెస్ పతనం

**- 44శాతం సీట్లను కూడా గెల్చుకోలేని అధికార పార్టీ**

**- వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి నాంది**

**- పంచాయితీ ఫలితాలపై ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు**



**హైదరాబాద్,డిసెంబర్ 12 :** పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పట్ల ప్రజల్లో వ్యతిరేకత స్పష్టమయ్యిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన చోట కనీసం 44 శాతం సీట్లను కాంగ్రెస్ పార్టీ దాటకపోవడం.. ప్రభుత్వంపై పెరిగిన ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శనమన్నారు. ఈ మేరకు తొలి విడత పంచాయితీ ఎన్నికల ఫలితాలపై కేటీఆర్ శుక్రవారం తన ఎక్స్ ఖాతా వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. పంచాయతీ ఎన్నికలు అధికార పార్టీకి కొంత అనుకూలంగా ఉంటాయని తొలుత ప్రచారం జరిగిందని తెలిపారు. కానీ రేవంత్ పరిపాలనా వైఫల్యంపై ప్రజలు పూర్తిగా విసిగి పోయారని ఈ ఎన్నికల ఫలితాల ద్వారా రుజువైందని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ పతనం రానున్న రోజుల్లో పాతాళానికి పడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ వచ్చే ప్రతి ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం తథ్యమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. తొలి విడత పంచాయతీ పోరులో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని దౌర్జన్యాలు చేసినా.. బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు హోరాహోరీగా పోరాడి.. సర్పంచులు, వార్డు మెంబర్లుగా మిగతా2లో...

## కేశవరావు , పోచారం తదితర
# 9 మందికి కేబినేట్ హోదా

**ఎర్రోళ్ల శ్రీనివాస్ కేసుపై హైకోర్టులో విచారణ**






## సిఎం రేవంత్‌తో ఆర్థికవేత్త
# సుబ్రమణియన్ భేటీ

**- మర్యాదపూర్వకంగానే కలిసినట్లు సమచారం**

**హైదరాబాద్,డిసెంబర్ 12 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ ఆర్థికవేత్త, భారత ప్రభుత్వ మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణియన్ కలిశారు. జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు సమాచారం. అయితే వీరి భేటీలో ఇటీవలి ఫ్యూచర్ సిటీ, పెట్టుబడులు తదితర అంశాలు చర్చకు వచ్చి ఉంటాయని భావిస్తున్నారు. ఇదిలావుంటే శనివారం నగరంలో జరగబోయే 'మెస్సీ గోట్ ఇండియా టూర్' మిగతా2లో...

# అల్లూరి జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం

**అల్లూరిజిల్లా,డిసెంబర్ 12:** అల్లూరి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. అల్లూరి సీతారామ రాజు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. చిత్తూరు జిల్లాకు చెందిన ఓ ప్రైవేటు బస్సు అదుపు తప్పి లోయలో పడింది. ఈ ప్రమాదంలో పదిమంది వరకు మృతి చెందినట్లు సమాచారం. చింతూరు నుంచి మారేడుమిల్లి వెళుతున్న బస్సు ఘాట్‌రోడ్డు వద్ద అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లింది. ఘటనాస్థలి వద్ద ప్రయాణికులు హాహాకారాలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో నిండుగా ప్రయాణికులున్నారు. భద్రాచలంలో ఆలయ దర్శనం చేసుకొని అన్నవరానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు స్థానికుల సాయంతో మృతదేహాలను బస్సు నుంచి వెలికితీశారు. గాయపడిన వారిని వెంటనే చింతూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. 3 అంబులెన్సులు, 5 పోలీసు వాహనాలతో సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఈ బస్సు ప్రమాదం కారణంగా ఆ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అనేక వాహనాలు ఘాట్ రోడ్డులో నిలిచిపోయినట్టు సమాచారం. ప్రమాదానికి గురైన వారందరు చిత్తూరు జిల్లావాసులని అధికారులు వెల్లడించారు. ప్రయాణికుల్లో దాదాపు అందరు వృద్ధులు అని వివరించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో 30 మంది బస్సులో ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో చోటుచేసుకున్న బస్సు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భద్రాచలం నుంచి అన్నవరం వెళుతున్న ప్రైవేటు బస్సు లోయలో పడిన ఘటనలో పలువురు మృతి చెందడంపై సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదం, క్షతగాత్రులకు అందుతున్న సాయంపై అధికారులతో మాట్లాడారు.

బస్సులో మొత్తం 35 మంది ప్రయాణీకులు ఉన్నారని, పలువురు మృతి చెందగా గాయపడిన వారిని చింతూరు ఆసుపత్రికి తరలించామని అధికారులు ముఖ్యమంత్రి తెలియజేశారు.ద్రాచలం సమీపంలో తులసిపాక వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం పట్ల సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. మరణించినవారికి తీవ్ర సంతాపం ప్రకటిం చారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

బాధితులకు అండగా సిపిఎం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని స్థానిక నాయకత్వాన్ని, కార్యకర్తలను కోరారు. ప్రభుత్వం తక్షణం సహాయం అందించి క్షతగాత్రులను, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవం, వ్యవసాయాధారిత రంగాలు

(మొదటి పేజీ తరువాయి)

బాబు కలిసి జర్మనీ పార్లమెంట్ ప్రతినిధి బృందంతో విస్తృతంగా చర్చలు జరిపారు. రెండు దేశాల మధ్య ఐటీ, డిఫెన్స్, ఫార్మా, మెటలర్జీ, స్కిల్ డెవలప్‌మెంట్ వంటి కీలక రంగాల్లో సంయుక్త భాగస్వామ్యానికి మార్గాలు అన్వేషించడంపై ఈ సమావేశం దృష్టి సారించింది. మాట్లాడుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జర్మనీతో తెలంగాణకు ఉన్న సుదీర్ఘ స్నేహ బంధాన్ని గుర్తుచేశారు. తెలంగాణ యువతను జర్మనీ పరిశ్రమలకు అనుసంధానిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. స్కిల్ యూనివర్సిటీలో ప్రత్యేకంగా జర్మన్ లాంగ్వేజ్ విభాగాన్ని ఏర్పాటు చేస్తే, జర్మనీలో ఉన్న ఉపాధి అవకాశాలు తెలంగాణ విద్యార్థులకు మరింత చేరువవుతాయని వివరించారు. సైబర్ సెక్యూరిటీ రంగంలో తెలంగాణ ఇప్పటికే ముందు వరుసలో ఉందని మంత్రి శ్రీధర్ బాబు జర్మన్ బృందానికి వివరించారు. హైదరాబాద్ సైబర్ ఎక్సలెన్స్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక యూనిట్లు, జిల్లాల స్థాయిలో ఏర్పాటు చేస్తున్న సైబర్ సెక్యూరిటీ వింగ్స్, ఆర్థిక నేరాలను ఎదుర్కొనే ఆధునిక ఏఐ టూల్స్?జ్జీ÷ ఈ చర్యలు తెలంగాణను దేశంలోనే అత్యాధునిక సైబర్ సెక్యూరిటీ హబ్‌గా నిలిపాయని పేర్కొన్నారు. ఈ రంగంలో జర్మనీ భాగస్వామ్యం రాష్ట్రాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్తుందని ఆయన తెలిపారు. పాల్గొన్న జర్మన్ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్'ను ప్రత్యేకంగా ప్రశంసించారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ప్రతి రంగంలో స్పష్టమైన లక్ష్యాలు, నిర్మాణాత్మక ప్రణాళికలు ఉండటం అభినందనీయమని అభిప్రాయపడ్డారు. సైబర్ సెక్యూరిటీ, స్కిల్డ్ లేబర్ ఎక్స్ఛేంజ్, విద్య, పరిశ్రమల రంగాలలో తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. జర్మన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఇప్పటికే భారతదేశంలో జర్మనీ పెట్టుబడులు భారీ స్థాయిలో ఉన్నాయని, ముఖ్యంగా బోష్ వంటి మెగా కంపెనీలు తెలంగాణలో తమ కార్యకలాపాలను మరింత విస్తరిం చేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం జర్మనీలో 60,000 మంది భారతీయ విద్యా ర్థులు చదువుతున్నారని, తెలంగాణ యువత ప్రతిభ అంతర్జాతీయంగా అత్యంత గుర్తింపు పొందుతోందని వ్యాఖ్యానించారు. ఎనిమిది మంది జర్మన్ పార్లమెంట్ సభ్యులతో పాటు సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. తెలంగాణ తరఫున ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఇందన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, ట్రాన్స్కో సీఎండీ కృష్ణభాస్కర్, జెన్‌కో సీఎండీ హరీష్, ప్రణాళిక శాఖ సెక్రటరీ బుద ధప్రకాశ్‌జ్యోతి తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### పంచాయితీ ఫలితాలతో

# కాంగ్రెస్ పతనం

(మొదటి పేజీ తరువాయి)

పర్వాన్ని ఎదుర్కొన్నారంటూ వారిని ప్రశంసించారు. ఈ సందర్భంగా గులాబీ సైనికులందరికీ ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల కోసం సాక్షాత్తూ ముఖ్యమంత్రే జిల్లాల్లో పర్యటించి ప్రచారం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇక ప్రత్యామ్నాయం కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని తొలిదశ పంచాయతీ ఫలితాల ద్వారా స్పష్టమైందన్నారు. రానున్న మూడేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా.. పల్లెల్లో పైసా అభివృద్ధి పని జరగదని గ్రామస్తులు ఒక నిర్ధారణకు వచ్చేశారని చెప్పారు. అందువల్లే పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి ఇంతటి ప్రతికూల ఫలితాలు ఎదురయ్యాయని వివరించారు. సగం స్థానాలు కూడా కాంగ్రెస్ గెలవకపోవడం.. పలు ప్రాంతాల్లో 10, 20 ఓట్ల తేడాతోనే బయటపడటం చూస్తే కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ పల్లెల నుంచే ప్రారంభమైందని స్పష్టంగా అర్థమవు తుందన్నారు. రెండేళ్లు గడిచినా ఆరు గ్యారెంటీల పేరిట.. పెన్షన్ల పెంపు, మహాలక్ష్మి, తులం బంగారం హామీ పేరిట చేసిన నయవంచనను గ్రామీణ ప్రాంత ప్రజలు ఇంకా మరిచిపోలేదని తెలిపారు. ఈ విషయాన్ని పంచాయతీ ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పాయన్నారు. యూరియా బస్తాల కోసం నెలల తరబడి పడిన అగచాట్లు, బోనస్ పేరిట చేసిన బోగస్ హామీ, చివరికి పండించిన పంటను అమ్ముకో లేక పడ్డ కష్టాలను అన్నదాతలు గుర్తు పెట్టుకున్నారని ఈ ఫలితాలు రుజువు చేశాయన్నారు. ఐదేళ్లపాటు ప్రగతిపథంలో సాగిన పల్లెల్లో.. గత రెండేళ్లుగా పాలన పడకేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గాడి తప్పిన పారిశుధ్యం, చివరికి ట్రాక్టర్లలో డిజిల్ పోయలేని దుస్థితి పల్లె ప్రజలను ఆలోచింప జేసినట్టు ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. ఇది ఆరంభం మాత్రమే అని స్పష్టం చేశారు.

# కేశవరావు , పోచారం తదితర 9మందికి కేబినేట్ హోదా

- ఎర్రోళ్ల శ్రీనివాస్ కేసుపై హైకోర్టులో విచారణ



**హైదరాబాద్,డిసెంబర్ 12:** కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలతో సహా కొందరికీ కేబినెట్ హోదా కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన జీవో పై హైకోర్టులో బిఆర్ఎస్ నేత సవాల్ చేశారు. ఈ జీవోను సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేత ఏరోళ్ల శ్రీనివాస్ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిల్‌పై శుక్రవారం విచారణ జరిగింది. కాంగ్రెస్ నేతలు కేశవరావు , పోచారం శ్రీనివాసరెడ్డి , సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్, చిన్నారెడ్డిలతోపాటు మరో తొమ్మిది మందికి కేబినెట్ హోదా చట్ట విరుద్ధమని పిటిషన్‌లో ప్రస్తావించారు. రిజిస్ట్రీ అభ్యంతరం చెప్పడంతో చీఫ్ జస్టిస్ బెంచ్ విచారణ చేపట్టింది. ఎమ్మెల్యేల సంఖ్యలో 15 శాతం మాత్రమే కేబినెట్ హోదా ఇవ్వాలని వాదనలు వినిపించారు. ముఖ్యమంత్రి, మంత్రులకు మాత్రమే కేబినెట్ హోదా ఉంటుందని ఏరోళ్ల శ్రీనివాస్ వివరించారు. రిజిస్ట్రీ అభ్యంతరాలను తోసి పుచ్చి ఓ నెంబర్ కేటాయించాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేబినెట్ హోదా కల్పించడాన్ని సవాల్ చేస్తూ 2017లో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిల్ దాఖలు చేశారని గుర్తుచేశారు.

# నేడు మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్

- ఉప్పల్ స్టేడియం వద్ద భారీ బందోబస్తు
- పాస్‌లు ఉన్నవారే రావాలన్న కమిషనర్



**హైదరాబాద్,డిసెంబర్ 12:** ఉప్పల్ స్టేడియంలో శనివారం జరగబోయే అంతర్జాతీయ ఫుట్‌బాల్ ఈవెంట్ కోసం పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు వెల్లడించారు. ఈవెంట్‌కు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. మెస్సీకి జి కేటగిరీ భద్రత కల్పిస్తున్నామని, ఆయన్ని గ్రీన్ ఛానల్ ద్వారా స్టేడియంకు తీసుకువస్తామని సీపీ తెలిపారు. అయితే, వాహనంలో ఉన్నప్పుడు కూడా మెస్సీని చూసే అవకాశం ప్రేక్షకులకు ఉండదని, కాబట్టి అనవసరంగా రోడ్డుపైకి వచ్చి చూసే ప్రయత్నం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. స్టేడియం సామర్థ్యం 39 వేలు అని, దానికి తగ్గట్టుగానే నిర్వాహకులు పాస్‌లు అమ్ముతున్నారని, అయితే స్టేడియం దగ్గర ఎలాంటి పాస్‌లు అమ్మబడవని, కేవలం ఆన్‌లైన్ లోనే పాస్‌లు అమ్మబడతాయని క్లారిటీ ఇచ్చారు. పాసులు ఉన్నవారు మాత్రమే రావాలని, లేనివారు స్టేడియం వద్దకు రావద్దని స్పష్టం చేశారు సీపీ. భద్రత కోసం స్టేడియం పరిసరాల్లో 450 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని, ప్రత్యేక కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు భద్రతను పర్యవేక్షిస్తామని తెలిపారు. అంతేకాకుండా, మోస్ట్ అడ్వాన్స్‌డ్ డ్రోన్‌లతో కూడా నిఘా పెడుతున్నట్లు చెప్పారు. రేపు సాయంత్రం 7 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుందని, సాయంత్రం 4 గంటల నుంచే ప్రేక్షకులను లోపలికి అనుమతిస్తామని సీపీ పేర్కొన్నారు. మెస్సీ కొద్దిసేపు మాత్రమే ఆడతారు కాబట్టి, ప్రేక్షకులు ముందస్తుగానే స్టేడియం చేరుకోవాలని సూచించారు.

# అంధుల మహిళా క్రికెటర్లకు పవన్ అభినందనలు

(మొదటి పేజీ తరువాయి)

చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షలు చొప్పున చెక్కులు అందించారు. ప్రతి మహిళా క్రికెటర్‌కు పట్టు చీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన బహుమతులను అందించి సత్కరించారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ మాట్లాడుతూ.. అంధ క్రికెటర్ల ప్రాక్టీస్ కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని.. అన్ని విధాలా అండగా నిలవాలని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. మహిళా క్రికెటర్లు తెలిపిన అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తామన్నారు. తమ గ్రామానికి రహదారి సౌకర్యం కావాలని దీపిక విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన పవన్.. ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన క్రికెటర్ కరుణ కుమారి చేసిన విజ్ఞప్తులపైనా తక్షణమే చర్యలు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు.

# దేశంలో రెండుదశల్లో జన కులగణన

(మొదటి పేజీ తరువాయి)

జనగణన చేపట్టనున్నారు. కాగా ఇలా డిజిటల్ టెక్నాలజీతో జనగణన చేపట్టడం ఇదే తొలిసారి .బొగ్గు గనుల్లో సంస్కరణలకు కూడా కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అదేవిధంగా మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పునకు కూడా క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. పూజ్య బాపు గ్రామీణ ఉపాధి హామీ పథకంగా ఆ పథకం పేరును మార్చింది. అదే విధంగా ఈ పథకం కింద పని దినాలను 100 నుంచి 120కి పెంచింది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. అదేవిధంగా భారత్-ఒమన్ ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్‌కు, బీమా రంగంలో ఫుల్ ఎఫ్‌డీఐలకు కూడా కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. కాగా జనగణనతోపాటే కులగణనను కూడా కేంద్రం చేపట్టనుందని మంత్రి తెలిపారు. అయితే వ్యక్తుల కులం వివరాలు దాచి ఉంచుకునే అవకాశం పౌరులకు కల్పిస్తున్నామని ఆయన చెప్పారు. డిజిటల్ డాటాలో పౌరులు తమ వ్యక్తిగత వివరాలను హైడ్ చేసుకుంటే ఎవరికీ కనిపించవని, కేవలం ప్రాథమిక సమాచారం మాత్రమే కనిపిస్తుందని స్పష్టం చేశారు.

# భూకంపాలపై చర్యలకు ఆదేశించండి

(మొదటి పేజీ తరువాయి)

తగ్గించడానికి అధికారులు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేస్తూ అత్యున్నత న్యాయస్థానం, ఈ వ్యాఖ్యలు చేసింది.ఈ కేసును జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ముందు వినిపించేందుకు పిటిషన్ స్వయంగా హాజరయ్యారు. గతంలో ఢిల్లీ మాత్రమే అధిక భూకంప జోన్ భాగంలో ఉండేదని, కానీ ఇటీవల భారత్ జనాభాలో 75 శాతం మంది ఈ జోన్ లో ఉన్నారని తెలిపారు. దీనికి ప్రతిగా..అయితే మనం అందర్ని చంద్రుడిపైకి లేదా మరెక్కడికైనా తరలించాలా అంటూ ధర్మాసనం ప్రశ్నించింది. ఇటీవల జపాన్ లో పెద్ద భూకంపం వచ్చిందని పిటిషనర్ చెప్పారు. మనం ముందుగా ఈ దేశంలోకి అగ్నిపర్వతాలు తీసుకురావాలి, అప్పుడు మనం భారత్‌ను జపాన్‌తో పోల్చవచ్చు అని ధర్మాసనం పేర్కొంది.భూకంపం సంభవించి నప్పుడు నష్టాన్ని తగ్గించడానికి అధికారులు ఏర్పాట్లు చేయాలని పిటిషనర్ కోరాడు. దీనికి ప్రతిగా అది ప్రభుత్వం చూసుకోవాల్సిన విషయమని, ఈ కోర్టు దీనిని చేయలేదని, పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు ధర్మాసనం చెప్పింది.

# విమాన టిక్కెట్ ధరలపై నియంత్రణ అసాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

టికెట్ ధరల డీ-రెగ్యులేషన్ వల్ల పౌరవిమానయాన రంగం వృద్ధి చెందుతుందని చెప్పారు. అప్పుడే కొత్త ప్లేయర్లు ఈ రంగంలోకి ప్రవేశించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. అలాగని కంపెనీలు ఇష్టమొచ్చినట్లుగా ధరలు పెంచుకుంటామంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని స్పష్టంచేశారు. అవసరమైన సమయాల్లో జోక్యం చేసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందన్నారు. కంపెనీలు తమకు దఖలు పడిన అధికారాన్ని దుర్వినియోగం చేసిన సందర్భాల్లో ప్రభుత్వం జోక్యం చేసుకున్న ఉదంతాలనూ పస్తావించారు.కొవిడ్, కుంభమేళా, పహల్గాం ఉగ్రదాడి సమయాల్లో విమాన టికెట్ ధరలు అసాధారణంగా పెరిగినప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకుందన్నారు. అలాంటి సందర్భాల్లో ప్రభుత్వం తన ప్రత్యేక అధికారాలను వినియోగించి టికెట్ ధరలను అదుపు చేసిందని తెలిపారు.ఏవియేషన్ ఎకోసిస్టమ్ అభివృద్ధికి దీర్ఘకాలిక దృష్టితో ప్రభుత్వం చూడాల్సి ఉంటుందని, అంతే తప్ప కేవలం ఛార్జీలపై పరిమితి ఒక్కటే పరిష్కారం కాదని చెప్పారు. ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుంటే దేశంలో విమాన టికెట్ ధరలు తగ్గుముఖం పట్టాయని చెప్పారు.

# సిఎం రేవంత్‌తో ఆర్థికవేత్త సుబ్రమణియన్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

అనేది ఓ ప్రైవేట్ ఈవెంట్ అయినప్పటికీ రాహూల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ప్రత్యేకంగా హాజరు కావాల్సిందిగా కోరినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ బయలుదేరే ముందు ముఖ్యమంత్రి అక్కడి మీడియాతో మాట్లాడారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ ఫుట్ బాల్ ప్లేయర్ లియోనెల్ మెస్సీ ఈనెల 13న హైదరాబాద్ వస్తున్నారని.. ఓ ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని సీఎం చెప్పారు. ఈ కార్యక్రమానికి తననూ ప్రత్యేక అతిథిగా పిలిచారని.. అయితే ఇది ప్రభుత్వానికి సంబంధం లేని ఈవెంట్ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం తరుఫున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెస్సీతోపాటు లూయిస్ సువారెజ్, రోడ్రిగో డి పాల్ వంటి అంతర్జాతీయ క్రీడాకారులు పాల్గొంటారు. అయితే, ఈ కార్యక్రమంలో మెస్సీ వర్సెస్ రేవంత్ రెడ్డి జట్లు 5 నిమిషాలపాటు మ్యాచ్ ఆడనున్నారు. మెస్సీతోపాటు ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# హైదరాబాద్‌లో అఖిలేశ్ యాదవ్

**హైదరాబాద్,డిసెంబర్ 12:** నగరానికి వచ్చిన ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో అఖిలేష్ యాదవ్ భేటీ అయ్యారు. వివిధ రాష్ట్రాలు, జాతీయ స్థాయిలో రాజకీయ పరిస్థితులపై ఇరువురు చర్చించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అఖిలేష్‌కు రేవంత్‌రెడ్డి వివరించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలో ఉత్తర్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ పర్యటిస్తున్నారు. అధికార, ప్రతిపక్ష నేతలను కలుస్తూ తాజా రాజకీయ పరిస్థితులపై చర్చిస్తున్నారు.ఆ తర్వాత కాసేపటికి నందినగర్‌లోని కేటీఆర్ నివాసానికి అఖిలేశ్ యాదవ్ చేరుకోగా బీఆర్ఎస్ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్, హరీష్ రావుతో భేటీ అయ్యారు. తెలంగాణ తాజా రాజకీయ అంశాలపై నేతలంతా చర్చించారు. అనంతరం హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్దకు చేరుకున్న అఖిలేశ్.. యాదవ సంఘాల సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కడపలో వ్యక్తి దారుణ హత్య



**కడప న్యూస్-9 డిసెంబర్ 12:** కడప నగరం లోని రిమ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న శ్రీరామ్ నగర్ వద్ద శుక్రవారం ఉదయం దారుణ హత్య జరిగింది. నవీన్ కుమార్ అనే వ్యక్తి ని బండరాయితో కొట్టి చంపిన గుర్తు తెలియని వ్యక్తులు. వివరాలు తెలియ రావలసి ఉంది. విషయం తెలిసిన వెంటనే రిమ్స్ పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్నారు.

# జై భారత్ నేషనల్ పార్టీ నేత అంజలి బిజెపి లో చేరిక



**తంబళ్లపల్లె (న్యూస్ 9 )డిసెంబర్ 12** బీజై భారత్ నేషనల్ పార్టీ తంబళ్లపల్లె నియోజకవర్గ ఇంచార్జ్ పీట్ల అంజలి విశ్వనాథ్ ఆ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరారు. పీట్ల అంజలి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ తరపున పోటీ చేసి గణనీయమైన అణగారిన వర్గాల ఓట్లు సాధించి తదుపరి అణగారిన వర్గాల ప్రజల సమస్యల పట్ల అలుపెరుగని పోరాటం చేస్తూ వచ్చింది. అంజలి చేస్తున్న ప్రజా పోరాటానికి జై భారత్ పార్టీ నుండి సహకారం లేకపోవడంతో పార్టీ విడాలని నిర్ణయించుకుంది. ఆమె చేసిన ప్రజా పోరాటాలను గమనించిన బిజెపి నాయకులు పీట్ల అంజలిని పార్టీలోకి ఆహ్వానించారు. గురువారం రాజంపేట బిజెపి కార్యాలయంలో జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్ అంజలికి బిజెపి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రం తో పాటు దేశంలో బిజెపి సారధ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబులు డబుల్ ఇంజన్ సర్కార్ తో అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారని వారు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజల్లో వస్తున్న స్పందన చూసి బిజెపి లోకి చేరినట్లు చెప్పారు. ఈనెల 14వ తేదీ మదనపల్లిలో జరిగే వాజ్ పాయ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి తంబళ్లపల్లె నుండి భారీ ఎత్తున కార్యకర్తలను తరలించి అధినాయకుల ఆశీర్వాదాలు తీసుకుంటారన్నారు. ఆమె వెంట తంబళ్లపల్లె నియోజకవర్గం లోని నాయకులు పాల్గొన్నారు.

# నేడు మాజీ ఎమ్మెల్యే రఘురాంరెడ్డి బి.మఠం రాక

**బ్రహ్మంగారిమఠం(న్యూస్ 9)డిసెంబర్ 12:**నేడు అనగా శనివారం శ్రీ ఈశ్వరిదేవి ఆరాధన మహోత్సవాన్ని పురస్కరించుకొని అమ్మవారి దర్శనానికై మాజీ శాసన సభ్యులు,వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌శెట్టిపల్లి రఘురామిరెడ్డి బి.మఠం విచ్చేయుచున్నారు. ఉదయం 10:00 గంటలకు శ్రీఈశ్వరీ దేవి మఠం విచ్చేయుచున్నారు.కావున మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు,వైఎస్ఆర్‌సీపీ కార్య కర్తలు,ప్రజా ప్రతినిధులు, మాజీ ఎంపీటీస లు,కార్యకర్తలు అభిమానులు తప్పనిసరిగా హాజరు కావాలని వారు తెలియజేశారు.



# అశ్వ వాహనంపై ఊరేగిన శ్రీ ఈశ్వరి మాత



**బ్రహ్మంగారిమఠం(న్యూస్ 9) డిసెంబర్ 12:**జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి ఆరాధన మహోత్సవాల సందర్భంగా శుక్రవారం పురవీధుల్లో అశ్వ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన జగన్మాత శ్రీ ఈశ్వరిదేవి అమ్మవారు.ఈ ఆరాధన మహోత్సవాలు శ్రీ ఈశ్వరీదేవి మఠం మఠాధిపతి శ్రీ వీర శివకుమార్ స్వామి ఆధ్వర్యంలో వైభవంగా జరుగుతున్నట్లు శ్రీ ఈశ్వరిదేవి మఠం కార్య నిర్వహణ అధికారి జగన్మోహన్ రెడ్డి తెలియజేశారు.శనివారం శ్రీ జగన్మాత ఈశ్వరి దేవి అమ్మవారు సజీవ సమాధి వహించిన సుదినం.కావున నేడు అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి సేవలో పాల్గొంటారు.

# నేరాల నివారణకు ప్రజలు సహకరించాలి

**మైదుకూరు న్యూస్ -9 డిసెంబర్ 12:** కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఉత్తర్వుల మేరకు మైదుకూరు డిఎస్పి జి రాజేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో మైదుకూరు పట్టణ సిఐ కె. రమణా రెడ్డి, ఎస్ఐ చిరంజీవి, బ్రంహ్మంగారిమఠం ఎస్ ఐ శివ ప్రసాద్ మరియు సిబ్బంది, హెూంగార్డ్స్ తో కలిసి మైదుకూరు పట్టణం పరిధిలోని ఇందిరమ్మ కాలనీ లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పాత నేరస్తులు, సస్పెక్ట్ షీటర్, గంజాయి నేరస్తుల ఇళ్లల్లో తనిఖీలు చేశారు. పాత నేరస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. వాహన పత్రాలు సరిగా లేని 8 బైక్ లను స్వాధీనం చేసుకున్నారు. ఇందిరమ్మ కాలనీ ప్రజలతో మైదుకూరు పట్టణ సిఐ కె.రమణా రెడ్డి మాట్లాడుతూ నేరాల నివారణకు ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. చట్టవ్యతిరేక , అసాంఘిక కార్యక్రమాల గురించి ఎప్పటికప్పుడు పోలీసులకు



సమాచారం అందించాలన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు



అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు.

# జిల్లాలో ప్రజల భద్రతకు 'విజిబుల్ పోలీసింగ్'

**కడప బ్యూరో న్యూస్-9 డిసెంబర్ 12:** జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పోలీసులు 'విజిబుల్ పోలీసింగ్' కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువవుతూ, నేరాలను నియంత్రించడం, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నారు.

**వాహనాల తనిఖీలు:**

అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ముఖ్యంగా నిషేధిత వస్తువులు, గంజాయి వంటి వాటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నారు.

**సైబర్ నేరాలపై అవగాహన:**

ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ పంచుకోవద్దని సూచిస్తున్నారు.

**రహదారి భద్రత నిబంధనలు:**

రహదారి భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నారు. ద్విచక్ర



వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని స్పష్టం చేస్తున్నారు.

**నియమ ఉల్లంఘనలపై కఠిన చర్యలు:**

సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. అలాగే, ఆటోలలో పరిమితికి మించి



ప్రయాణికులను ఎక్కించుకుంటే కూడా చర్యలు తప్పవని స్పష్టం చేస్తున్నారు. విజిబుల్ పోలీసింగ్ ద్వారా పోలీసులు ప్రజల మధ్య ఉంటూ వారికి రక్షణ కల్పిస్తున్నారు. ప్రజలు భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదురొంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు.

# పోలేరమ్మ వద్ద హుండీ చోరీ నిందితులను తేల్చడంలో జాప్యం ఎందుకో

**- పోలేరమ్మ హుండీ దొంగలను ఉద్దేశపూర్వకంగానే దేవాదాయ శాఖ అధికారులు కాపాడుతున్నారా**

**- పోలేరమ్మ హుండీ చోరీ విషయాన్ని ఉద్దేశపూర్వకంగానే దాట వేస్తున్న అధికారులు**

**సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.శివకుమార్ ఆరోపణ**

**బ్రహ్మంగారిమఠం(న్యూస్ 9)డిసెంబర్ 12:**మండల కేంద్రంలోని పోలేరమ్మగుడి హుండీ దొంగతనం విషయంలో దోషులను తేల్చడానికి జాప్యం ఎందుకని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ ప్రశ్నించారు.శుక్రవారం బ్రహ్మంగారి మఠం సుందరయ్య భవన్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ తో కలిసి వారు మాట్లాడుతూ నవంబర్ 11వ తేదీన పోలేరమ్మ హుండీ లెక్కింపు కోసం హుండి సీల్ ఓపెన్ చేసే సమయంలో,అప్పటికే తెరిచి ఉన్న తాళం వీడియోల రూపంలో బహిర్గతమైందని,దీనికి సంబంధించిన దోషులు ఎవరన్నది నెలరోజులైనా తేల్చకపోవడంపై దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు,దేవస్థానం మేనేజర్ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని వారు దుయ్యబట్టారు.ఈ సంవత్సర కాలంలో ఇదే అమ్మవారి వద్ద ఇంతకు ముందు కూడా హుండీ దొంగతనం జరిగిన విషయాన్ని వారు గుర్తు చేశారు.సంవత్సర కాలంలో రెండు మార్లు హుండీ




చోరీకి గురైందని,ఈ విషయం ప్రజలకు తెలిసినదేనని,ప్రజలకు తెలియకుండా ఎన్నిసార్లు హుండీలోని డబ్బులు మాయమయ్యాయోనని వారు అనుమానం వ్యక్తం చేశారు. బ్రహ్మంగారి దేవస్థానం పోలేరమ్మ దేవస్థానం బ్రహ్మంగారి మఠానికి ప్రధాన ఆదాయ వనరులుగా ఉందని ప్రతి ఆది,మంగళవారాల్లో వందలు,వేల సంఖ్యలో భక్తాదులు పోలేరమ్మ దగ్గరికి వస్తుంటారని వారు గుర్తు చేశారు.పోలేరమ్మ హుండీ విషయం బహిర్గతం అయింది కాబట్టి ప్రజలకు తెలిసిందని,మిగతా హుండీలు సైతం ఇదే రకంగా జరగలేదు అని అనుకోవలసిన అవసరం లేదని వారు అనుమానం వ్యక్తం చేశారు.ఇంత జరిగినా కూడా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు స్పందించకపోవడం చూస్తుంటే దేవస్థాన పరిధిలోని ఇతర ఆదాయ వనరుల్లో కూడా పెద్ద మొత్తంలో చేతులు మారుతున్నాయని, వాటి ల్లో అధికారులు,సిబ్బంది పాత్ర ఉందని తేటతెల్లమవుతుందని వారన్నారు.దేవస్థానం పరిధిలోని అనేక విషయాల్లో అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, తమకు తోచినట్టు వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు.త్వరగా పోలేరమ్మ హుండీ రెండుసార్లు చోరీకి సంబంధించిన నిందితులను వెలికి తీయాలని,దీని వెనక ఉన్నవారిని, సహకరించే వారిపై కేసులు నమోదు చేయాలని,భవిష్యత్తులో దేవస్థానం పరిధిలో అవినీతి,అక్రమాలు జరగకుండా ఉన్నతాధి కారులు నిరంతరం పర్యవేక్షించాలని,అలా జరగని పక్షంలో గ్రామ ప్రజలతో కలిసి ఆందోళనా కార్యక్రమాలను రూపొంది ంచవలసి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సానా గోవిందస్వామి,హరి,అరవింద్,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# పందుల యజమానులపై చర్యలు తీసుకోవాలి

**- పందుల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యం ఏంటి..?**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ సూటి ప్రశ్న**

**బ్రహ్మంగారిమఠం(న్యూస్ 9)డిసెంబర్ 12:**మండల కేంద్రము మరియు పుణ్యక్షేత్రములో పందుల వల్ల యాత్రికులు రైతులు,నివాసాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పందుల యాజమాన్యంపై చర్యలు తీసుకోవడంలో అధికారులు ఎందుకు మీనవేశాలులెక్కిస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ ప్రశ్నించారు.శుక్రవారం సుందరయ్య భవన్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలో వివిధ రాష్ట్రాల నుండే కాక విదేశాల నుండి సైతం పెద్ద ఎత్తున భక్తులు వస్తుంటారని,బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ ఉన్నందున పర్యాటక రంగంగా కూడా ఈ ప్రాంతం ప్రాముఖ్యతను సంతరించు కుందని,ఇటువంటి పుణ్యక్షేత్రంలోని ప్రజలు అనునిత్యం పందుల సమస్యతో సతమతమవుతున్నారన్నారు. సమస్యను పరిష్కరించవలసిన అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం చలికాలం కావడంతో పందులకు సీజనల్ వ్యాధులు సోకి ఎక్కడపడితే అక్కడ పదుల సంఖ్యలో మరణిస్తున్నాయని,దీనివల్ల గ్రామ ప్రజలు దుర్గంధం మధ్యనే జీవించవలసిన దౌర్భాగ్యము ఏర్పడిందని,ఇంత జరుగుతున్నా సచివాలయం కార్యదర్శి గానీ ఎంపీడీవో పట్టించుకోకపోవడం అన్యాయం అన్నారు.పందులు చనిపోయి కుల్లి చెడు వాసన




రావటం వల్ల చిన్న పిల్లలకు వివిధ రకాల జబ్బులు వచ్చే అవకాశం ఉందని,ఈ వాసన ద్వారా నివాసాలలో ఉంటున్న ప్రజలు ఇళ్లలో ఉండలేని పరిస్థితి ఏర్పడుతుందని,ఇంత జరుగుతున్నా పందుల యాజమాన్యం చనిపోయిన పందులను గ్రామం వెలుపలికి తీసుకువెళ్లి ఖననం చేయడం లేదని,పందుల ద్వారా లక్షలాది రూపాయలు సంపాదించే యజమానులు అవి చనిపోతే తమకు సంబంధం లేదన్నట్లు వ్యవహరించటం మానవత్వం కాదని,తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్న పందుల యజమానులపై సచివాలయ కార్యదర్శి,ఎంపీడీవోలు చట్టపరమైన చర్యలకు సిద్ధపడాలని గ్రామ ప్రజల్ని దుర్గంధం బారి నుండి రక్షించాలని వారు డిమాండ్ చేశారు.రెండు రోజుల్లో సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించని పక్షంలో సచివాలయాన్ని సిపిఎం ఆధ్వర్యంలో ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.ఈసమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్,మండల కమిటీ సభ్యులు హరి,గోవిందు, నాయకులు అరవింద్,దేవా,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా ఆదిత్య మెడికవర్ ఎండీ డాక్టర్ పాకనాటి కృష్ణ శ్రవంత్, డాక్టర్ అమూల్య మానవత్వం

**- రోడ్డు ప్రమాదంలో మరణించిన ఉద్యోగి కుటుంబానికి 2.5 లక్షల సహాయం**



**గుంటూరు న్యూస్-9 డిసెంబర్ 12:** వైద్య రంగంలో సేవలతో పాటు మానవతా విలువలను నిలబెట్టే వ్యక్తిగా ప్రసిద్ధి గాంచిన ఆదిత్య మెడికవర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ ఎముకలు, కీళ్ల వ్యాధుల నిపుణులు, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ పాకనాటి కృష్ణ శ్రవంత్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.గత రెండేళ్లుగా అదే ఆసుపత్రిలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌గా నిబద్ధతతో పనిచేసిన రాధారపు నరేంద్రబాబు ఇటీవలి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలవ్వడం ఆయన కుటుంబాన్ని తీవ్రంగా కుంగగొట్టింది. ఈ ఘటన తెలుసుకున్న డాక్టర్ కృష్ణ శ్రవంత్ శుక్రవారం నరేంద్రబాబు కుటుంబాన్ని పరామర్శించి వారికి రెండున్నర లక్షల చెక్ ను అందించారు. ఆ కుటుంబానికి ఆపత్కాలంలో అండగా నిలిచి, మానవతా హృదయం ఎలాంటిదో చూపించారు.వారికి తక్షణ ఉపశమనం కల్పించేందుకు 2.5 లక్షల ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ శ్రవంత్, నరేంద్రబాబు భార్యను వ్యక్తిగతంగా ధైర్య పరచి, ఆమె అర్హతలకు అనుగుణంగా ఆదిత్య మెడికవర్ హాస్పిటల్‌లో ఉద్యోగం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ నిర్ణయం కుటుంబానికి తిరిగి నిలబడే బలం, భవిష్యత్తుపై నమ్మకం ఇచ్చిందని హాస్పిటల్ సిబ్బంది పేర్కొన్నారు. తన సంస్థలో పనిచేసిన ఉద్యోగుల పట్ల బాధ్యత, వారి కుటుంబాల పట్ల చూపిన అనుబంధం, ఆపదలో అండగా నిలిచే హృదయం డాక్టర్ కృష్ణ శ్రవంత్ వ్యక్తిత్వానికే అద్దం పడుతున్నాయి. ఆయన చర్య నరేంద్రబాబు కుటుంబానికి ఆశ అవ్వడమే కాకుండా, సమాజానికి సానుభూతి%-%సేవల విలువలను చాటి చెప్పే గొప్ప సందేశంగా నిలుస్తోందని పలువురు వైద్య వర్గాలు పేర్కొంటున్నారు. ఉద్యోగుల సంక్షేమం, మానవీయ విలువల పరిరక్షణలో ఆదిత్య మెడికవర్ హాస్పిటల్ మరోసారి తన ప్రత్యేకతను నిరూపించుకుంది. వైద్య రంగంలో ఇలాంటి మానుషత్వం అరుదుకు చేరిన ఈ కాలంలో, డాక్టర్ శ్రవంత్ హృదయపూర్వక నిర్ణయం అందరి ప్రశంసలను అందుకుంటోంది. ఈ కార్యక్రమంలో ఆదిత్య మెడికవర్ హాస్పిటల్స్ ఎండి ప్రముఖ న్యూరాలజీ వైద్య నిపుణులు డాక్టర్ అమూల్య ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# కె.ఎస్.ఆర్ నర్సింగ్ కాలేజ్ విద్యార్థులకు పరామర్శ

**- తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి**





**తాడిపత్రి, డిసెంబర్ 12:** అనంతపురం పట్టణం కె.ఎస్.ఆర్ నర్సింగ్ కాలేజీలో ఇటీవల నర్సింగ్ విద్యను అభ్యసిస్తూ ఎస్సి నంబర్ వన్ హాస్టల్ నందు ఉంటున్న ముచ్చుకోట గ్రామానికి చెందిన నలుగురు విద్యార్థినులు హాస్టల్ వార్డెన్ తిట్టింది అని మనస్థాపం చెంది వాస్మాల్ తాగడం జరిగింది. అనంతరం వీరిని హాస్టల్ సిబ్బంది జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందజేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న కె.ఎస్.ఆర్ నర్సింగ్ కాలేజ్ శుక్రవారం విద్యార్థులని సమస్యను తెలుసుకొని పరామర్శించారు. ఈ సందర్భంగా ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేలా చూడాలని హాస్టల్ సిబ్బందికి తెలియచేస్తూ విద్యార్థులకు మీకు అండగా ఉంటానని, మీకు ఏదైనా సమస్య వస్తే తనకు లేదా తన కార్యాలయానికి తెలియచేయాలని చెప్పి విద్యార్థినులకు మనోధైర్యాన్ని కల్పించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# ఫ్లాగ్ డే సందర్భంగా ఎన్ సి సి క్యాడెట్లు విరాళాల సేకరణ

**- విరాళాల సేకరణలో శ్రీ బాలశివ డిగ్రీ కళాశాల ఎన్ సి సి విద్యార్థులు**

**- దేశ రక్షణలో ప్రాణాలను పణంగా పెట్టి సేవలందిస్తున్న సైనికుల సంక్షేమం ఆర్మ్డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే ప్రాముఖ్యతను వివరిస్తూ, సైనికుల త్యాగానికి గుర్తుగా ఇస్తున్న ఈ విరాళం ఎంతో విలువైనది**

**ఎన్ సి సి,సిటిఓ.**

**భూమిరెడ్డి రవికళ్యాణ్**




**మైదుకూరు న్యూస్9** మైదుకూరులో ఫ్లాగ్ డే సందర్భంగా విరాళాల సేకరణలో శ్రీ బాలశివ డిగ్రీ కళాశాల ఎన్ సి సి విద్యార్థులు కడప 30వ ఆంధ్ర బెటాలియన్ ఎన్సిసి కమాండింగ్ అధికారి ఆదేశాల మేరకు మైదుకూరులోని వనిపెంట రోడ్ లో ఉన్న శ్రీ బాలశివ యోగేంద్ర మహారాజు డిగ్రీ కళాశాలఎన్సిసి సిటీవో భూమిరెడ్డి రవికళ్యాణ్ ఆధ్వర్యంలో కళాశాలలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఫ్లాగ్ డే సందర్భంగా ఎన్సిసి క్యాడెట్లు స్వచ్ఛంద విరాళాలు సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మొదట కళాశాల ప్రిన్సిపల్ ఎస్ బి సురేష్ బాబు ఎన్సిసి క్యాడెట్లుతో కలిసి డొనేషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణ కొరకు కవచంగా ఏర్పడి ఉన్న సైనికులకు విరాళాలు విరివిగా అందించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా సిటిఓ భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూ దేశ రక్షణలో ప్రాణాలను పణంగా పెట్టి సేవలందిస్తున్న సైనికుల సంక్షేమం ఆర్మ్డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే ప్రాముఖ్యతను వివరిస్తూ, సైనికుల త్యాగానికి గుర్తుగా ఇస్తున్న ఈ విరాళం ఎంతో విలువైనదని, సేకరించిన విరాళాలను జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయానికి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం కళాశాల నుండి మొదలై మైదుకూరు పట్టణ ప్రాంతాలలో ర్యాలీలు చేపట్టి ర్యాలీతోపాటు విరాళాలను ప్రజల నుండి వివిధ కార్యాలయలలోని అధికారుల నుండి విరాళాలు సేకరిస్తామని తెలిపారు. డిసెంబర్ నెల రోజువారిగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు మరియు ఎన్సిసి విద్యార్థులు, పాల్గొన్నారు.

# పెద్దేరు ప్రాజెక్టు పేరు గొప్ప-సౌకర్యాలు శూన్యం

**- పట్టించుకోని పర్యాటకశాఖ**

**- వేధిస్తున్న నిధుల కొరత**





**తంబళ్లపల్లె (న్యూస్ 9 )డిసెంబర్ 12 :** అన్నమయ్య జిల్లాలోనే తంబళ్లపల్లెకు సమీపంలోనే పెద్దేరు ప్రాజెక్టు అతిపెద్ద సాగునీటి ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టు ఆయకట్టులో సుమారు 5 వేల ఎకరాల సాగు తో తంబళ్లపల్లె, పెద్దమండెం మండలాల్లోని సుమారు పదివేల మంది రైతులు, కూలీలకు జీవగర్ర గా నిలిచింది. ప్రాజెక్టు నిండితే ప్రాజెక్టుతో పాటు పార్కులు సందర్శనకు ప్రతిరోజు వందలాదిమంది పర్యాటకులతో కళకళ లాడుతుంది. అయితే ప్రాజెక్టు కు వెళ్లడానికి తంబళ్లపల్లె-పెద్దమండెం ప్రధాన రహదారి నుండి రోడ్డు పూర్తిగా గుంతలమయమైంది. ప్రాజెక్టు వద్ద గతంలో నిర్మించిన గెస్ట్ హౌస్, పంప్ హౌస్, క్వార్టర్స్ శిథిలావస్థకు చేరుకున్నాయి. పర్యాటకులకు కనీస సౌకర్యాలు లేకపోవడంతో నేటి ప్రాజెక్టు, పార్కు, రోడ్డు మరమ్మతులకు పాలకవర్గం నిధులు లేక చేతులెత్తేస్తున్నారు. ప్రాజెక్టు కుడి ఎడమ కాలువల ద్వారా రైతులకు సాగునీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు వద్ద సౌకర్యాల లేమితో సందర్శకులు నిరాశ, నిస్పృహ ప్రదర్శిస్తున్నారు. పెద్దేరు ప్రాజెక్టుతో పాటు పార్కులు సుందరీకరణ, పిల్ల కాలవల మరమ్మతులు, తాగునీరు, రోడ్డు మరమ్మతులు,మౌలిక వసతులు, బోటింగ్ సిస్టం, గెస్ట్ హౌస్ నిర్మాణాలు, రెయిన్ గేజ్ ఏర్పాటు,నిరంతర విద్యుత్తు ఏర్పాటు చేస్తే ప్రతిరోజు పర్యాటకుల సందర్శనతో పాటు ఆదాయం పెరిగే ఆస్కారం ఉంది. దీంతోపాటు ప్రాజెక్టు పరిధిలో చేప పిల్లల పెంపకం ప్రాజెక్టు ఏర్పాటుతో స్థానిక ప్రజలకు జీవనోపాధి ఏర్పడుతుంది. పెద్దేరు ప్రాజెక్టు కు పూర్తిస్థాయిలో ఈ సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన దృష్టి సాధించాల్సి ఉంది. ఇప్పటికైనా ప్రాజెక్ట్ ఇరిగేషన్ అధికారులు, పర్యాటక శాఖ అధికారులు, పంచాయతీరాజ్, ఉపాధి హామీ శాఖల అధికారులు స్పందించి ఎంతో ఉన్నత ఆశయంతో నిర్మించిన పెద్దేరు ప్రాజెక్ట్ కు పూర్వవైభవం తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం చొరవ చూపాలని ప్రాజెక్టు ఆయకట్టు చైర్మన్ కొటాల శివకుమార్, కమిటీ సభ్యులు, ఆయకట్టు రైతులు, కూలీలు, రెండు మండలాల ప్రజలు కోరుతున్నారు. పదవి తప్ప రూ10 లేదు ప్రాజెక్టు అభివృద్ధి ఎలా! ప్రాజెక్ట్ ఆయకట్టు చైర్మన్ కొటాల శివకుమార్. పెద్దేరు ప్రాజెక్టు చైర్మన్ గిరి తప్ప ?10 లేదు. గత పాలకుల నిర్లక్ష్యంతో ప్రాజెక్టులో అన్ని సమస్యలే. ప్రాజెక్టులో రోడ్లు, పార్కులు, పర్యాటకులకు మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేయాలి

# భారత ప్రభుత్వం, క్రీడా మంత్రిత్వ శాఖ, మై భారత్, అమ్మ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో నియోజకవర్గ వాలీబాల్ పోటీలు ఘనవిజయం

**- యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి దేశ అభివృద్ధికి తోడ్పడాలి**

**- శరీర దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఆనందం కొరకు క్రీడలు ముఖ్యం ,అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణారెడ్డి**

**- వాలీబాల్ పోటీలు నందు ప్రథమ స్థానంలో కరుణగిర జట్టు, ద్వితీయ స్థానంలో శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజు డిగ్రీ కళాశాల జట్టు**

**- గెలుపొందిన వారికి నగదు బహుమతి తో పాటు ట్రోఫీ,మెడల్స్, సర్టిఫికెట్స్ ప్రధానం చేసిన అతిథులు**






**మైదుకూరు న్యూస్9** భారత ప్రభుత్వం, క్రీడా మంత్రిత్వ శాఖ, మై భారత్ మరియు అమ్మ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో మేధా డిఫెన్స్ అకాడమీ క్రీడా మైదానం నందు నిర్వహించిన నియోజకవర్గ స్థాయి పోటీలు ముగియడం జరిగింది.ఈ వాలీబాల్ పోటీలో నందు 12 జట్లు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది విచ్చేసిన అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణారెడ్డి వాలీబాల్ పోటీలు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐ రమణారెడ్డి మాట్లాడుతూ శరీర దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఆనందం కొరకు క్రీడలు ఎంతో ముఖ్యమని ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో ఆడాలని ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ వాలీబాల్ పోటీలు నందు ప్రథమ స్థానంలో నిలిచిన కరుణగిర జట్టు, ద్వితీయ స్థానంలో నిలిచిన శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజు డిగ్రీ కళాశాల జట్లకు నగదు బహుమతి తో పాటు ట్రోఫీ,మెడల్స్, మరియు సర్టిఫికెట్స్ మేధా డిఫెన్స్ అకాడమీ కళాశాల ప్రిన్సిపాల్ రాజారెడ్డి, శ్రీ బాలశివ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎన్ సి సి ,సిటిఓ భూమిరెడ్డి రవికళ్యాణ్, అమ్మ సేవా సమితి చైర్మన్ వాగ్దాడం శివశంకర్, సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా అందించడం జరిగింది.

# రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నేడు శ్రీ ఈశ్వరి దేవికి సారే చీర సమర్పణ

**- రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పావులూరు హనుమంతరావు**

**- కానిపాకం బోర్డు సభ్యురాలు వడ్ల రాజ్యలక్ష్మి రాష్ట్ర విశ్వబ్రాహ్మణ మహిళా మూర్తుల ఆధ్వర్యంలో కుంకుమార్చన**



**బ్రహ్మంగారి మఠం(న్యూస్ 9) డిసెంబర్ 12:** భూత భవిష్యత్తు వర్తమాన కాలజ్ఞాన సృష్టికర్త జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి పౌత్రి జగన్మాత శ్రీశ్రీశ్రీ ఈశ్వరి మహాదేవి 236వ ఆరాధన గురుపూజ మహోత్సవముల సందర్భంగా నేడు అమ్మవారు పరమ నిష్టాగరిష్టులై సజీవ సమాధి వహించిన పవిత్ర సుధినమును పురస్కరించుకొని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పావులూరి హనుమంతరావు, మహిళా సంఘం అధ్యక్షురాలు సుశీల,కాణిపాకం ట్రస్ట్ బోర్డు సభ్యురాలు వడ్ల రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో అమ్మవారికి సారే,చీర పసుపు,కుంకుమ సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక విశ్వబ్రాహ్మణ సంఘం భవంతిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మా సంఘం ఆధ్వర్యంలో 2018 నుండి నేటికీ ప్రతి ఏటా శ్రీ ఈశ్వరి మహాదేవి ఆరాధన గురు పూజ మహోత్సవం సందర్భంగా అమ్మవారికి పసుపు,కుంకుమ, సారే,చీర సమర్పణ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని,ఈ ఏడాది కూడా ఈ కార్యక్రమాన్ని భారీ ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా విశ్వబ్రాహ్మణ మహిళా మూర్తులందరూ కలసి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.అనంతరం 108 కళశోత్సవాలు తదుపరి రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన మహిళా మూర్తుల చే కుంకుమార్చన కార్యక్రమం, అనంతరం శ్రీ అమ్మ వారి ఆలయ పునః నిర్మాణం దిగ్విజయంగా జరగాలని పూజా కార్యక్రమాలు,అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కావున ఈ కార్యక్రమంలో స్థానిక విశ్వబ్రాహ్మణ మహిళలు అమ్మవారి భక్తులు,స్థానిక భక్తులు మహిళలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయవలసి ందిగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ సంఘం మహిళా గౌరవ అధ్యక్షురాలు వాసవి ప్రధాన కార్యదర్శి సుశీల, విశ్వబ్రాహ్మణ సంఘం మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పక్షపాత ధోరణితో పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వం

**- రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డా. కుంచం వెంకట సుబ్బారెడ్డి**



**కడప బ్యూరో న్యూస్ -9 డిసెంబర్ 12 :** రాయలసీమ ప్రజలను మోసం, దగా చేస్తూ నమ్మించి ఓట్లు దండుకొని రాయలసీమకు రావాల్సినటువంటి పెట్టుబడులు పరిశ్రమలు వైజాగ్ ఆంధ్ర ప్రాంతాలకు తరలిస్తూ కూటమి ప్రభుత్వం రాయలసీమకు తీరని అన్యాయం చేస్తుందని రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ ప్రజానీకానికి తీరని కలతగా ఉంది రాయలసీమ ప్రజలందరూ ఈ కూటమి ప్రభుత్వం పక్షపాత ధోరణి వ్యవహరిస్తూ ఉన్నదని ప్రజలు మండిపడుతున్నారు . కేంద్రంలో ఉన్న ప్రభుత్వాలు రాష్ట్ర ప్రభుత్వాలను ప్రజలకు మేలు చేయకపోయినా ఒకరికి ఒకరు ప్రశంసించుకుంటూ, సొంత డబ్బాలు కొట్టుకుంటూ, కేవలం పేపర్లకు మీడియాకే ప్రచార ఆర్భాటాలు చేసుకుంటూ ఉన్నాయని ప్రశ్నించారు. కింది స్థాయిలో ప్రజలను పట్టించుకున్న పాపాన లేదు ఈరోజు విద్య వైద్యం వ్యవసాయం నిరుద్యోగ సమస్య పండిన పంటకు గిట్టుబాటు ధర లేక రాయలసీమ ప్రజానీకం అల్లాడి ఆకులు మేస్తోంది. ఇటు రైతాంగ సమస్యలతో నిరుద్యోగ సమస్యలతో రాయలసీమను ఆత్మహత్యలకు నిలయమయ్యేటట్లుగా చేస్తూ ఉంది. ఈ కూటమి ప్రభుత్వం దాదాపు రెండు సంవత్సరాల పరిపాలనలో రాయలసీమకు ఎంత నిధులు ఇచ్చారు. ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారు. ఎన్ని పరిశ్రమలు తెచ్చారు. కూటం ప్రభుత్వంకు రాయలసీమ అంటే ఎందుకు ఇంత చిన్న చూపు అనే విషయం మాకు స్పష్టంగా కనిపిస్తుంది. ఎందుకంటే ఈరోజు విశాఖపట్నం కోస్తా అమరావతి ప్రాంతాలకు నిధులు వెళ్ళిపోతున్నాయి. ప్రధాన కార్యాలయాలు కూడా వెళ్లిపోతున్నాయి. రాయలసీమలో రాళ్లు మాత్రమే మిగులుతున్నాయి. ఓ ప్రజా ప్రతినిధులారా ఇలా చేస్తే రాయలసీమ ప్రజలు మీకు తగిన గుణపాఠం తొందరలోనే చెప్తారు. రాయలసీమ ప్రజలకు మద్దతుగా రాయలసీమ రాష్ట్ర సమితి పార్టీ గట్టిగా పోరాటం చేస్తుంది . ఇక మాటలు లేవు. పోరాటాలు తప్ప మన రాష్ట్ర అభివృద్ధి మా ప్రాంత అభివృద్ధిని మేమే బాగు చేసుకునేటువంటి మార్గాన్ని ఆలోచించుకుంటాం దయచేసి సహకరించండి అంటే మా రాష్ట్రాన్ని మాకు ఇవ్వండి అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను అభ్యర్థిస్తున్నాను. మాకు ప్రత్యేక నిధులు ఇవ్వండి మాకు ప్రత్యేక శ్వేత పత్రం విడుదల చేయండి అంతా అనే అభివృద్ధి తో పాటు ప్రత్యేక సీమగా ప్రకటించాలని తెలిపారు.

# ఢిల్లీలోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఇంట్లో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రితో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్



**నంద్యాల న్యూస్-9 డిసెంబర్ 12:** ఢిల్లీ లోని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి నివాసంలో శుక్రవారం ఉదయం బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంకు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు, యూనియన్ రాష్ట్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర టీడీపీ, ఇతర పార్టీల పార్లమెంట్ సభ్యులు పి.సి. గడ్డిగౌడర్, విశ్వేశ్వర హెగ్డే కాగేరి, ఆదిత్య ప్రసాద్, ఉజ్జ్వల్ దేవరావ్ నికమ్, దార్జి షేరింగ్ లెప్చా, వినోద్‌భాయ్ చావ్డాలతో కలిసి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి బ్రేక్‌ఫాస్ట్ ఇంటరాక్షన్ నిర్వహించారు. కేంద్ర మంత్రులు, సహచర పార్లమెంట్ సభ్యులతో నా ఆహ్వానం మేరకు నా ఇంట్లో బ్రేక్ ఫాస్ట్ ఇంటరాక్షన్ నిర్వహించే అవకాశం రావడం నా భాగ్యంగా భావిస్తున్నానని, నా ఆహ్వానం స్వీకరించి బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ కి విచ్చేసిన కేంద్ర మంత్రులు, తోటి పార్లమెంట్ సభ్యులకు, ప్రతీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

# ఎయిర్ పోర్టుల్లో సాంకేతిక సమస్యల నివారణకు చర్యలు తీసుకోవాలి

**- ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.**



**ఏలూరు న్యూస్-9 డిసెంబర్ 12:** దేశవ్యాప్తంగా అన్ని విమానాశ్రయాల్లో ప్రస్తుతం ఉన్న ఐపి- ఆధారిత ఆటోమేటిక్ మెసేజ్ సెర్చింగ్ సిస్టం స్థానంలో కొత్త ఎయిర్ ట్రాఫిక్ సర్వీసెస్ మెసేజ్ హ్యాండ్లింగ్ సిస్టం ను ప్రవేశపెడుతున్నట్లు కేంద్రం పౌర విమానాయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహల్ తెలిపారు. గత నెల నవంబర్ 6న ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎయిర్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ ఆటోమేషన్ సిస్టంలో సమస్య ఏర్పడిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లోక్ సభలో కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. నవంబర్ 6న ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉదయం 11 గంటల సమయంలో ఎయిర్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ ఆటోమేషన్ సిస్టం, ఇతర ట్రాఫిక్ సర్వీస్ సందేశాల ప్రాసెసింగ్ మరియు డెలివరీలో జాప్యం ఏర్పడిన మాట వాస్తవమేనని చెప్పిన మంత్రి, ఎయిర్ డిఫెన్స్ క్లియరెన్స్ సహా, ఏరోనాటికల్ ఫిక్స్డ్ టెలి కమ్యూనికేషన్ నెట్వర్క్ సందేశాల డెలివరీలో ఆలస్యం జరిగిందన్నారు. దీనిపై ఎయిర్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సాంకేతిక బృందంతో సమస్యను విశ్లేషణ చేసి రెండు రోజుల్లో ఈ వ్యవస్థను పునరుద్ధరించడం జరిగిందని తెలిపారు. ఇటువంటి సాంకేతిక సమస్యల నివారణకు తీసుకున్న చర్యలపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రశ్నించగా ఇప్పటికే ఉన్న కోర్స్ స్విచ్ లు మరియు డేటాబేస్ సర్వర్లను అప్ గ్రేడ్ చేసిన వెర్షన్లతో భర్తీ చేసినట్లు మంత్రి చెప్పారు. అంతేగాకుండా అన్ని విమానాశ్రయాలలోని కమ్యూనికేషన్ నావిగేషన్ సర్వేలెన్స్ పరికరాల పరిస్థితి, వాటి నిర్వహణను అంచనా వేయడానికి సమగ్ర ఆడిట్ నిర్వహిం చవలసిందిగా ఎయిర్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియ వాను ఆదేశించినట్లు కూడా మంత్రి సమాధానం ఇచ్చారు. ఇటువంటి సాంకేతిక సమస్యల నివారణకు తీసుకుంటున్న శాశ్వత చర్యలపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రశ్నించగా ప్రస్తుతం ఉన్న ఐపి- ఆధారిత ఆటోమేటిక్ మెసేజ్ సెర్చింగ్ సిస్టం స్థానంలో కొత్త ఎయిర్ ట్రాఫిక్ సర్వీసెస్ మెసేజ్ హ్యాండ్లింగ్ సిస్టం ను ప్రవేశపెట్టినట్లు కేంద్రం పౌర విమానాయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహల్ ఏలూరు ఎంపీకి రాతపూర్వకంగా తెలియచేశారు.

# జిల్లా లో పథకాల అమలు నిమిత్తం రూ.7.50 కోట్లకు ఆమోదం తెలిపిన నీతి ఆయోగ్

**– జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ని అభినందించిన నీతి ఆయోగ్ అదనపు కార్యదర్శి ఆనంద శేఖర్**



**కడప బ్యూరో న్యూస్–9 డిసెంబర్ 12 :** వై ఎస్ ఆర్ కడప జిల్లాలో వినూత్నంగా అమలు చేస్తున్న స్టార్ట్ అప్ కడప, స్మార్ట్ కిచెన్, ఆర్గానిక్ మార్కెటింగ్, అంగన్వాడీ లలో మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ కు చేస్తున్న కార్యక్రమాల ప్రగతి ని నీతి ఆయోగ్ ఉన్నతాధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సవివరంగా వివరించారు. శుక్రవారం న్యూఢిల్లీ లో నీతి ఆయోగ్ అదనపు కార్యదర్శి ఆనంద్ శేఖర్ తో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సమావేశమై వైయస్సార్ కడప జిల్లా అభివృద్ధి లో భాగంగా అమలు చేస్తున్న స్టార్ట్ అప్ కడప,స్మార్ట్ కిచెన్,ఆర్గానిక్ మార్కెటింగ్, అంగన్వాడీ లలో మౌలిక వసతుల కల్పన,పారిశుద్ధ్య నిర్వహణకు చేస్తున్న కార్యక్రమాల ప్రగతి ని మరియు ఇతర పథకాల వివరాలను వాటి ప్రగతిని నీతి ఆయోగ్ ఉన్నతాధికారులకు సవివరంగా జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భం గా జిల్లా లో వినూత్నంగా అమలవుతున్న పథకాల అమలు నిమిత్తం రూ.7.50 కోట్లు మంజూరుకు చేసేందుకు నీతి ఆయోగ్ ఉన్నతాధికారులు ఆమోదం తెలిపారు. జిల్లా ను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా నీతి ఆయోగ్ ఉన్నతాధికారులు అభినందించారు.

# ఎరువుల బ్లాక్ మార్కెటింగ్ పై కఠిన చర్యలు

**- ఎంపీ పుట్టా మహేష్ కుమార్**



**ఏలూరు న్యూస్-9 డిసెంబర్ 12:** దేశవ్యాప్తంగా రసాయన ఎరువుల బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వ, దారి మళ్లించడం వంటి దుశ్చర్యలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరిస్తున్నామని కేంద్ర రసాయనాలు ఎరువులు మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ తెలిపారు. రైతులకు ఎరువుల సరఫరాలో అక్రమాలపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లోక్ సభలో కేంద్రమంత్రి సమాధానం ఇచ్చారు. ఎరువుల అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్ కు సంబంధించిన కేసులు అత్యధికంగా ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్ లలో నమోదు అయినట్లు కేంద్ర మంత్రి తెలియజేశారు. అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని చెప్పిన మంత్రి, అన్ని రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన సమాచారం ప్రకారం ఈ ఏడాది ఏప్రిల్–నవంబర్ మధ్య దేశవ్యాప్తంగా 12,814 మంది ఎరువుల డీలర్లకు షోకాజ్ నోటీసులు ఇవ్వటంతోపాటు 5,835 డీలర్ల లైసెన్సులు రద్దు చేసినట్లు, 649 కేసులలో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ లో అత్యధికంగా 3,018 ఎరువుల డీలర్ల లైసెన్సులు రద్దు చేయడం లేదా సస్పెండ్ చేయడం జరిగిందని, ఆంధ్రప్రదేశ్ లో ఈ ఏడాదిలో మొత్తంగా 105 ఎరువుల డీలర్లకు షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు, 15 మంది డీలర్లపై ఎఫ్ఐఆర్ నమోదు అయిందని, 11 మంది డీలర్ల లైసెన్సులు రద్దు చేసినట్లు తెలిపారు. ప్రతి ఏడాది పంటకాలం ప్రారంభానికి ముందు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి రాష్ట్రాల వారీగా, నెలవారీగా ఎరువుల అవసరాన్ని అంచనా వేసి రాష్ట్రాలకు తగినంత పరిమాణంలో ఎరువులను కేటాయిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన సబ్సిడీ ఎరువుల సరఫరా వ్యవస్థను "ఇంటిగ్రేటెడ్ ఫెర్టిలైజర్ మేనేజ్మెంట్ సిస్టం" ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. నిత్యవసర వస్తువుల చట్టం 1955, ఎరువుల నియంత్రణ ఉత్తర్వు 1985 ప్రకారం అక్రమార్కులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు రాతపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో కేంద్రమంత్రి అనుప్రియ పటేల్ వెల్లడించారు.

# మంచా నాగ మల్లేశ్వరి కి అభినందనలు



**కడప న్యూస్-9 డిసెంబర్ 12:** డాక్టర్ మంచా నాగమల్లేశ్వరి మాల మహానాడు జాతీయ మహిళా అధ్యక్షురాలుగా, మరియు వైయస్సార్ పార్టీ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా, మరియు మీడియా ప్యానల్ గా, ఒకవైపు జాతికి, అణగారిన వర్గాలకు అండగా ఉంటూ, పలు ఉద్యమాలలో దూసుకుపోతూ, మరియు రాజకీయంగా ఇచ్చిన పదవికి న్యాయం చేస్తూ, డైనమిక్ యంగ్ మహిళ లీడర్ గా రెండు తెలుగు రాష్ట్రాలలో, దూసుకుపోతున్న, నాగ మల్లేశ్వరి కి కడప జిల్లా మాల మహానాడు జి చెన్నయ్య వర్గం అధ్యక్షుడు జేష్ఠాది భాస్కర్ అభినందనలు తెలిపారు. శుక్రవారం వైయస్సార్ పార్టీ వైయస్ జగన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా, మరియు మీడియా ప్యానెల్, గా పదవులు ఇవ్వడం పట్ల కడప జిల్లా నుండి హృదయపూర్వకంగా ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. ఇంకా ఉన్నతమైన, స్థాయిలో, మిమ్మల్ని చూడాలని, మనస్ఫూర్తిగా ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా మీకు ఉండాలని, మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు.

# ఇంటింటా ఫీవర్ సర్వే లార్వా సర్వే నిర్వహించాలి

**జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాజా మౌనిద్దీన్**



**లింగాల న్యూస్-9 డిసెంబర్ 12 :** లింగాల లో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ఫ్రైడే%–%డ్రైడే కార్యక్రమాన్ని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్:ఖాజా మౌనిద్దీన్, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు అక్కడి గృహాలను పరిశీలించి దోమల పెరుగుదలకు కారణమయ్యే నీటి నిల్వలను తొలగించడం జరిగినది. యం.ఎల్.హెచ్.పి/ సి.హెచ్.ఓ లకు, ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు డాక్టర్ ఖాజా మౌనిద్దీన్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి సిజనల్ వ్యాదుల గురించి అవగాహనా కల్పిస్తూ, డాక్టర్ ఖాజా మౌనిద్దీన్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో వారానికి ఒక రోజు డ్రైడే పాటించడం ద్వారా దోమల వృద్ధి తగ్గుతుందని, తద్వారా డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా వంటి దోమల ద్వారా వచ్చే వ్యాధులను నియంత్రించవచ్చని, ఇంటి లోపల మరియు బయట ఉపయోగించని కంటైనర్లలో, కూలర్ లలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ ఖాజా మౌనిద్దీన్ తెలిపారు. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రాత్రి సమయంలో దోమతెరాలు వాడాలి అని, వాడని వస్తులను కుండలు, ప్లాస్టిక్ సామానులు, డబ్బాలు వంటి వస్తువులను ఇంటి పరిసరాలకు దూరంగా ఉంచాలి అని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమములో లింగాల వైద్యాకారి డాక్టర్ ప్రసన్న కుమార్, డాక్టర్ గౌతమి. పి.హెచ్.ఎన్ కుసుమ కుమారి పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా ఇంటింటికి ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులు





**మందమర్రి,డిసెంబర్ 12,** కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న మందమర్రి మండలంలోని వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొట్టే సంపత్ ను గెలిపించాలని ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్న మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్. అతను మాట్లాడుతూ స్థానిక కాంగ్రెస్ అభ్యర్థి అయినటువంటి కొట్టే సంపత్ ను గెలిపిస్తేనే ఊరు అభివృద్ధి చెందుతుందని, కాంగ్రెస్ పార్టీ ద్వారానే ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ ఏదైతే గ్యారెంటీ పథకాలే ఉన్నాయో అవి కచ్చితంగా ప్రతి ఒక్కరికి అందుతాయని, అలాగే వివేక్ వెంకటస్వామి గెలిచినప్పటి నుండి వెంకటాపూర్ గ్రామ అభివృద్ధి కోసం కోటి రూపాయలు నిధులు ఇవ్వడం జరిగిందని ఇంకా ఊరు అభివృద్ధి చేయడానికి వివేక్ వెంకటస్వామి ముందుంటారని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి కొట్టే సంపత్,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మరాటి శంకర్, మాజీ సర్పంచ్ రామటీంకి దుర్గమ్మ, జాడి పోచమ్మ, పాయిరాల శ్రీనివాస్, అరుణ్, కుమ్మరి తిరుపతి,జుమ్మడి లింగయ్య, తిరుపతి రాజేందర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎన్నికైన మామడ, లక్ష్మణ చందా మండల సర్పంచులను సన్మానించిన, సముద్రాల వేణుగోపాల చారి, శ్రీహరి రావు







**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి:** నిర్మల్ జిల్లా మామడ లక్ష్మణ్ చందా మండలంలో తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నమ్మకానికి సర్పంచ్ ఫలితాలు నిదర్శనంగా నిలిచాయని నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు అన్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన మామడ, లక్ష్మణ్ చాందా మండలంలోని సర్పంచులను జిల్లా కేంద్రంలోని తన నివాసంలో శాలువాతో సత్కరించి అభినందించారు. మొదటి విడత ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు ఇచ్చిన అభ్యర్థులే విజయం సాధించారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండేళ్ల ప్రజాపాలన సంక్షేమం, అభివృద్ధి పథకాలతో ప్రజలకు చేరువైందని అన్నారు. ఈ సందర్భంగా శ్రీహరి రావు గారు గాయిద్ పల్లి సర్పంచ్ సోనియా సంతోష్, తోడిగూడ (గోండుగుడా) మూతి బాయ్, అనంతపేట సర్పంచ్ తిరుమల్, కిషన్ రావు పేట సర్పంచ్ వసంతరావు, న్యూ లింగంపల్లి సర్పంచ్ బీమా గంగన్న, రాయదారి సర్పంచ్ బంక తిరుపతి, వడ్యాల్ సర్పంచ్ పసుపుల నరేష్ లను శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల పార్టీ అధ్యక్షులు వడ్నాల రాజేశ్వర్ మాజీ ఎంపీపీ నరేష్ రెడ్డి, కమలాకర్ రావు, సంతోష్ రాథోడ్, మాజీ జెడ్పిటిసి మంగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతి విపత్తులపైఅధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి

### వీడియో కాన్ఫరెన్స్ లో కేంద్ర విపత్తు నిర్వహణ అధికారులు





**ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ప్రతినిధి** నిర్మల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రకృతి విపత్తులు, పరిశ్రమల్లో ప్రమాదాలు వంటి పరిస్థితులకు ఏ క్షణమైనా స్పందించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని కేంద్ర విపత్తు నిర్వహణ అ ది. కా ౦ ు ల ు సూచించారు. విపత్తు నిర్వహణ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర అధికారులు మాట్లాడుతూ, వర్షాలు, వరదలు, అగ్ని ప్రమాదాలు, భూకంపాలు వంటి విపత్తులు సంభవించినప్పుడు ప్రాణనష్టం తగ్గించేందుకు విపత్తు దళాలు అత్యంత వేగంగా చర్యలు ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు. శిక్షణ కేంద్రాల్లో నిరంతరం పాల్గొని ప్రతిసమస్యను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రకృతి విపత్తుల సమయంలో సమాచార మార్పిడి అత్యంత కీలకం అని పేర్కొంటూ, వాతావరణ శాఖ హెచ్చరికలు వచ్చిన వెంటనే ప్రమాద ప్రాంతాల ప్రజలను ముందుగా అప్రమత్తం చేసి, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులు ఆదేశించారు. విపత్తుల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు అవసరమైతే హెలికాప్టర్ సేవలను వినియోగించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. బాధితులకు అవసరమైన మందులు, ఆహారం, అత్యవసర సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా సిద్ధం చేయాలని అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, అగ్నిమాపక అధికారి ప్రభాకర్ తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**చెన్నూర్ డిసెంబర్ 12, 2025:** ప్రజల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రం లో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువలో మెరుగైన వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టిందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వైద్య సేవలను సకాలంలో అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇందులో భాగంగా చేపట్టిన ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని,గుత్తేదారుల సమన్వయంతో పనులను వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు పనులను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు, అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను సందర్శించి పనులు త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని,పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా గుత్తేదారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మండల కేంద్రంలో చేపట్టిన అమృత్ 2.0 నిర్మాణ పనులను పరిశీలించి ప్రతి నివాసానికి నిరంతరాయంగా త్రాగు నీటిని అందించేందుకు చేపట్టిన నీటి ట్యాంకు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు అందుబాటులో పోర్టబుల్ ఎక్స్ రే మిషన్

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**చెన్నూర్ డిసెంబర్ 12, 2025:** జిల్లాలోని క్షయ వ్యాధిగ్రస్తులకు, ప్రజలకు కేంద్ర క్షయ నియంత్రణ విభాగం, రాష్ట్ర వైద్య-ఆరోగ్యశాఖ క్షయ నియంత్రణ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా? ఎస్.అనిత, ప్రోగ్రాం అధికారి డా? సుధాకర్ నాయక్ లతో కలిసి పోర్టబుల్ ఎక్స్ రే మిషను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజల సౌకర్యార్థం 23 లక్షల రూపాయలతో పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ నెల 21వ తేదీ నుండి జిల్లాలో సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మారుమూల గ్రామాలలోని 1 లక్షా 76 మందికి పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని, ఈ పరికరాన్ని ఎ.ఐ.కు అనుసంధానం చేయడం జరిగిందని, పరీక్ష రిపోర్టును రోగికి, సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులకు, వైద్య నిపుణులకు పంపించడం జరుగుతుందని తెలిపారు. 60 సం?ల పైబడిన వారికి, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి, బరువు తక్కువగా ఉన్న వారికి, క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులకు, హెచ్.ఐ.వి. ఎయిడ్స్ రోగులకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు వ్యయ ప్రయాసను తగ్గించడంతో పాటు రోగులకు వైద్య సేవలు చేరువలో అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ మిషన్ తో పాటు ఒక సాంకేతిక నిపుణుడు, ఒక సూపర్వైజర్ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సమన్వయకర్త సురేందర్, డి.పి.ఓ. ప్రశాంతి పాల్గొన్నారు.

# ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రణాళికబద్ధంగా పూర్తి చేయాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**వేమనపల్లి డిసెంబర్ 12, 2025:** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఈ నెల 14వ తేదీన జరగనున్న 2వ విడత పోలింగ్ నిర్వహణ కొరకు ఎన్నికల సామాగ్రిని కేటాయించిన ప్రకారం ప్రణాళికాబద్ధంగా పంపిణీ పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని వేమనపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 2వ విడత ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమారస్వామి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఓటింగ్, కౌంటింగ్ కొరకు అవసరమైన సామాగ్రి పంపిణీ చేయడంతో పాటు ఎన్నికల అధికారులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 13వ తేదీన అధికారులు నిర్దేశిత సమయానికి తమకు కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో రిపోర్టు చేయాలని, ఆయా పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. 2వ విడతలో భాగంగా ఈ నెల 14వ తేదీన జిల్లాలోని బెల్లంపల్లి, భీమిని, కన్నేపల్లి, నెన్నెల, కాసిపేట, తాండూర్, వేమనపల్లి మండలాలలో గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్, పోలింగ్ సిబ్బంది, సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించడం జరుగుతుందని, ఈ నెల 14వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ నిర్భయంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించాలని, అధికారులు, మీడియా ప్రతినిధులు అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు జరిగేలా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో

# లెప్రసీ కేస్ డిటెక్షన్ పై వైద్య ఆరోగ్యశాఖ ద్వారా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు

### నిర్మల్ జిల్లా కుష్టు రహిత జిల్లాగా మార్చాలి వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజేందర్







**ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి :** నిర్మల్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో లెప్రసీ కేస్ డిటెక్షన్ కార్యక్రమం పై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్ గారు మాట్లాడుతూ నిర్మల్ జిల్లాను కుష్టు రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పనిచేయాలని కోరారు. లెప్రసీ కేస్ డిటెక్షన్ కార్యక్రమం ఈనెల 18వ తేదీ నుండి 31 వరకు కొనసాగుతుందని, ఈ కార్యక్రమంలో భాగంగా వాలంటీర్స్ ప్రతి ఇంటిని సందర్శించి ప్రతి వ్యక్తిని పరీక్షించడం జరుగుతుందని తద్వారా లెప్రసి నీ గుర్తించి వెంటనే చికిత్స అందించి, వ్యాధి వ్యాప్తిని అడ్డుకోనే అవకాశం ఉంటుందని తెలియజేశారు. వ్యాధి లక్షణాల గురించి, వ్యాధి వ్యాప్తి గురించి, అందుబాటులో ఉన్న చికిత్స గురించి, వ్యాధిపై ఉన్న అపోహలను తొలగించడానికి విస్తృతంగా అవగా హన కార్యక్రమాలను చేపట్టాలని సిబ్బంది లేదు కోరారు. తరువాత డాక్టర్ నాయన రెడ్డి హెచ్ పి వి వ్యాక్సిన్ గురించి, శిక్షణ ఇవ్వడం జరిగింది. 14 సంవత్సరాల బాలికలలో సర్వైకల్ క్యాన్సర్ ను అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో డాక్టర్ నయాన రెడ్డి,డాక్టర్ ప్రత్యూష, డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆకాష్, ఆశిష్ రెడ్డి, డిప్యూటీ జిల్లా విస్తరణ మరియు మీడియా అధికారి భారె రవీందర్ డిపిఎంవో రాజేశ్వర్ గంగన్న జిల్లాలోని వైద్యాధికారులు పర్యవేక్ష సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిష్పాక్షికంగా ముగించాలి

### ఎన్నికల నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు...ఎస్సై అశోక్..



**ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం లో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పాక్షికంగా ముగియాలంటే ప్రతి ఓటరు, ప్రతి గ్రామ ప్రజలు ఎన్నికల నియమాలను ఖచ్చితంగా పాటించాలి లోకేశ్వరం పరిధిలో గ్రామ ప్రజలు పోలీసులకు సహకరించ వలసిందిగా ఎస్సై అశోక్ సూచించారు. ఎన్నికల నియమాలు పోలింగ్ కేంద్రాల 100 మీటర్లు, 200 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుంది. పోలింగ్ బూత్ కేంద్రాల ప్రాంతాల్లో గుమిగూడ కూడదు. పోలింగ్ కేంద్రాల లోపల సెల్ఫోన్లు, వాటర్ బాటిళ్లు, ఇంకు బాటిల్స్, ఆయుధాలు, పెన్నులు, అగ్ని పదార్థాలు అనుమతించబడవు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ లైన్ పద్ధతి పాటించాలి. పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మాత్రమే కేంద్రాల్లోకి అనుమతి ఉంటుంది. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే, విధంగా గొడవలకు దారి తీసే పోస్టులు పెట్టిన వారిపై పోలీసుల కఠిన చర్యలు ఉంటాయి. ప్రత్యేక పర్యవేక్షణ నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఎలాంటి సమాచారం ఉన్నా డయల్ 100 ద్వారా వెంటనే పోలీసులకు తెలియజేయాలి. ఎన్నికలు ముగిసిన తర్వాత విజయో త్సవ ర్యాలీలు నిర్వహించరాదు. సంబంధిత అధికారుల అనుమతితో మాత్రమే నిర్ణయించిన రోజున ర్యాలీలు నిర్వహించాలి. విజయోత్సవ ర్యాలీల్లో టపాకాయలు పేల్చడం నిషేధం. సున్నిత ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్లు నిర్వహించి ప్రజల్లో ధైర్యం, నమ్మకం పెంపొందించేందుకు పోలీసులు కృషి చేస్తున్నారు. ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు శాఖ కఠిన చర్యలతో విధులు నిర్వర్తిస్తుందని ఎస్సై అశోక్ తెలిపారు. ప్రజలు నిర్భయంగా బయటకు వచ్చి, శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

# తాండూరులో దౌర్జన్యాలు బెదిరింపులకు పాల్పడుతున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే

- కాంగ్రెస్ లో చేరాలని సర్పంచులు, వార్డు సభ్యులకు బెదిరింపులు
- బీఆర్ఎస్ గెలిచిన స్థానాలను కాంగ్రెస్ గెలిచిందని చెప్పుకోవడం సిగ్గుచేటు
- బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తల జోలికొస్తూ ఊరుకునేది లేదు
- జడ్పీటీసీ ఎన్నికల్లో లెక్కలు తేల్చుకుందామని సవాల్ విసిరిన
- తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**పరిగి :** తాండూరు లో కాంగ్రెస్ పార్టీ ఆరాచక.. దౌర్జన్యం.. బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతున్నారు. నీ దౌర్జన్యాలకు బెదిరింపులకు భయపడేది లేదు ఖబర్దార్ కాంగ్రెస్ అని హెచ్చరించిన తాండూర్, మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ బెదిరింపు, ఆరాచకాలు, దౌర్జన్య రాజకీయాలు పాల్పడుతోందని మండిపడ్డారు. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతు సర్పంచులు. ఉప సర్పంచులను బెదిరింపులకు పాల్పడుతూ బలవంతంగా కాంగ్రెస్ కండువాలు కప్పుతున్నారని మండిపడ్డారు.

ఇష్టం లేకపోయిన భయభ్రాంతులకు గురిచేసి, సర్పంచులు ఉపసర్పంచులతో పాటు వార్డు సభ్యులను కూడా పార్టీలో చేర్చుకోవడం సిగ్గుచేటు అన్నారు. బషీరాబాద్, యాలాల, పెద్దేముల్ మండలాల్లో ఇదే విధంగా దిగజారుడు రాజకీయాలు చేశారన్నారు. బషీరాబాద్ మండలం కుప్పన్ కోట్ గ్రామంలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలపై దాడులకు పాల్పడడం వారి మూర?త్వం అన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఫ్యాక్షన్ రాజకీయాలను చూపిస్తున్నారంటూ ధ్వజమెత్తారు. పంచాయతీ ఎన్నికల్లో ప్రజల మద్దతు బీఆర్ఎస్ వైపే ఉందని అన్నారు. తాండూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బలమైన నేతలు ఉన్న రవీందర్ గౌడ్ స్వగ్రామం సంగెంకలాన్, పెద్దేముల్ మండల కేంద్రంలోని డీసీసీ అధ్యక్షులు ధారాసింగ్ ఇలాఖాలో, సీనియర్ నాయకులు ఉత్తమ్ చంద్ ఉన్న తాండూరు జినుగుర్తి గ్రామంలో శరణు అత్యధిక మెజార్టీతో గెలిచారని అన్నారు.

తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి మహేందర్ రెడ్డి మాదిరిగా భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. కొన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వము, నిధులు ఇవ్వమని చెప్పి బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 70 స్థానాలు గెలుపొందిదని సంతోషం చెప్పుకోచ్చారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం 100 సీట్లు గెలవక పోయినప్పటికీ గెలిచామని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. ఎమ్మెల్యేకు ధైర్యం ఉంటే ఇచ్చిన హామీలను నెరవేర్చి చూపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు విశ్వాసం లేకపోవడంతోనే బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇచ్చారని అన్నారు. పార్టీ గుర్తులు లేకుండానే ప్రజలు బీఆర్ఎస్ పక్షాన నిలబడ్డారని అన్నారు.

వచ్చే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పార్టీ గుర్తులపై జరుగుతాయని. ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరుపు నుంచి నాలుగు జెడ్పీటీసీ, స్థానాలు ఎంపీటీసీలను గెలిపించుకుని జెడ్పీ పీఠాన్ని కైవసం చేసుకుంటామని ఎమ్మెల్యేకు సవాల్ చేశారు. జెడ్పీ పీఠాన్ని కైవసం చేసుకుని బీఆర్ఎస్ మద్దతు సర్పంచులకు నిధులు సాధించుకుంటామని భరోసా అందించారు. వచ్చే ఎన్నికలతో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చాప్టర్ క్లోజ్ అవబోతోందని.. ఆయన తిరుమలాపూర్ వెళ్లిపోవడం ఖాయమన్నారు. ఇప్పటికైనా మీ బెదిరింపు దౌర్జన్య రాజకీయాలు మానుకొని నియోజకవర్గంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కితాబిచ్చారు. అలా కాదని బీఆర్ఎస్ పార్టీ నేతలు,

కార్యకర్తల జోలికి వస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా ప్రతినిధి పంజుగుల శ్రీశైల్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజుగౌడ్, తాండూరు మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి. బషీరాబాద్ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి, సీని యర్ నాయకులు పట్లోళ్ల రాంలింగారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఖాన్ కాలనీలో ఏకే వాటర్ ప్లాంట్ ప్రారంభించిన మీర్ మహ్మూద్ అలీ



**పరిగి :** పరిగి పట్టణంలోని ఖాన్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఏకే వాటర్ ప్లాంట్, ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై వాటర్ ప్లాంట్, ను ప్రారంభించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్ మహ్మూద్ అలీ,

అనంతరం ప్లాంట్ యజమానులు అబ్దుల్ అఫ్రోజ్, అబ్దుల్ ఓవైస్‌లకు మీర్ మహ్మూద్ అలీ శుభాకాంక్షలు తెలియజేశారు. వారు ఈ వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరును అందించాలని ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ కి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖాన్ కాలనీ వాసులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెరిసిన మెటల్ షేర్లు.. రెండోరోజు లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం వరుసగా రెండో సెషన్‌లో లాభాల్లో ముగిశాయి. ప్రపంచ మార్కెట్లలో సానుకూల పవనాలతో పాటు మెటల్ కొనుగోళ్లతో మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని నరేంద్ర మోదీ ట్రంప్ మధ్య చర్చల తర్వాత భారత్-యూఎస్ వాణిజ్య చర్చలపై సెంటిమెంట్ బలపడింది. క్రితం సెషన్‌తో పోలిస్తే 85,051.03 సెన్సెక్స్ పాయింట్ల వద్ద మొదలైంది. ఇంట్రాడేలో 84,956.74 పాయింట్ల కనిష్టానికి తాకిన సెన్సెక్స్.. 85,320.82 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరకు 449.52 పాయింట్లు లాభపడి.. 85,267.66 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 148.40 పాయింట్లు పెరిగి 26,046.95 వద్ద ముగిసింది.టాటా స్టీల్, ఎటర్నల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎల్అండ్‌టీ, మారుతి సుజుకి, భారతి ఎయిర్‌టెల్, అదానీ పోర్ట్స్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్ నిఫ్టీలో అత్యధిక లాభాలను ఆర్జించాయి. టాటా స్టీల్, రేమాండ్స్ లైఫ్, జుబిలియంట్ ఫూడ్, డీసీఎం శ్రీరామ్, కెఫిన్ టెక్, హెచ్‌యూఎల్, పీఐ ఇండస్ట్రీస్, సన్ ఫార్మా, ఏషియన్ పెయింట్స్, ఐటీసీ, పవర్ గ్రిడ్, హెచ్‌సీఎల్ టెక్ అమ్మకాలతో ఒత్తిడికి గురయ్యాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.18 శాతం పెరగ్గా, నిఫ్టీ స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.94 శాతం వృద్ధిని నమోదు చేసింది. నిఫ్టీ మెటల్ ఇండెక్స్ 2.63 శాతం పెరిగింది. ఆ తర్వాత రియాల్టీ 1.53 శాతం, కన్స్యూమర్ డ్యూరబుల్స్ 1.46 శాతం, ఆయిల్, గ్యాస్ 1.11 శాతం లాభపడ్డాయి. ఎఫ్ఎంసీజీ, మీడియా షేర్లు నష్టాల్లో ముగిశాయి. భారత్‌లో వెండి ఫ్యూచర్స్ చరిత్రలోనే తొలిసారిగా కిలోకు రూ.2లక్షల మార్క్‌ను దాటింది. ఈ ఏడాది వెండి దాదాపు 130శాతం పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా బలమైన డిమాండ్, భౌగోళిక రాజకీయ పరిస్థితులు తదితర కారణాలతో వెండి ధర విపరీతంగా పెరిగింది.

# నూతన సర్పంచ్ లకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే



**పరిగి :** స్థానిక సంస్థల తొలివిడత ఎన్నికల్లో విజయం సాధించిన నూతన సర్పంచులను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన పరిగి మాజీ ఎమ్మెల్యే, గురువారం జరిగిన తొలి విడత సర్పంచ్ ఎన్నికల్లో పరిగి నియోజకవర్గం గండీడ్ మహ్మదాబాద్ మండలాల పరిధిలోని వివిధ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన 18 మంది సర్పంచ్ అభ్యర్థులు భారి మెజార్టీతో సర్పంచ్, లుగా గెలుపొందడం జరిగింది దీనిలో భాగంగానే శుక్రవారం గండేడ్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని నూతన సర్పంచులను కలిసి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన పరిగి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ...

నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్, లు అందరూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలతో మమేకమై గ్రామ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రజలు మీపై నమ్మకం ఉంచి మిమ్మల్ని ఎన్నుకున్నారు కాబట్టి వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. అధికారంలో ఉన్న లేకున్నా గ్రామాల అభివృద్ధి ఆగదు ప్రతి సర్పంచ్ నిబద్ధతతో గ్రామ అభివృద్ధికి పాటుపడి పనిచేయాలని వారికి సూచించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా కాంగ్రెస్, పార్టీ పై వ్యతిరేకత మొదలైంది బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కడుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందని వాటికీ నిదర్శనం స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలే అన్నారు. మళ్లీ వచ్చేది రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వమే రెండు సంవత్సరాలు ఓపిక పడితే మళ్లీ కెసిఆర్ ని ముఖ్యమంత్రిగా ఎన్నుకుందాం గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకుందామని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో గండేడ్ మహమ్మ దాబాద్ మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, నూతన సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## రోజూ ఒక నారింజ పండు తింటే డిప్రెషన్ తగ్గుతుందా



నారింజ పండ్లలో అనేక పోషకాలు పుష్కలంగా ఉండటం వల్ల వాటిని సూపర్ ఫుడ్ అంటారు. అవి శరీరాన్ని అనేక వ్యాధుల నుండి రక్షిస్తాయి. నారింజ పండ్లను చర్మానికి కూడా మంచివిగా భావిస్తారు. ఈ ప్రయోజనాలతో పాటు, రోజు నారింజ పండ్ల వినియోగం మానసిక స్థితిని మెరుగుపరుస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. రోజూ ఒక నారింజ పండు తినడం వల్ల డిప్రెషన్ ప్రమాదం 20 శాతం తగ్గుతుందని ఇటీవల ఓ అధ్యయనంలో తేలింది. మానసిక స్థితి ఎలా మెరుగుపడుతుంది నారింజ పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. విటమిన్ సి న్యూరాన్ల సరైన పెరుగుదలకు సహాయపడుతుంది. ఇంకా, ఇది కణాల మధ్య కమ్యూనికేషన్‌ను వేగవంతం చేయడానికి ఒక రక్షణ పొరను ఏర్పరుస్తుంది. విటమిన్ సి మెదడులోని కీలక రసాయనాల స్రావాన్ని నియంత్రిస్తుంది. వాటి ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. ఆరోగ్యకరమైన రక్త నాళాలను నిర్వహించడానికి, మెదడు పనితీరును మెరుగుపరచడానికి, వయసు పెరిగే కొద్దీ ఆరోగ్యకరమైన రక్త నాళాలను నిర్వహించడానికి ఇది చాలా అవసరం. నారింజ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉన్నందున, వాటిని తినడం వల్ల విటమిన్ సి రోజువారీ అవసరాన్ని కూడా తీరుస్తుంది. అంతేకాకుండా, మానసిక స్థితిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

నారింజ తినడం వల్ల కలిగే ఇతర ప్రయోజనాలునారింజ పండ్లలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతాయి. వృద్ధాప్య సంకేతాలను తగ్గిస్తాయి. ఇంకా, నారింజ పండ్లను తినడం వల్ల మొటిమలకు చికిత్స చేయడంలో, మచ్చలను తగ్గించడంలో సహాయ పడుతుంది. ఫలితంగా చర్మం స్పష్టంగా, ప్రకాశవంతంగా ఉంటుంది .నారింజ పండ్లు తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగు తుంది. క్రమం తప్పకుండా తినడం వల్ల కాలానుగుణ ఫ్లూ, బ్యాక్టీరియా, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది.

నారింజ పండ్లను గుండె ఆరోగ్యానికి మంచి పండుగా పరిగణిస్తారు. నారింజ పండ్లలోని పొటాషియం, ఫైబర్ గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి.రోజూ నారింజ పండ్లు తినడం వల్ల ఎముకలు బలపడతాయి. నారింజ పండ్లలో విటమిన్ సి, కాల్షియం, భాస్వరం వంటి పోషకాలు ఉంటాయి.

ఇవి ఎముకలను ఆరోగ్యంగా, బలంగా ఉంచడానికి సహాయ పడతాయి.

# పోలింగ్ సమయంలో అలజడులు సృష్టిస్తే చర్యలు తప్పవు

- రెండవ దశ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించాలి
- వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**పరిగి :** వికారాబాద్ సబ్ డివిజన్ పరిధిలో డిసెంబర్ 14, 2025న జరగనున్న రెండో విడత పంచాయతీ సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, శాంతియుత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేసేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. వికారాబాద్ సబ్ డివిజన్‌లోని వికారాబాద్, బంట్వారం, మోమిన్ పేట్, మర్పల్లి, ధరూర్, కోటపల్లి, నవాబ్ పేట్ మండలాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయబడింది అని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... (12-12-2025) సాయంత్రం 5:00 గంటల నుండి 'సైలెంట్ పీరియడ్' ప్రారంభం అవుతుంది. కావున పోలింగ్ పూర్తయ్యే వరకు ఎలాంటి ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్ల వాడకం, ర్యాలీలు మరియు బైక్ ర్యాలీలు నిర్వహించడం నిషేధించబడింది. పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకన్నా ఎక్కువ మంది గుంపులుగా చేరడం పూర్తిగా నిషేధం. పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ప్రచారం, ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలు నిషేధం. అభ్యర్థులు 200 మీటర్ల వెలుపల ఒకే ఒక్క సహాయక బూత్‌ను ఏర్పాటు చేసుకోవాలి. పోలింగ్ స్టేషన్ లేదా 100 మీటర్ల పరిధిలో మొబైల్ ఫోన్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవు. అక్రమ మద్యం రవాణా, నిల్వ లేదా విక్రయాలకు పాల్పడిన వారిపై, అలాగే మద్యం, డబ్బు లేదా ఇతర ప్రలోభాలు పంపిణీ చేసే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

ఎన్నికలలో అలజడులు సృష్టించాలనే ప్రయత్నం చేసినా, సామాజిక మాధ్యమాలలో తప్పుడు లేదా విద్వేషపూరిత ప్రచారాలు చేసినా, అటువంటి వారిపై కేసులు నమోదు చేసి, అవసరమైతే 'షీట్' కూడా ప్రారంభించడం జరుగుతుంది. పోలింగ్ ముగిసిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు, సంబరాలు నిషేధించబడ్డాయి. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ, స్పష్టం చేశారు. ప్రజా భద్రత, శాంతి భద్రతల పరిరక్షణకు, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు ప్రజలు, అభ్యర్థులు పోలీసు శాఖకు సంపూర్ణ సహకారం అందించాలని ఎస్పీ, తెలిపినారు.

## సూపర్ స్టార్ రజినీకాంత్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన రాష్ట్ర రజినీకాంత్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటాద్రి యాదవ్ పోలా



**రేణిగుంట డిసెంబర్ 12**స్థానిక రేణిగుంట మండలం వెంకటాపురం గ్రామంలో విద్యార్థులతో కలిసి రజనీకాంత్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన రజనీకాంత్ రాష్ట్ర ఫ్యాన్సా అసోసియేషన్ అధ్యక్షులు పూల వెంకటాద్రి యాదవ్ ఈ కార్యక్రమంలో వెంకటాద్రి యాదవ్ మాట్లాడుతూ రజనీకాంత్ భారత దేశంలోనే సినీ ప్రపంచంలోని నటుడు ఏ పాత్ర అయినా అవలేలేక నటించగలడు ఒక సామాన్య మధ్యతరగతి నుంచి అత్యున్నత స్థానానికి ఎదిగిన మహా నాయకుడు మహానటుడు రజనీకాంత్ ఆయన్ని ఇన్స్పైర్ గా తీసుకుని విద్యార్థులందరూ అంత ఎత్తుకు ఎదగాలి తమ తమ స్థాయిలో రజనీకాంత్ ఒక క్రమశిక్షణ కలిగిన వ్యక్తి ప్రతి ఒక్కరూ ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి ప్రపంచవ్యాప్తంగా అనేక కోట్ల మంది కలిగిన ఫ్యాన్స్ కలిగిన నటుడు రజినీకాంత్ సినీ ప్రపంచంలో ప్రముఖ దిగ్గజం ఆయనకు ఆ భగవంతుడు వెంకయ్య స్వామి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో పలువురు రజనీకాంత్ ఫ్యాన్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు మీ వెంకటాద్రి యాదవ్ ఆంధ్ర రాష్ట్ర రజనీకాంత్ అభిమాన సంఘం అధ్యక్షులు

## అగాపే ఆశ్రమంలో అన్నదానం.



**యాడికి డిసెంబర్ 12**యాడికి మండలం, కమలపాడురోడ్డు, రాఘవేంద్రకాలనీ లో ఉన్నఆగాపే ఆశ్రమంలో చింతకుంటజాకబ్ భార్యసరోజమ్మ వీరిద్దరిజ్ఞాపకార్థమై ఆశ్రమంలో అన్నదానంఏర్పాటు చేశారు. చింతకుంట సరోజమ్మ వర్ధంతి సందర్భంగా వారి కొడుకులు ప్రభుదాస్, దేవదాస్, ఇమ్మానుయేల్,కూతుర్లు సుభాషిని,వసుంధర మరియు కోడలు, అల్లుళ్ళు,మనవళ్ళు, మనవరాళ్ళువీరి కుటుంబం అంతా వారితల్లిదండ్రుల జ్ఞాపకార్థ నిమిత్తమై అగాపే ఆశ్రమంలో భోజనాలు నిర్వహించాలని ఆశ కలిగి వృద్ధులకు, నిరాశ్రయులకు అన్నదానం చేశారు. వారి కుటుంబ ఆదరణ కొరకై ఆశ్రమంలో నివాళులర్పించారు. అన్నదానం చేసినందుకు ఆశ్రమం ఫౌండరు బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## టీడీపీ నాయకులు, బాలకృష్ణ అభిమానులతో కలసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న ధర్మతేజ

### నాయకులు, అభిమానులతో కలసి అఖండ 2 తాండవం సినిమా చూసిన ధర్మతేజ





**కళ్యాణదుర్గం డిసెంబర్ 12 :** కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు తన పార్టీ నాయకులు, బాలకృష్ణ అభిమానుల కోసం నేటి ఉదయం నాటసింహ, నటవిశ్వరూపం, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ 2 తాండవం సినిమా ఒక షో మొత్తం కేటాయించారు..ఎమ్మెల్యే సూచనలతో టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ థియేటర్ కు చేరుకోగా యాజమాన్యం ఘన స్వాగతం పలికి అక్కడ ఏర్పాటు చేసిన కేక్ కట్ చేయించి అనంతరం అభిమానులు, నాయకులు, కార్యకర్యకర్తలతో కలసి సినిమా వీక్షించారు..

## అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ఆవిష్కరణకు రేణిగుంట జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు ఆహ్వానం...




**రేణిగుంట డిసెంబర్ 12** రేణిగుంట మండలంలోని మర్రి గుంట సర్కిల్లో ఈనెల 14 వ తేదీన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరు కావాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ రేణిగుంట జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు ఆహ్వాన పత్రిక అందించారు. శుక్రవారం రేణిగుంట అంబేద్కర్ విగ్రహం ఎదురుగా ఉన్న రేణిగుంట జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్, బిజెపి సీనియర్ నాయకులు చేరుకొని రేణిగుంట జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భాగ్యరాజ్, గౌరవ అధ్యక్షుడు రఘునాథ్, ఇతర అసోసియేషన్ సభ్యులకు ఆహ్వాన పత్రికను అందించి కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు

## విద్యార్థులు ఇంగ్లీష్ బాగా మాట్లాడేలా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్





**రామాపురం డిసెంబర్ 12** విద్యార్థులు ఇంగ్లీష్ బాగా మాట్లాడేలా చర్యలు తీసు కోవాలని... రామాపురం మండలం లోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల ఆకస్మిక తనిఖీ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులు ఇంగ్లీష్ బాగా మాట్లాడే నైపుణ్యాన్ని పెంపొందించేలా చర్యలు చేపట్టాలని ఉపాధ్యా యులను ఆదేశించారు. విద్యార్థినీ విద్యార్థులు తరగతి గదులలో ఉపాధ్యాయులు పాఠాలు చెబుతున్నప్పుడు రాసుకున్న నోటు పుస్తకాలను తనిఖీ చేశారు. విద్యార్థులు రాసుకుంటున్న నోటు పుస్తకాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని సరిగా రాసుకుంటున్నారా లేదా అనే అంశంపై దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందుబాటులో ఉన్న నీటి వసతి, పాఠశాలలో పారిశుధ్యం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, తదితర అంశాలపై ఉపాధ్యాయులను అడిగి తగు సూచనలు చేశారు. విద్యార్థులు పరీక్ష రాస్తుండగా స్వయంగా తనిఖీ చేశారు

## పెనుగంచిప్రోలు మండలంలో రోడ్ల పరస్థితి అద్వానం సంవత్సరకాలంగా ఇదే దుస్థితిలో రోడ్లు ఈ రోడ్లు కాస్త పట్టించుకోండి సారో అంటూఅధికారులకు ప్రజలు ప్రయాణికుల మొర

**ఎన్టీఆర్ జిల్లా** పెనుగంచిప్రోలు మండలంలో సంవత్సరం పైబడి పాడైపోయి ఉన్న అద్వానంగా ఉంన పెనుగంచిప్రోలు మండల పరిధిలోని వివిధ రోడ్లు త్వరలో 2026 లో పెనుగంచిప్రోలు తిరుపతమ్మ అమ్మవారు తిరుణాల మహోత్సవం కార్యక్రమం ఉన్నది అయినా రోడ్లు అద్వానంగా ఉన్నాయి ఉన్నత అధికారులు కానీ ఆర్ఎంపి వారు గాని గ్రామాలకు సంబంధించిన వివిధ పదవుల్లో ఉన్న నాయకులు గాని పట్టించుకోని వైనం ఎందుకనగా మాకెందుకులే అని వదిలేశారు కానీ గ్రామ స్వేచ్ఛ గ్రామంలో అభివృద్ధిని పట్టించుకోవటం లేదు ఇకనైనా కళ్ళు తెరిచి గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు ఉన్నత అధికారులు ఇప్పటికైనా సరే కళ్ళు తెరిచి స్థానిక ఎమ్మెల్యే దృష్టిలో గాని గ్రామ నాయకులు పెట్టాలని ప్రజలు గుసగుసలాడుతున్నారు అదేవిధం గా గ్రామాలలో ఉన్న పరిస్థితిగుమ్మడిదుర్రు నుండి అనిగండ్లపాడు మీదుగా పెట్రోల్ బంక్ వరకు, అలాగే పెనుగంచిప్రోలు నుండి వేమవరం వెళ్లేదారిలో కాలువ కట్ట నుండి వేమవరం వరకు, ముచింతల రోడ్డు, ముళ్లపాడు రోడ్ల దుస్థితిని గూర్చిఅధికారులు మర్చిపోయారేమో అనిపిస్తుంది.గత సంవత్సరం వరదల



సమయంలో వచ్చిన వరద ప్రవాహానికి రోడ్లన్నీ తీవ్రంగా కొట్టుకొని పోయాయి. అయితే వాటికి తాత్కాలికంగా వాహనాలు తిరిగేలా మట్టి రోడ్లను ఏర్పాటు చేశారు కానీ నిత్యము ఈ రోడ్లపై ట్రాఫిక్ ఎక్కువగా ఉండడంతో కొన్ని చోట్ల అయితే అడుగు లోతు గుంటలు పడి నాలుగు చక్రాల వాహనాలపై ప్రయాణించే ప్రయాణికులకు కూడా ప్రాణ సంకటంగా మారింది. అయితే మళ్ళీ ఈ సంవత్సరం వచ్చిన వరదకు ఆ రోడ్లు ఇంకాస్త పాడైపోయి ఈ పరిస్థితి ఇంకాస్త ఎక్కువైంది నిత్యము రద్దీగా ఉండే ఈ రోడ్లపై ప్రయాణికులు ఇంత ఇబ్బందిపడుతున్న ఇంతకాలంగా ఈ రోడ్లు మరమ్మత్తులపై దృష్టి పెట్టకపోవడంపై ఈ రోడ్డు మరమ్మత్తు పనులు ఎందుకు నిర్లక్ష్యానికి గురవు తున్నాయా అని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొన్ని నెలల క్రితం నియోజకవర్గంలోని రోడ్ల మరమ్మత్తులు కొరకై ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ నిధులను నియోజకవర్గంలోని రెండు రోడ్ల నిర్మాణాల కొరకు ఏర్పాటు చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూనే వాటితో పాటు నిత్యం రద్దీగా ఉంటూ ప్రాణ సంకటంగా మారిన పెనుగంచిప్రోలు మండలంలోని ముళ్లపాడు, ముచింతల గుమ్మడిదూరు అనిగండ్లపాడు రోడ్డు అలాగె పెనుగంచిప్రోలు పాత వేమవరం రోడ్లపై కూడా దృష్టిని సారించాలని అధికారులను ప్రయాణికులు బలంగా కోరుతున్నారు

# ఉపాధి' ఉసురు తీస్తున్న ఎన్‌డిఏ

**అనంతపురం :**స్వాతంత్ర్యానంతరం గ్రామీణ పేదల కోసం వచ్చిన అతి కొద్ది చట్టాల్లో ఉపాధి హామీ చట్టం ఒకటి. ఈ చట్టం బాగా అమలు జరిగిన చోట పేదల వలసలు తగ్గాయి. కొనుగోలు శక్తి పెరిగింది. భూస్వామ్య వర్గాలతో పేదలకు బేరమాడే శక్తి వచ్చింది. వెరసి భారత ఆర్థిక వ్యవస్థ కుదేలు కాకుండా కొంత నిలబె ట్టగలిగింది. ఈ చట్టం యొక్క ప్రాధాన్యతను భారతదేశంలో అనేకమంది ఆర్థికవేత్తలు, మేధావులు కొనియాడారు. ప్రపంచ బ్యాంకు సైతం ప్రశంసిం చిందంటే ఈ చట్టం యొక్క ప్రాధాన్యత విదితమవుతుంది. గ్రామీణ పేదలకు పని లేని సమయంలో పని చూపించి పస్తుల నుంచి కాపాడడానికి ఉపాధి హామీ చట్టం దోహదపడింది. మన రాష్ట్రంలో లక్షలాది ఎకరాల సన్న, చిన్న కారు రైతుల భూములు అభివృద్ధి కావడానికి ఉపకరించింది. చదువుకున్న లక్షలాదిమంది యువతీ యువకులకు కొంత ఉపాధి చూపించగలిగింది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన చట్టాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన పాలకులే పీక నొక్కడానికి పూనుకున్నారు. 2005లో చట్టం రూపుదిద్దుకున్నప్పుడు పేదలకు ఉపయోగ పడే అనేక అంశాలను చేర్చారు. గ్రామీణ ప్రాంతంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన ఎవరైనా ఈ జాబు కార్డు పొందవచ్చు. కార్డు పొందిన ప్రతి కుటుంబం ఏడాదికి వంద రోజులు పని చేయవచ్చు. చేసిన పనికి వారం వారం వేతనాలు చెల్లించాలి. పనిచేసే చోట మంచినీళ్లు, నీడ, 5 మంది పిల్లలు ఉంటే – ఒక ఆయాను ఏర్పాటు చేయాలి.ఆ నియామకంలో ఒంటరి మహిళలకు, వికలాంగులకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించింది. గ్రామీణ ఉపాధి నిధులను 90% వ్యవసాయ కార్మికులకు, 10 శాతం మాత్రమే మెటీరియల్ వర్క్‌కు కేటాయించాలి తప్ప ఎట్టి పరిస్థితుల్లో యంత్రాలను ఉపయోగించరాదు. కాంట్రాక్ట్ విధానం నిషేధం ఈ చట్టాన్ని గడిచిన పదేళ్లుగా ఎన్డీఏ ప్రభుత్వం నీరుగారుస్తూ వచ్చింది. బడ్జెట్లో కేటాయింపులు తగ్గింపు మొదలు అనేక మార్పులు చేర్పులు చేసింది. 10 శాతం ఉన్న మెటీరియల్ కాంపోనెంటును 40 శాతానికి పెంచింది. యంత్రాలు ఉపయోగించరాదన్న రాజీ లేని సూత్రాన్ని ఎత్తేసి యంత్రాలను ప్రవేశపెట్టింది. సిమెంటు రోడ్లు, పక్కా భవనాలు పేరుతో కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులు దోచుకోవడానికి అవకాశం కల్పించింది. ఈ పనిలో రోజువారీ వేతనం కాకుండా క్యూబిక్ మీటర్ రేటు ప్రకారం (పీస్ రేటు) ఎంత పని చేస్తే అంత వేతనం వచ్చేది. ఎండాకాలంలో నేల గట్టిగా ఉండడం వల్ల 20 నుంచి 40% అదనంగా సమ్మర్ అలవెన్స్ కల్పించి కూలీలకు వేతనాలు గిట్టుబాటు అయ్యేవి. పీస్ రేటు వల్ల కూలీలు తెల్లవారకముందే ఉపాధి హామీ పనులకు వెళ్లి చేయగలిగినంత చేసి ఇంటికొచ్చిన తర్వాత తమ సొంత పొలంలోనూ లేదా తమ జీవనం కోసం ఇతర పనికి వెళ్లి పొట్ట పోసుకునేవాళ్లు. తద్వారా రెండు రకాల ఉపయోగం జరిగేది. గత మూడేళ్ళుగా మోడీ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్లో భారీగా నిధులు తగ్గించింది. రూ.194 వేతనాలు ఉన్నప్పుడు కేంద్ర బడ్జెట్లో రూ.80 వేల కోట్ల నుండి లక్ష పది వేల కోట్లు కేటాయించింది. ఆనాడు సుమారుగా ఐదున్నర కోట్ల కుటుంబాలు దేశవ్యాప్తంగా పనిచేశాయి. నేడు రోజు వేతనం మన రాష్ట్రంలో 217 రూపాయలు. ఈ లెక్కన కేంద్ర బడ్జెట్లో సుమారు రెండు లక్షల కోట్లు కేటాయించాలి. కానీ ఈ ఏడాది మరింత తగ్గించి రూ.81 వేల కోట్లకు కుదించారు. ఈ కారణంగా మన రాష్ట్రంలోనే 17 లక్షల కుటుంబాలు సుమారు 3 కోట్ల పనిదినాలను కోల్పోయాయి. గతంలో 100 రోజులు చేసిన కుటుంబాలు 15 శాతం ఉంటే నేడు 4 శాతానికి మించి లేవు. అవినీతి జరుగుతుందనే నెపంతో మన రాష్ట్రంలో 82 లక్షల జాబుకార్డులు ఉంటే గ్రామంలో నివాసం లేరని నెపంతో వలసబోయిన కూలీల కార్డులను, ఏడాదికి పది రోజులు మించి పనిచేయని కూలీల కార్డులను, ఇంకా రాజకీయ కారణాలతోనూ తొలగించింది. సుమారు 40 లక్షల మంది కార్మికులకు పని ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్డులను రద్దు చేశాయి. దీనివల్ల ఆయా పేద కుటుంబాలు రూ.630 కోట్లను నష్టపోయాయి.ప్రస్తుతం ఉపాధిలో అవినీతి జరుగుతుందనే పేరుతో సుమారు 17 లక్షల 50 వేల కార్డులను తొలగించింది. 2024కు ముందు మన రాష్ట్రంలో 82 లక్షల పైచిలుకు జాబు కార్డులు ఉంటే నేడు 65 లక్షల జాబు కార్డులు ఉన్నాయి. ఇందులో పని కల్పించిన కుటుంబాలు 54 లక్షలు మాత్రమే. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్లో 81 వేల కోట్లు కేటాయిస్తే, రూ.20 వేల కోట్లు పాత బకాయిలకు పోగా, మిగిలింది రూ.61 వేల కోట్లు. ఇందులో కూడా రూ.24 వేల కోట్లు మెటీరియల్‌కు పోగా, కూలీలకు మిగిలింది కేవలం 37 వేల కోట్లు. ఈ డబ్బుతో దేశమంతా 4.50 కోట్ల కుటుంబాలకు పని చూపాలి. అంటే కుటుంబానికి 10 రోజులు కూడా పని రాదన్నమాట. కాగా, మన రాష్ట్రంలోనే సుమారు రూ.434 కోట్ల వేతన బకాయిలు ఉన్నాయి. పొమ్మనకుండా పొగ పెట్టినట్టు వ్యవసాయ కార్మికులే ఈ పని మాకొద్దు అనేలా కేంద్ర ప్రభుత్వం కొత్త కొత్త విధానాలు తీసుకొచ్చి ఉపాధి హామీ చట్టానికి ఎసరు పెట్టటానికి పూనుకున్నది.ఉపాధి హామీలో కొత్త విధానాలు తీసుకురావడానికి దేశంలో మూడు జిల్లాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. అందులో మన రాష్ట్రంలోని పార్వతీపురం మన్యం జిల్లా ఉంది. రెండు పూటలా పనిచేయాలని, ప్రతి నాలుగు గంటలకు ఒకసారి హాజరు వేయాలని, పనిచేసే చోట ఫేస్ యాప్ ద్వారా హాజరు తీసుకోవాలని, ఆధార్ కార్డు ద్వారా బ్యాంకుకు ఈ కేవైసీ లింకు చేసి తద్వారా వేతనాలు చెల్లించాలని కొత్త నిబంధనలు రూపొందించారు. ఉపాధి హామీలో ఇచ్చేది రోజు వేతనం కాదుబీ క్యూబిక్ మీటర్ రేటు ప్రకారం (పీస్ రేటు) పని చూపిస్తారు. కాబట్టి పేదలు ఉదయాన్నే పనికి వెళ్లి 11, 12 గంటలకల్లా తమ పని ముగించు కొని ఇంటికి వచ్చి ముద్ద తిని, పశువుల పోషణ వంటి ఇతరత్రా చిన్న చిన్న పనులకు సమయం కేటాయించుకునేవారు. నేడు రెండు పూటలా పని అంటే ఉదయం 6 గంటలకు వెళ్లి 11 గంటలకు తిరిగి రావాలి. మరి 3 గంటలకు వెళ్లి సాయంత్రం 5 గంటలు దాకా పనిచేయాలి. ఉపాధి పనికి వెళ్లాలంటే రెండు నుండి ఐదు కిలోమీటర్లు దూరం వెళ్లాలి. రెండు పూటలు పని చేయాలంటే రోజుకు 10 నుండి 20 కిలోమీటర్లు నడిచి వెళ్లాలి. లేదా ఉదయం ఆరు గంటల నుండి సాయం త్రం ఐదు గంటల దాకా పని ప్రదేశంలోని ఎర్రటి ఎండలో ఉండాలి. ఇంకో పని చేసుకోవడానికి అవకాశం లేదు. పోనీ రెండు పూటలు పనిచేసినా గిట్టుబాటు వేతనం వస్తుందా అంటే అదీ లేదు. రోజుకు రెండుసార్లు ఫేస్ యాప్ ద్వారా హాజరు వేయాలంటే– నెట్ సౌకర్యం అందుబాట్లో ఉండాలి. మారుమూల ప్రాంతాల్లో అదెలా సాధ్యం? పనిలోకి వెళ్లినా నెట్‌వర్క్ అందక ఆ రోజు ఆబ్సెంట్ పడుతుంది. కేవైసీ ద్వారా బ్యాంకుకు అనుసంధానం చేయటం కూడా సమస్యే. ఇవన్నీ ఉపాధి చట్టాన్ని నీరు కార్చడంలో భాగమేనని పరిశీలకులు భావిస్తున్నారు. పేదలే ఈ పని మనకు వద్దు అనేలా కొత్త కొత్త నిబంధనలు విధించి చట్టాన్ని రద్దు చేయాలని ఎన్డీఏ ప్రభుత్వం కుట్ర చేస్తోంది. ఇప్పటికే ప్రభుత్వ వెబ్సైట్లో చట్టానికి బదులుగా స్కీమ్ అని పేరు మార్చింది. దీనినిబట్టే ఎన్డీఏ ఉపాధి హామీ చట్టం ఉసురు తీయడానికి సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తోంది. పోరాడి సాధించుకున్న ఈ చట్టాన్ని పోరాడి నిలబెట్టుకోవాల్సిన ఆవశ్యకత ప్రజలపై ఉంది.

## ఎరువుల బ్లాక్ మార్కెటింగ్ పై కఠిన చర్యలు ఎంపీ పుట్టా మహేష్ కుమార్

**ఏలూరు జిల్లా :** ఎరువుల బ్లాక్ మార్కెటింగ్, అక్రమాల కేసుల్లో ఉత్తర ప్రదేశ్ మొదటిస్థాన నిత్యవసర వస్తువుల చట్టం 1955 ప్రకారం చర్యలు తీసుకునే అధికారం రాష్ట్రాలద్వారా కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణ.ఏలూరు ఎంపీ ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధాన దేశవ్యాప్తంగా రసాయన ఎరువుల బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వ, దారి మళ్లించడం వంటి దుశ్చర్యలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరిస్తున్నామని కేంద్ర రసాయనాలు ఎరువులు మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ తెలిపారు. రైతులకు ఎరువుల సరఫరాలో అక్రమాలపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లోక్ సభలో కేంద్రమంత్రి సమాధానం ఇచ్చారు. ఎరువు ల అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్ కు సంబంధించిన కేసులు అత్యధికంగా ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్ లలో నమోదు అయినట్టు కేంద్ర మంత్రి తెలియజేశారు. అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని చెప్పిన మంత్రి,అన్ని రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన సమాచారం ప్రకారం ఈ ఏడాది ఏప్రిల్– నవంబర్ మధ్య దేశవ్యాప్తంగా 12,814 మంది ఎరువుల డీలర్లకు షోకాజ్ నోటీసులు



ఇవ్వటంతోపాటు 5,835 డీలర్ల లైసెన్సులు రద్దు చేసినట్లు, 649 కేసులలో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ లో అత్యధికంగా 3,018 ఎరువుల డీలర్ల లైసెన్సులు రద్దు చేయడం లేదా సస్పెండ్ చేయడం జరిగిందని, ఆంధ్రప్రదేశ్ లో ఈ ఏడాదిలో మొత్తంగా 105 ఎరువుల డీలర్లకు షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు, 15 మంది డీలర్లపై FIR నమోదు అయిందని, 11 మంది డీలర్ల లైసెన్సులు రద్దు చేసినట్లు తెలిపారు. ప్రతి ఏడాది పంటకాలం ప్రారంభానికి ముందు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి రాష్ట్రాల వారీగా, నెలవారీగా ఎరువుల అవసరాన్ని అంచనా వేసి రాష్ట్రాలకు తగినంత పరిమాణంలో ఎరువులను కేటాయిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన సబ్సిడీ ఎరువుల సరఫరా వ్యవస్థను ఇంటిగ్రేటెడ్ ఫెర్టిలైజర్ ఈ ఎఫ్ఎంఎస్ మేనేజ్మెంట్ సిస్టం ఈ ఎఫ్ఎంఎస్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. నిత్యవసర వస్తువుల చట్టం 1955, ఎరువుల నియంత్రణ ఉత్తర్వు 1985 ప్రకారం అక్రమార్కులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు రాతపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో కేంద్రమంత్రి అనుప్రియ పటేల్ వెల్లడించరు.

## గ్రామీణ, జాతీయ రహదారుల నిర్మాణం వాజ్ పేయ్ హాయంలోనే.. ఎమ్మెల్యే అమిలినేని

### అటల్ బీహారి వాజ్ పేయ్ విగ్రహావిష్కరణలో మంత్రులు, ఎంపీలు సహచర ఎమ్మెల్యేలతో కలసి పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని





**కళ్యాణదుర్గం డిసెంబర్ 12 :**అటల్ బీహారి వాజ్ పేయ్ ప్రధానమంత్రిగా ఉన్న రోజుల్లోనే గ్రామీణ రహదారులు, జాతీయ రహదారుల నిర్మాణం అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారత్యంలో పెద్ద ఎత్తున నిర్మించారని అంతటి గొప్ప వ్యక్తి అటల్ బీహారి వాజ్ పేయ్ శత జయంతి డిసెంబర్ 25న జరుగుతుందటం, శుక్రవారం అనంతపురం జిల్లా కేంద్రంలోని గుత్తి రోడ్డులో భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారి వాజ్ పేయ్ విగ్రహావిష్కరణలో పాల్గొనడం గొప్ప అదృష్టమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.అటల్ – మోదీ సుపరిపాలన యాత్ర అటల్ ఆశయం – మోదీతో సుసాధ్యం అని ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ముఖ్య అతిథిగా, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ , స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, పభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్ర రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, బిజెపి నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, రాజేష్ తదితరులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు.

# పల్లె రైజింగ్‌తోనే తెలంగాణ రైజింగ్ సాధ్యం !

తెలంగాణ పల్లెపోరులో తొలిదశ పూర్తయ్యింది. మలిదశ, మూడోదశతో పంచాయితీ ఎన్నికలు పూర్తి కానున్నాయి. ఈ క్రమంలో గత రెండేళ్లుగా గ్రామాలు కునారిల్లాయి. కనీస వసతులు లేవు. గ్రామాల్లో అత్యధిక శాతం అధికార కాంగ్రెస్ గెలుపొందినట్లు సమాచారం. గుర్తులు లేకుండా పోరు జరిగినా, సాధారణంగా అధికార పార్టీ అండదండలు ఉన్నవారే సర్పంచ్‌లుగా గెలుస్తారు. విపక్ష బిఆర్ఎస్ అభ్యర్థులు కూడా పెద్ద సంఖ్యలోనే గెలిచారు. బిజెపి కూడా సత్తా చాటింది. ఈ క్రమంలో గ్రామాల అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధికి అంతా కలసి రావాలి. గ్రామాలను బలోపేతం చేస్తేనే, గ్రామాల ఆర్థిక వ్యవస్థలు బలపడితేనే రాష్ట్రం, తద్వారా దేశం అభివృద్ధి చెందగలదు. అందువల్ల ఇప్పటి నుంచే గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచించాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా ఆలోచన చేయాలి. నిరంతరంగా ప్రభుత్వంపై ఆధారపడే దుస్థితి నుంచి తప్పించాలి. ఫ్యూచర్ సిటీ, దేశ పురోభివృద్ది, ఆర్థికంగా బలోపేతంలో పదిశాతం భాగస్వామ్యం అవుతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి, గ్రామాలను విస్మరిస్తే అనుకున్న ఫలితాలను సాధించలేరు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలపై ఒత్తిడి తగ్గగలదు. గ్రామాల్లో విద్య,వైద్యం, పారిశుధ్యం, పచ్చదనం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. ప్లాస్టిక్ భూతంలా వెన్నాడుతోంది. ఈ సమస్యలన్నీ పరిష్కరించలేనివేమీ కాదు. అందువల్ల వెంటనే ఇందుకు కార్యాచరణ చేయాలి. ప్రజల భాగస్వామ్యంతోనే ఇవన్నీ సాధ్యం. అలాగే ప్రజలను బాధ్యులుగా కూడా చేయాలి. అన్నీ ప్రభుత్వం చేస్తుందనే ధోరణి నుంచి బయపటడేలా చేయాలి. నా గ్రామాన్ని నేనే కాపాడుకోవాలన్న నినాదంతో ముందుకు సాగాలి. సర్పంచ్‌లను అందుకు ఉద్యుక్తులను చేయాలి. అనవసర పథకాలకు వేలకోట్లు తగలేసే బదులు గ్రామాలను పురోగించేలా చేసే కార్యాచరణకు నిధులు వెచ్చించాలి. ఎందుకంటే తెలంగాణ పల్లెపోరులో హస్తం సత్తా చాటుతోంది. ప్రజలు సిఎంపై నమ్మకంతో ఉన్నారని తెలుస్తోంది. గురువారం జరిగిన తొలివిడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అర్ధరాత్రి 2 గంటల వరకు వెల్లడైన ఫలితాల మేరకు ఏకగ్రీవాలతో కలుపుకొని అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు 2,383 సర్పంచి స్థానాల్లో




విజయదుందుభి మోగించారు. సిద్దిపేట మినహా మిగిలిన జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంది. పలు చోట్ల గట్టిపోటీ ఇచ్చిన ప్రతిపక్ష బిఆర్ఎస్ 1,146 పంచాయతీలను గెలుపొందింది. స్వతంత్ర అభ్యర్థులు 455 చోట్ల విజయం సాధించారు. తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు దారులు అత్యధిక సర్పంచ్, వార్డు స్థానాలను కైవసం చేసుకున్న తీరును చూస్తే ప్రభుత్వంపై ఆశతో ప్రజలు ఉన్నారని గుర్తించాలి. మిగతా రెండు విడతల్లోనూ భిన్నంగా ఫలితాలు ఉండవు. ఉన్నా పట్టించు కోవద్దు. ఎవరు గెలిచినా గ్రామ అభివృద్దిలో భాగం చేయాలి. ప్రపంచ చిత్రపటంలో తెలంగాణను ముందువరసలో నిలబెడతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి గ్రామాలను విస్మరిస్తే ముందుకు సాగలేరు. ప్రధానంగా తాగునీటి సమస్య, వైద్యరంగాలను, విద్యారంగాన్ని బలోపతేం చేస్తూ పోవాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యచరణ ఉంటే నిరుద్యోగిత కూడా తగ్గుతుంది. వ్యయసాయాధిరత చిన్న పరిశ్రమలకు ఊతం ఇచ్చే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రపంచంలో తెలంగాణకు ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌కు అత్యధిక ప్రాధాన్యతను కలిగి ఉన్నది. చారిత్రకంగా, భౌగోళికంగా,ఆర్థికంగా దేశ అభివృద్ధిలో తెలంగాణ అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అబివృద్ధి ఆధునిక, హైటెక్ రాజధానిగా అభివృద్ధి చెందింది.



దేశంలో ప్రధాన మెట్రో సిటీలుగా ప్రసిద్ధి చెందిన ఢిల్లీ, చెన్నై, ముంబయ్, కలకత్తాల కంటే అనువైన వాతావరణ పరిస్థితులు హైదరాబాద్‌లో ఉన్నాయి. హైదరాబాద్ చుట్టూ తెలంగాన అభివృద్ధి చెందడానికి అనువైన వాతావరణం ఉంది. ఎందుకంటే రవాణాను విస్తరిస్తే గ్రామాలు వాటంతట అవే పురోగమిస్తాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తే హైదరాబాద్‌పై ఒత్తిడి తగ్గుతంది. ఇటీవల గ్లోబల్ సమ్మిట్‌తో హైదరాబాద్ ప్రాధాన్యం, ఫ్యూచర్ సిటీ అవసరాన్ని ప్రపంచం గుర్తించింది. ఇందులో పదిశాతం దృష్టి గ్రామాలపై పెట్టినా అవి అల్లుకు పోతాయి. ప్రధానంగా వ్యవసాయాధారిత పరిశ్రమలతో యువతను గ్రామాలకు మళ్లించాలి. దాంతో ఆర్థికంగా ఎదుగుదలతో పటు గ్రామాలు పురోగమిస్తాయి. ఇటీవల ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ విజయవంతంగా జరిగింది. 'తెలంగాణ రైజింగ్' పేరుతో జరిగిన ఈ గ్లోబల్ సమ్మిట్ ప్రధానంగా అంతర్జాతీయ పెట్టుబడులను సాధించటం, మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేయటం; 2047 నాటికి దేశ జీడీపీలో 10శాతం వాటాను సాధించటం; చైనా, జపాన్, సింగపూర్, దక్షిణ కొరియా వంటి దేశాలతో పోటీపడటం... మొదలైన లక్ష్యాలతో జరిగింది. ఈ సమ్మిట్‌లో దాదాపుగా రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. రాష్ట్ర చరిత్రలో ఇదో రికార్డ్. ఇలాంటి సమయంలోనే గ్రామాలను అభివృద్ధిలో భాగం చేయాలి. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లను అందుకు సన్నద్ధం చేయాలి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఉజ్వల తెలంగాణ నిర్మాణానికి పూనుకుంటే అది దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయరంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక వ్యవసాయోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగడానికి నిచ్చెనగా మారగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్దతుగా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించాలి. ఈ క్రమంలో కొత్త సర్పంచ్‌ల రాకతోనే వారిని కార్యక్షేత్రంలోకి దింపాలి. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధికి దోహదపడేలా చేయాలి. అప్పుడే తెలంగాన కల సాకారం కాగలదు. గతంలో లాగా చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి.

# పౌరసత్వానికి ముందే ఓటరుగా సోనియా దరఖాస్తు

### కేసులో బలమైన ఆధారాలను సమర్పిస్తారా

**న్యూఢిల్లీ,డిసెంబర్12:** ఓటర్ల జాబితాలో పేరు చేర్పుపై సీనియర్ కాంగ్రెస్ నేత సోనియా గాంధీకి మంగళవారం ఢిల్లీ కోర్టు నోటీసులు జారీ చేసింది. అయితే దీనికి సంబంధించి ఆధారాలు బయటపడాల్సి ఉంది. అప్పుడే ఆమెపై వచ్చిన ఆరోపణలు రుజువు కాగలవు. బట్టకాల్చి మీద వేసే ప్రయత్నాలు మాత్రం సరికాదు. 1983లో భారత పౌరసత్వం రావడానికి మూడేళ్లు ముందుగానే ఓటర్ల జాబితాలో సోనియా పేరును చేర్చారన్న ఆరోపణపై దర్యాప్తునకు తిరస్కరిస్తూ మెజిస్ట్రేట్ గతంలో ఆదేశాలు ఇచ్చారు. దీన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ఢిల్లీ కోర్టు తాజాగా నోటీసులు జారీ చేసింది.సెప్టెంబరు 11న మెజిస్ట్రేట్ కోర్టులో దాఖలైన రివిజన్ పిటిషన్‌ను ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగె విచారించారు. ఇది చట్టబద్ధంగా సమర్ధనీయం కాదని, సారాంశ లోపంతో కూడిన ఆరోపణలున్నాయని కోర్టు అభిప్రాయపడింది. మేజిస్టీరియల్ కోర్టు ఈ పిటిషన్‌ను తోసిపుచ్చింది. అయితే సోనియాకు, పోలీసులకు నోటీసులు జారీ చేసిన తర్వాత, తదుపరి విచారణ నిమిత్తం జనవరి 6వ తేదీకి ఈ అంశాన్ని వాయిదా వేశారు. సెంట్రల్ ఢిల్లీ కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, న్యాయవాది వికాస్ త్రిపాఠి ఈ రివిజన్ పిటిషన్ వేశారు. 1980 జనవరిలోనే సోనియా పేరును న్యూఢిల్లీ నియోజకవర్గంలో ఓటరుగా చేర్చారని ఆ పిటిషన్‌లో



పేర్కొన్నారు. అప్పటికి ఆమె భారత పౌరురాలు కాదని తెలిపారు. ఈ విషయమై ఫోర్జరీ జరిగిందని, ప్రభుత్వ అధికార యంత్రాంగాన్ని మోసం చేశారని పిటిషనర్ పేర్కొన్నారు. అయితే ఈ ఆరోపణలను ప్రియాంకా గాంధి ఖండించారు. దీనిక ఏమైనా ఆధారాలున్నాయా అని ప్రశ్నించారు. ఇది పూర్తిగా అబద్ధమని, ఆమె పౌరసత్వం పొందిన తరువాతే ఓటు హక్కు పొందారని తెలిపారు. 80 ఏళ్ల వయసులో ఆమెపై ఇలాంటి ఆరోపణలు చేయడం తగదన్నారు.. రాజకీయ దురుద్దేశంతోనే సోనియాను లక్ష్యంగా చేసుకున్నారని తెలిపారు..అయితే పిటిషన్ దారుడు తనవద్ద ఉన్న ఆధారాలను బయటపెట్టినప్పుడే దీనికి విశ్వసనీయత ఉంటుంది.

# కేంద్ర మాజీ మంత్రి శివరాజ్ పాటిల్ కన్నుమూత

### సంతాపం తెలిపిన ప్రధాని మోడీ, కాంగ్రెస్ నేతలు

**ముంబై,డిసెంబర్12:** కేంద్ర మాజీ మంత్రి, లోక్‌సభ మాజీ స్పీకర్, కాంగ్రెస్ సీనియర్ నేత శివరాజ్ పాటిల్ (90) అనారోగ్యంతో కన్నుమూశారు. మహారాష్ట్ర లాతూర్‌లోని నివాసంలో ఆయన తుదిశ్వాస విడిచారు. శివరాజ్ పాటిల్ లాతూర్ నుంచి ఏడుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1935లో జన్మించిన పాటిల్.. మున్సిపల్ కౌన్సిల్ చీఫ్‌గా తన రాజకీయ జీవితాన్ని ఆరంభించారు. 1991 నుంచి 1996 వరకు లోక్‌సభలో 10వ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2004-2008 వరకు కేంద్ర హోంమంత్రిగా ఉన్నారు. పంజాబ్ గవర్నర్‌గా, చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతం అడ్మినిస్ట్రేటర్‌గా కూడా సేవలందించారు.పలు కీలక బాధ్యతలు నిర్వర్తించిన శివరాజ్ పాటిల్ శుక్రవారం ఉదయం కన్నుమూశారు. కాంగ్రెస్ సీనియర్ నేత శివరాజ్ పాటిల్ మరణం తనను కలచివేసిందని ప్రధాని మోదీ అన్నారు. ఎక్స్ వేదికగా ఆయన సంతాపం వ్యక్తం చేశారు. 'శివరాజ్ పాటిల్‌జీ మరణం విచారకరం. ఆయన అనుభవజ్ఞుడైన నాయకుడు. ప్రజా జీవితంలో సుదీర్ఘకాలం పాటు ఎమ్మెల్యే, ఎంపీ, కేంద్ర మంత్రితో సహా అనేక హోదాల్లో సేవలందించారు. సమాజ సంక్షేమానికి ఆయన ఎక్కువ ప్రాధాన్యమిచ్చేవారు. కొన్ని నెలల క్రితమే ఆయన నా నివాసానికి వచ్చారు. ఇంతలోనే ఇలా జరగడం విచారకరం. ఓం శాంతి' అని మోదీ రాసుకొచ్చారు. ఇక, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కూడా శివరాజ్ పాటిల్ మరణానికి సంతాపం తెలిపారు.ప్రజా జీవితంలో సుదీర్ఘకాలం పాటు ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా, మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా, లోక్‌సభకు కూడా



సేవలందించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శివరాజ్‌పాటిల్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. పాటిల్‌తో సన్నిహిత సంబంధం ఉందని, ఎన్నో మధురమైన జ్ఞాపకాలు ఉన్నాయని ఖర్గే ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. గొప్ప గౌరవప్రదమైన రాజనీతిజ్ఞుడైన పాటిల్.. కీలకమైన రాజ్యాంగ పార్లమెంటరీ బాధ్యతలను నిర్వర్తించారు. భారతదేశ ప్రజాస్వామ్య సంస్థలకు గణనీయంగా తోడ్పడ్డారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి, ఆయన సమగ్రత, ప్రజాసేవ పట్ల నిబద్ధతను ఆరాధించిన వారందరికీ తీరని లోటు. కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ పాటిల్ మృతికి సంతాపం తెలిపారు. పాటిల్ మరణం చాలా హృదయ విదారకమైనది. పార్టీకి పూడ్చలేని నష్టం. ప్రజాసేవ పట్ల ఆయన అంకితభావం, దేశానికి ఆయన చేసిన కృషి ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయి అని రాహుల్ పేర్కొన్నారు.

# కొనసాగుతున్న కర్నాటకం

### - ఎమ్మెల్యేలతో డికె డిన్నర్ మీటింగ్

**బెంగళూరు,డిసెంబర్12:** కర్ణాటక రాజకీయాలు కొన్ని నెలలుగా చర్చనీయాంశమవుతున్నాయి. సిఎం పదవి కోరుకుంటున్న డికె శివకుమార్ ఎత్తులు వేస్తున్నారు. అంతకు మించి అన్నట్లు సిద్దరామయ్య కూడా పావులు కదుపుతున్నారు. దీంతో ఇప్పుడు ఈ ఇద్దరి రాజకీయం హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దిల్లీ పర్యటనలు, బ్రేక్‌ఫాస్ట్ మీట్‌లు వార్తల్లో నిలుస్తున్నాయి. ఇప్పుడు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ విందు రాజకీయం చేశారు. గురువారం రాత్రి 30 మందికి పైగా ఎమ్మెల్యేలతో కలిసి శివకుమార్ డిన్నర్ చేశారు. వారిలో కొందరు మంత్రులు కూడా ఉన్నారని, కాంగ్రెస్ నేత ప్రవీణ్ ఫామ్‌హౌస్‌లో ఈ మీటింగ్ జరిగిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. భాజపా నుంచి బహిష్కరణకు గురైన ఎమ్మెల్యేలు ఎస్‌టీ సోమశేఖర్, శివరామ్ హెబ్బర్ కూడా ఈ డిన్నర్‌కు వచ్చినట్లు పేర్కొన్నాయి. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కొందరు మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలతో కలిసి ఒకరోజు ముందు ఇలాంటి డిన్నర్‌లోనే పాల్గొనడం గమనార్హం. వారికి బెళగావి నార్త్ ఎమ్మెల్యే ఫిరోజ్ ఆతిథ్యం ఇచ్చారు. ఇవన్నీ సాధారణ కార్యక్రమాలేనని నేతలు చెబుతున్నారు. ఎమ్మెల్యే ఇంట్లో జరిగిన విందులో పాల్గొన్నాం. అందులో ప్రత్యేకత ఏమీ లేదు. అదొక స్నేహపూర్వక సమావేశం'అని డీకే అన్నారు.



# వాల్మీకులను ఎస్టీల్లో చేర్చాలి

### • పార్లమెంట్‌లో డిమాండ్ వినిపించిన ఎంపిలకు కృతజ్ఞతలు

**కర్నూలు,డిసెంబర్12:** వాల్మీకి సమాజానికి ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలని పార్లమెంటులో గట్టిగా స్వరం వినిపించిన కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరిలకు జాతీయ వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి నేత బలరాం కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాలుగా వాల్మీకులు అనుభవి స్తున్న అన్యాయం, రిజర్వేషన్ కోసం జరుగుతున్న నిరంతర పోరాటాన్ని గుర్తించిన ఎంపీలు దేశ అత్యున్నత వేదిక అయిన పార్లమెంటులో అంశాన్ని లేవనెత్తడం చారిత్రాత్మక పరిణామమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ, కర్నాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ అమలులో ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం



అప్పటి పాలకుల నిర్ణయాలతో సమా జాన్ని ప్రాంతాలవారీగా విభజించి రిజర్వేషన్ హక్కులను హరిం చారని బలరాం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అన్యాయాన్ని సరిచే యాల్సిన బాధ్యత నేటి పాలకులపై ఉందని, వాల్మీకుల ఆత్మగౌరవాన్ని కాపాడే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవా లని ఆయన డిమాండ్ చేశారు. ఎంపీల పోరాటాన్ని వాల్మీకి సమాజం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని, ఇదే తీరులో అసెంబ్లీలోనూ ఎమ్మెల్యేలు పార్టీలకు అతీతంగా గళమెత్తాలని బలరాం విజ్ఞప్తి చేశారు. పార్లమెంటులో ఎంపీలు వినిపించిన గళా నికి బలాన్నిచ్చేందుకు జిల్లా, మండల స్థాయిలో వాల్మీకి సమా జాన్ని సంఘటితం చేస్తూ ఉద్యమాలను మరింత వేగవంతం చేస్తా మని ప్రకటించారు. ఎస్టీ రిజర్వేషన్ అమలులోకి వస్తే వేలాది వాల్మీకి విద్యార్థులు, నిరుద్యోగ యువతకు విద్య ఉద్యోగాల్లో బంగారు అవకాశాలు లభిస్తాయని, వారి భవిష్యత్తు వెలిగిపోతు ందని బలరాం నమ్మకం వ్యక్తం చేశారు.

# ఒకే వేదికపైకి అమిత్ షా , మోహన్ భగవత్



**న్యూ ఢిల్లీ :**కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రాష్ట్రీయ స్వయం సంచాలక్ మోహన్ భగవత్ ఒకే వేదికపై కలుసుకోబోతున్నారు. శుక్రవారం(డిసెంబర్ 12) ఇద్దరు నేతలు అండమాన్ నికోబార్ దీవులను సందర్శించనున్నారు. అండమాన్‌లోని విజయపురంలో వీడీ సావర్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 2.30 గంటలకు ఇద్దరు నేతలు సావర్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. మధ్యాహ్నం 3.30 గంటలకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సందరరేగా సావర్కర్ పై రూపొందించిన ఒక పాటను ఇదరు కలిసి విడుదల చేస్తారు.డిసెంబర్ 12 రాత్రి లేదా డిసెంబర్ 13 ఉదయం అమిత్ షా దీవులకు వస్తారని భావిస్తున్నారు. ఇదిలా ఉండగా, డిసెంబర్ 13 సాయంత్రం విజయపురంలోని ఐటీఎఫ్ మైదానంలో జరిగే బహిరంగ ర్యాలీలో మోహన్ భగవత్ ప్రసంగించే అవకాశం ఉంది.అమిత్ షా ు మోహన్ భగవత్ పర్యటన నేపథ్యంలో అండమాన్ నికోబార్ దీవుల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. సర్ సంఘ్‌చాలక్‌గా మోహన్ భగవత్ ఈ ద్వీపసమూహానికి ఇది మొదటి పర్యటన అవుతుంది. దాదాపు రెండు దశాబ్దాల క్రితం సర్కార్యవాహుడిగా భగవత్ అండమాన్ %--% నికోబార్ దీవులను సందర్శించారు. కాగా, ఇది అమిత్ షా రెండవ పర్యటన అవుతుంది. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతిని పురస్కరించుకుని జనవరి 2023లో అమిత్ షా సందర్శించారు. నిజానికి, వీర్ సావర్కర్ ప్రసిద్ధ కవిత "సాగ్ర ప్రాణ తల్మాల" (ఓ మహాసముద్రమా, నా ఆత్మ ఆరాటపడు తోంది, నన్ను మాత ృభూమికి తీసుకెళ్లు) రచన 116వ వార్షికోత్సవాన్ని పురస్కరి ంచుకుని మహారాష్ట్ర లోని ఒక ప్రముఖ వ్యాపార బ ృందం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. సావర్కర్ ఈ కవితను 1909లో రాశారు. బ్రిటిష్ వారు ఆయనను 1911లో పోర్ట్ బ్లెయిర్ (ప్రస్తుతం శ్రీ విజయపురం అని పిలుస్తారు)లోని సెల్యులార్ జైలులో బంధించారు.

# ఒక్క సిగరెట్ తాగితే ఏమీ అయిపోదు



**న్యూ ఢిల్లీ :**పార్లమెంట్ పరిసరాల్లో టీఎంసీ ఎంపీ సౌగతా రాయ్ సిగరెట్ తాగారని బీజేపీ ఆరోపించిన నేపథ్యంలో ఈ వార్త వైరల్‌గా మారింది. ఈ ఘటనపై సౌగతా రాయ్ స్పందించారు. దిల్లీలో కాలుష్యాన్ని తగ్గించడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. కాలుష్య సమస్య నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. శుక్రవారం ఆయన పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్ చేశారు."దేశ రాజధాని దిల్లీలో నెలకొన్న కాలుష్య సమస్య నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. సభ లోపల సిగరెట్లు తాగడంపై నిషేధం ఉంది. కానీ, సభ వెలుపల బహిరంగ ప్రదేశంలో సిగరెట్లు తాగడానికి ఎలాంటి అభ్యంతరం లేదు. బీజేపీ ప్రభుత్వ హయాంలో దిల్లీలో కాలుష్యం అత్యధిక స్థాయిలో ఉంది. ఇలాంటి ఆరోపణలు చేయడం మానేసి, వాయు కాలుష్యం దృష్టి పెట్టాలి. ఒక్క సిగరెట్ తాగడం వల్ల కాలుష్యమేమీ పెరిగిపోదు" అని టీఎంసీ ఎంపీ సౌగతా రాయ్ వ్యాఖ్యానించారు.గురువారం పార్లమెంట్ వెలుపల ధూమపానం చేస్తూ కనిపించారు టీఎంసీ ఎంపీ సౌగతా రాయ్. అప్పుడు ఆయన్ను కేంద్ర మంత్రులు గజేంద్ర షెకావత్, గిరిరాజ్ సింగ్ నిలదీశారు. ప్రజా ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేస్తూ సిగరెట్ తాగడాన్ని ప్రశ్నించారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఆ వీడియోలో సౌగతా రాయ్ తన ఎడమ చేతిలో సిగరెట్ పట్టుకుని కనిపించారు. తనను తాను సమర్థించుకుంటూ, బహిరంగ ప్రదేశంలోనే ధూమపానం చేస్తున్నానని అన్నారు. పార్లమెంట్ భవనం లోపల ధూమపానం చేయట్లేదని అన్నారు.

# ఇండిగో సంక్షోభం- నలుగురు అధికారులు సస్పెండ్




**న్యూ ఢిల్లీ :**దేశీయ విమానయాన రంగంలో తీవ్ర గందరగోళానికి కారణమైన ఇండిగో ఎయిర్‌లైన్స్‌పై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కఠినంగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే చర్యలు కూడా ప్రారంభించింది. తాజాగా నలుగురు ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్లను సస్పెండ్ చేసింది.పర్యవేక్షణలో లోపాల వల్లే ఇండిగోలో సంక్షోభం తలెత్తినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. దీంతో విమానాల భద్రత, కార్యాచరణను పర్యవేక్షించే నలుగురు అధికారులను సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది. సంక్షోభం తలెత్తడానికి వీరు విధుల్లో నిర్లక్ష్యం వహించడమే కారణమని, అందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.డీజీసీఏలో కీలక స్థానంలో ఉండే పని విమాన సంస్థల కార్యకలాపాలను పర్యవేక్షించడం, పైలట్ల శిక్షణ, సర్టిఫికేషన్, భద్రతా ప్రమాణాల అమలు, ఆపరేషనల్ ఆడిట్ల వంటి కీలక అంశాలను పరిశీలించడం. ఇండిగోలో కొనసాగుతున్న పెద్ద ఎత్తున రద్దుల విషయంలో వీరి పాత్రపై ప్రశ్నలు తలెత్తడంతో సస్పెండ్ తీసుకున్నట్లు ఉన్నతాధికారులు వెల్లడించారు.ప్రయాణికుల తంటాలు!శుక్రవారం ఒక్కరోజే బెంగళూరు విమానాశ్రయం నుంచి ఇండిగో 54 విమానాలను రద్దు చేసింది. వీటిలో 31 అరైవల్స్, 23 డిపార్చర్లు ఉన్నాయి. గురువారం అయితే దిల్లీ, బెంగళూరు నుంచి 200కు పైగా విమానాలను రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ వరుస రద్దులతో ప్రయాణికులు పెద్ద ఎత్తున ఇబ్బందులు ఎదుర్కొంటూ కౌంటర్ల వద్ద ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విమానాల ఆలస్యం, చివర్లో ఆకస్మిక రద్దు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకపోవడం వల్ల వేలాది మంది గంటల తరబడి ఎయిర్‌పో ర్టుల్లోనే గడపాల్సి వస్తోంది. కుటుంబాలతో ప్రయాణిస్తున్న వారికి, విదేశీ కనెక్టింగ్ ఫ్లైట్ ఉన్నవారికి, అత్యవసర ప్రయాణాలు ప్లాన్ చేసినవారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతు న్నాయి.డీజీసీఏ విచారణ వేగవంతంఇండి గోలోని సమస్యలపై డీజీసీఏ ఇప్పటికే ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. గురువారం ఇండిగో %జజుూ% పిటర్ ఎల్బర్స్ విచారణ ప్యానెల్ ముందు హాజరయ్యా రు. అయితే వివరాలు పూర్తిగా ఇవ్వలేదన్న కారణంతో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు మళ్లీ హాజరుకావాలని ఆదేశించారు. ఆయనతో పాటు ఇసిడ్రే పోర్కెరాస్ కూడా విచారణకు హాజరు కానున్నారు. ఇంతవరకు పరిస్థితి ఎలా ఉందో ప్రత్యక్షంగా తెలుసుకోవడం కోసం డీజీసీఏ అధికారులు ఇండిగో హెడ్‌క్వార్టర్స్‌లోనే బస చేస్తూ రికార్డులు, రోజువారీ , సిబ్బంది ప్లానింగ్, డ్యూటీ రోస్టర్ల అంశాలను పరిశీలిస్తున్నారు

# కేంద్ర మాజీ మంత్రి శివరాజ్ పాటిల్ కన్నుమూత
## - ప్రధాని, రాష్ట్రపతి సంతాపం



**న్యూ ఢిల్లీ :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, లోక్?సభ మాజీ స్పీకర్, కేంద్ర మాజీ హోం మంత్రి శివరాజ్ పాటిల్ శుక్రవారం తెల్లవారు జామున కన్నుమూశారు. కొంతకాలంగా వయసు సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన మహారాష్ట్ర లాతూర్?లోని తన స్వగ ృహంలో తుదిశ్వాస విడిచారు. పాటిల్ మ ృతి పట్ల ప్రధాని మోదీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సంతాపం తెలిపారు. ఆయనకు కుమారుడు శైలేష్ పాటిల్, కుమార్తె ఉన్నారు. శివరాజ్ పాటిల్ కోడలు అర్చన ఇప్పుడు బీజేపీలో ఉన్నారు. శివరాజ్ పాటిల్ పంచమశాలి లింగాయత్ వర్గానికి చెందినవారు. 1963లో విజయ పాటిల్‌తో ఆయన వివాహం జరిగింది.శివరాజ్ పాటిల్ 1935 అక్టోబర్ 12న అప్పటి హైదరాబాద్ రాష్ట్రం ( ప్రస్తుత మహారాష్ట్ర, మరాఠ్వాడా ప్రాంతం) లాతూర్ జిల్లాలోని చకూర్ గ్రామంలో జన్మించారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో సైన్స్ గ్రాడ్యుయే షన్ పూర్తి చేశారు. ఆ తర్వాత ముంబై వెళ్లి, బాంబే యూనివర్సి టీలో న్యాయశాస్త్రం చదివారు.1967లో రాజకీయాల్లో కి1967లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఆయన అడుగుపెట్టారు. 1972 నుంచి 1980 వరకు రెండు పర్యాయాలు లాతూర్ ఎమ్మెల్యేగా పనిచేశారు. సహాయమంత్రి, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, స్పీకర్ వంటి అనేక పదవులను నిర్వహించారు. 1980లో లాతూర్ నియోజకవర్గం నుంచి తొలిసారిగా లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1999 వరకు ఏకధాటిగా ఏడు లోక్‌సభ ఎన్నికల్లో (1980, 1984, 1989, 1991, 1996, 1998, 1999) విజయం సాధించారు. 2004 లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం బీజేపీ అభ్యర్థి రూపతాయ్ పాటిల్ నిలంగేకర్ చేతిలో ఓటమి పాలయ్యారు.ప్రధాని రేసులోవాస్త వానికి 2004 ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ, ఆయనకు కేంద్ర మంత్రివర్గంలో అత్యంత కీలకమైన హోం మంత్రి పదవి దక్కింది. జూలై 2004లో ఆయన రాజ్యసభ ఎంపీగా ఎన్నికయ్యారు. ఆ ఎన్నికల్లో ఆయన ఓడిపోకుండా ఉంటే ప్రధాన మంత్రి అయ్యే వారని అప్పట్లో చర్చ జరిగింది.ఇందిరా గాంధీ ప్రభుత్వంలో రక్షణ శాఖ సహాయ మంత్రిగా, వాణిజ్య శాఖ స్వతంత్ర బాధ్యతలను నిర్వహించారు. ఆ తర్వాత సైన్స్ అండ్ టెక్నాలజీ, అణు శక్తి, ఎలక్ట్రానిక్స్, అంతరిక్షం, మహాసముద్రాల అభివ ృద్ధి వంటి శాఖల్లో కూడా పనిచేశారు. రాజీవ్ గాంధీ ప్రభుత్వంలో పర్సనల్, రక్షణ ఉత్పత్తుల మంత్రిగా, తరువాత పౌర విమానయానం, పర్యాటక శాఖల స్వతంత్ర బాధ్యతలు కూడా నిర్వహించారు.పాటిల్ హయాంలోనే ముంబై దాడులు-అందుకే రాజీనామా2008లో ముంబై ఉగ్రవాద దాడులు జరిగినప్పుడు పాటిల్ హోంమంత్రిగా ఉన్నారు. ఈ క్రమంలో ఆయనపై తీవ్రమైన ఒత్తిడి రావడంతో పదవికి రాజీనామా చేశారు. అలాగే, పశ్చిమ బెంగాల్ నందిగ్రామ్‌లో శాంతిభద్రతలను పునరుద్ధరిం చడానికి కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌ను పంపడంలో ఆయన విఫలమయ్యారన్న ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. ఆ సమయ ంలో నందిగ్రామ్‌లో జరిగిన పోలీసు కాల్పుల్లో అనేకమంది మరణించారు. 2022లో ఒక కార్యక్రమంలో ఆయన భగవద్గీతను జిహాద్‌తో పోల్చడం ద్వారా తీవ్ర వివాదంలో చిక్కుకున్నారు. ఆయన దానిపై వివరణ కూడా ఇచ్చారు.

# రాహుల్ సమావేశానికి శశిథరూర్ గైర్హాజరు



**న్యూ ఢిల్లీ :**కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ వ్యవహారం ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారింది. కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూనే.. ప్రధాని మోదీ, ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. అదే సమయంలో సొంత పార్టీపై తీవ్ర విమర్శలు చేస్తూ, పార్టీ సమావేశాలకు దూరంగా ఉంటూ నిత్యం హెడ్‌లైన్స్‌లో నిలుస్తున్నారు. తాజాగా థరూర్ మరోసారి వార్తల్లో నిలిచారు.ఇవాళ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిర్వహించిన పార్టీ సమావేశానికి థరూర్ డుమ్మా కొట్టారు. లోక్‌సభ శీతాకాల సమావేశాలు వచ్చే వారం ముగియనున్న నేపథ్యంలో పార్టీ పనితీరును సమీక్షించేందుకు, సభలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు నేడు రాహుల్ గాంధీ కాంగ్రెస్ ఎంపీలతో సమావేశం నిర్వహించారు. దిల్లీ, ముంబయి, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రధాన నగరాల్లో కాలుష్యం నిరంతరం పెరుగుతున్నందున, ఒక్కో నగరానికి విడి ప్రణాళిక అవసరమని చెప్పారు. ఊపిరితిత్తుల సమస్యలు, క్యాన్సర్ ప్రమాదం పెరుగుతోందని, ఇది జాతీయ ఆరోగ్య సంక్షోభమని రాహుల్ హెచ్చరించారు. ప్రభుత్వం%-%ప్రతిపక్షం కలిసి ఒకే వేదికపై చర్చించి, ప్రజలకు సానుకూల సందేశం ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ ముఖ్యమైన భేటీకి థరూర్ హాజరు కాలేదు. ప్రస్తుతం తాను కోల్‌కతాలో ఉన్నట్లు థరూర్ ఎక్స్ వేదికగా తెలిపారు. ఇలా పార్టీ కీలక భేటీలకు థరూర్ హాజరు కాకపోవడం వరుసగా ఇది మూడోసారి కావడం గమనార్హం. నవంబర్ 30న సోనియా గాంధీ అధ్యక్షతన జరిగిన సమావేశానికి, నవంబర్ 18న ఖర్గే, రాహుల్ నేతృత్వంలో జరిగిన భేటీకి కూడా ఆయన హాజరు కాలేదు.

# కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు
## జనగణనకు నిధుల కేటాయింపు



**న్యూ ఢిల్లీ :** ప్రధాన నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర క్యాబినెట్ (శుక్రవారం) కీలక నిర్ణయాలు తీసుకుంది. అందులో ముఖ్యమైనది జనగణన కోసం నిధులు కేటాయించడం. ఈ సారి జనగణన కోసం కేటాయించిన రూ.11,718 కోట్ల బడ్జెట్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 2027లో రెండు విడతల్లో జనగణన జరగనుంది. అయితే ఈసారి డిజిటల్ టెక్నాలజీ ని ఉపయోగించి జనగణన చేపట్టనున్నారు. కాగా ఇలా డిజిటల్ టెక్నాలజీతో జనగణన చేపట్టడం ఇదే తొలిసారి.బొగ్గు గనుల్లో సంస్కరణలకు కూడా కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అదేవిధంగా మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పునకు కూడా క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. పూజ్య బాపు గ్రామీణ ఉపాధి హామీ పథకంగా ఆ పథకం పేరును మార్చింది. అదేవిధంగా ఈ పథకం కింద పని దినాలను 100 నుంచి 120కి పెంచింది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

# సీఎం మార్పు ఊహాగానాల వేళ విందు రాజకీయాలు



**కర్ణాటక:** రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. గత కొన్ని రోజులుగా కర్ణాటకలో నాయకత్వ మార్పు ఊహాగానాలు ఊపందుకున్న విషయం తెలిసిందే. ఈ ఊహాగానాల వేళ విందు రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఇటీవలే సీఎం, డిప్యూటీ సీఎం ఇద్దరూ ఒకరింటికి ఒకరు వెళ్లి బ్రేక్‌ఫాస్ట్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులకు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ () డిన్నర్ పార్టీ ఇవ్వడం ఆసక్తికరంగా మారింది.బేలాలో పార్టీ నేత ప్రవీణ్‌కు చెందిన ఫామ్ హౌస్‌లో గురువారం రాత్రి జరిగిన ఈ విందు భేటీలో దాదాపు 30 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ), పలువురు మంత్రులు పాల్గొన్నట్లు తెలుస్తోంది. బీజేపీ నుంచి బహిష్కరణకు గురైన ఎమ్మెల్యేలు ఎస్‌టీ సోమశేఖర్, శివరామ్ హెబ్బర్ కూడా పాల్గొన్నట్లు సమాచారం. అంతకుముందు సీఎం సిద్ధరామయ్య కూడా పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులతో డిన్నర్ చేయడం గమనార్హం. వారికి బెళగావి నార్త్ ఎమ్మెల్యే ఫిరోజ్ ఆతిథ్యం ఇచ్చారు. ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాల వేళ సీఎం, డిప్యూటీ సీఎం ఇలా వేర్వేరు డిన్నర్ మీట్‌లు రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమవుతున్నాయి.

# గోవా నైట్‌క్లబ్ విషాదం మరవకముందే
## ఒడిశా బార్‌లో భారీ అగ్నిప్రమాదం



**గోవా :**నైట్‌క్లబ్ విషాదం మరవకముందే ఒడిశా భారీ అగ్నిప్రమాదం సంభవించింది. రాజధాని భువనేశ్వర్)లోని ఓ బార్‌లో శుక్రవారం ఉదయం మంటలు చెలరేగాయి. కాసేపటికే మంటల తీవ్రత పెరిగి.. ఆ ప్రాంతాన్ని దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.నగరంలో జనసాంద్రత ఎక్కువగా ఉన్న సత్యవిహార్ ప్రాంతంలో శుక్రవారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది. మం టలు పెద్ద ఎత్తున ఎగసిప డుతుండటంతో అప్రమత్తమైన స్థానికులు అధికారులకు సమాచారం అంది ంచారు. వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు సమీప భవనాలకు వ్యాపించకుండా చర్యలు చేపట్టారు. తీవ్రంగా శ్రమించి మంటలను అదుపుచేశారు. ఈ ప్రమాదానికి గల కారణాలు మాత్రం ఇంకా వెల్లడికాలేదు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగి ఉంటాయని అధికారులు భావిస్తున్నారు.ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా, ఆదివారం తెల్లవారుజామున గోవాలోని అర్పోరా నైట్‌క్లబ్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటనలో 25 మంది మరణించారు. అనేక మంది గాయపడ్డారు. ఈ ఘటన మరకవముందే ఇప్పుడు ఒడిశా బార్‌లో ప్రమాదం ఆందోళన కలిగిస్తోంది.

# జనజీవన స్రవంతిలోకి మరో
## 10 మంది నక్సలైట్‌లు

ఆపరేషన్ ఖగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం నక్సలిజం నిర్మూలనకు పూనుకున్నప్పటి నుంచి ఎంతో మంది నక్సలైట్‌లు ఎన్‌కౌంటర్లలో మరణించారు. అదేవిధంగా భారీ సంఖ్యలో నక్సల్స్ విడతల వారీగా లొంగిపోతున్నారు. తాజాగా ఛత్తీస్‌గఢ్ లోని బస్తర్ ప్రాంతంలో మరో 10 మంది నక్సైట్‌లు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు.ఈ విషయాన్ని బస్తర్ ఐజీ పీ సుందర్‌రాజ్ మీడియాకు వెల్లడించారు. బస్తర్ రీజియన్‌లో నక్సలిజాన్ని రూపుమాపి, అభివృద్ధికి బాటలు వేయడం కోసం తమ ప్రయత్నాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇందుకోసం భద్రతా బలగాలు పలు ఆపరేషన్‌లు చేపడుతున్నాయని అన్నారు. ఫలితంగా పెద్ద సంఖ్యలో నక్సలైట్‌లు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలుస్తున్నారని చెప్పారు.ఇవాళ కూడా 10 మంది నక్సలైట్‌లు ఆయుధాలతో లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారని తెలిపారు. శుక్రవారం లొంగిపోయిన 10 మంది నక్సలైట్‌లపై రూ.33 లక్షల రివార్డులు ఉన్నాయని చెప్పారు.

# మెస్సీ మానియా హైదరాబాద్‌కు సాకర్ స్టార్



హైదరాబాద్, ఆట ప్రతినిధి: అర్జెంటీనా ఫుట్‌బాల్ స్టార్ లియోనల్ మెస్సీభారత పర్యటనకు భారీ స్థాయిలో రంగం సిద్ధమైంది. జీవోఏటీ టూర్‌లో భాగంగా ఈనెల 13న మెస్సీ తొలుత కోల్‌కతాకు రానున్నాడు. మెస్సీకి ఉన్న ఆదరణను ద ృష్టిలో పెట్టుకుని దేశంలో కోల్‌కతాతో పాటు దక్షిణాన హైదరాబాద్, పశ్చిమాన ముంబై, ఉత్తరాన ఢిల్లీలో పర్యటన ఖరారైంది. మొదట కోల్‌కతా పర్యటనలో మెస్సీ తన పేరిట ఏర్పాటు చేసిన 70 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని వర్చువల్‌గా ఆవిష్కరించనున్నాడు. ఆ తర్వాత యువ భారతి ఫుట్‌బాల్ స్టేడియంలో పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ, బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుఖ్‌ఖాన్, క్రికెట్ దిగ్గజం సౌరవ్ గంగూలీతో కలిసి మెస్సీ ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడనున్నాడు.ఆ తర్వాత సాయంత్రం హైదరాబాద్ చేరుకోనున్న ఈ స్టాకర్ స్టార్ రాత్రి 7 గంటలకు ఉప్పల్ రాజీవ్‌గాంధీ స్టేడియంలో సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడుతాడు. ఫలక్‌నుమాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపిక చేసిన అతిథులతో కలిసి మెస్సీ గడపనున్నాడు. ఈనెల 14న ముంబైలో క్రికెట్ క్లబ్ ఆఫ్ ఇండియా స్టేడియంలో పాడెల్ కప్, సెలెబ్రిటీలతో కలిసి సాకర్ మ్యాచ్, వాంఖడే స్టేడియంలో చారిటీ ఫ్యాషన్ షోలో మెస్సీ అభిమానులను అలరించనున్నాడు.ముంబై నుంచి 15న ఢిల్లీకి చేరుకోనున్న మెస్సీ..ప్రధాని నరేంద్రమోదీతో భేటీ కానున్నాడు. సాయంత్రం అరుణ్‌జైట్లీ స్టేడియంలో మినర్వా అకాడమీ ప్లేయర్ల సన్మానంలో పాల్గొననున్నాడు. మెస్సీ భారత పర్యటనను కోల్‌కతా కు చెందిన శతద్రు దత్తా ప్రధాన ప్రమోటర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇదిలా ఉంటే హైదరాబాద్‌లో జరిగే ఈవెంట్ కోసం ఇప్పటికే టికెట్లను డిస్ట్రిక్(జొమాటో) యాప్‌లో కొనుగోలుకు ఉంచారు. రూ 2వేల నుంచి మొదలుకుని 30 వేలుగా టికెట్ల ధరలు నిర?యించారు.ఒక్క ఫొటోకు 10 లక్షలుహైదరాబాద్ పర్యటనలో భాగంగా మెస్సీ సాకర్ ఫ్యాన్స్‌ను అలరించనున్నాడు. మెస్సీతో ప్రత్యేకంగా ఫొటో దిగాలనుకునే వారు రూ.10లక్షలు చెల్లించి అవకాశాన్ని సొంతం చేసుకోవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు. ఇందుకోసం 100 ప్రత్యేకమైన స్లాట్‌లను ఏర్పాటు చేశారు. ఉప్పల్ స్టేడియంలో జరిగే సాకర్ మ్యాచ్‌లో సహచర ప్లేయర్లు రోడ్రిగో డీ పాల్, లుయిస్ సురెజ్‌తో కలిసి మెస్సీ బరిలో దిగనున్నాడు. 20నిమిషాలు జరిగే ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో సింగరేణి ఆర్ఆర్-9 టీమ్, మెస్సీ ఆల్‌స్టార్స్ తలపడనున్నాయి. షూటౌట్ సెగ్మెంట్‌లో పిల్లలకు మెస్సీ మెళకువలు నేర్పించనున్నాడు. ఉప్పల్ స్టేడియంలో మ్యూజికల్ కన్సర్ట్ ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు. రాత్రికి హైదరాబాద్‌లో బస చేసే మెస్సీ..ఆదివారం ముంబైకి బయల్దేరి వెళ్లనున్నాడు.

# అమల్లోకి కొత్త కార్మిక చట్టాలు



కేంద ప్రభుత్వం ఇటీవల కొత్త కార్మిక సంస్కరణలను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. పాత వాటిని పునరుద్దరించి కొత్త వాటిని ప్రవేశపెట్టింది. వీటి వల్ల అన్ని రంగాల్లోని ఉద్యోగులకు ఆర్థిక, సామాజిక భద్రత లభించనుంది. గిగ్ వర్కర్లకు కూడా ఇవి వర్తించనున్నాయి. పాత వాటిల్లో మార్పులు చేసి కొత్తగా తెచ్చిన నాలుగు కార్మిక కోడ్‌లలో అనేక అంశాలపై ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. ఈ లేబర్ కోడ్‌లలో ఉద్యోగి జీతం నుంచి పీఎఫ్, ఇతర వెల్‌ఫేర్ స్కీమ్స్‌కు ఎక్కువ మొత్తంలో వాటా వెళ్లేలా నిబంధనలు ఉన్నాయని కొంతమందిలో అయోమయం నెలకొంది. దీని వల్ల టేక్ హోమ్ శాలరీ తగ్గుతుందనే వార్తలు వస్తున్నాయి. దీంతో కార్మిక శాఖ తాజాగా క్లారిటీ ఇచ్చింది.కొత్త కార్మిక సంస్కరణల వల్ల టేక్ హోమ్ శాలరీలో ఎలాంటి మార్పులు ఉండవని కార్మికశాఖ తెలిపింది. ఈ మేరకు తన ఎక్స్ అకౌంట్‌లో ఒక పోస్ట్ పెట్టింది. ఈపీఎఫ్‌కి సంబంధించి చట్టబద్ద వేతన పరిమితి రూ.15 వేలుగానే ఉంది. దీనిపై కొత్త లేబర్ కోడ్‌ల ప్రభావం అసలు ఉండదని స్పష్టతనిచ్చింది. రూ.15 వేల పరిమితికి మంచి మీరు కాంట్రిబ్యూట్ చేసుకోవాలంటే అది మీ వ్యక్తిగత విషయమని తెలిపింది. కంపెనీలు తప్పనిసరిగా ఈ పరిమితిని అమలు చేయాల్సిన అవసరం కూడా లేదంది. ఉద్యోగి, కంపెనీ మధ్య మ్యూచువల్ అండర్‌స్టాడింగ్‌ను బట్టి పెంచుకోవాలా.. వద్దా అనేది సొంత నిర?యమని చెప్పుకొచ్చింది. దీని వల్ల మీ టేక్ హోమ్ శాలరీలో ఎలాంటి మార్పులు లేవని పేర్కొంది.నెలకు రూ.60 వేల శాలరీ మీకు వస్తుదనుకున్నాం. పాత చట్టాల ప్రకారం ఈపీఎఫ్ ఉద్యోగి వాటా రూ.1800, కంపెనీ వాటా రూ.1800 పోతే రూ.56,400 టేక్ హోమ్ శాలరీ అందుతుంది. అయితే కొత్త లేబర్ కోడ్‌ల ప్రకారం ఈపీఎఫ్ గరిష్ట వేతన పరిమితిలో ఎలాంటి మార్పులు చేయలేదు. దీని వల్ల మీకు పాత విధానం ద్వారానే టేక్ హోమ్ శాలరీలో ఎలాంటి మార్పులు ఉండవని కార్మికశాఖ స్పష్టం చేసింది. దీంతో ఉద్యోగులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది.

# టీ20 ప్రపంచకప్ టికెట్ల సేల్ షురూ చేసిన ఐసీసీ



టీ20 వరల్డ్ కప్ 2026 కోసం క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, ఈ మెగా టోర్నీకి సంబంధించి ఒక విచిత్రమైన పరిస్థితి నెలకొంది. ఒకవైపు టికెట్ల అమ్మకాలు మొదలైనప్పటికీ, మరోవైపు ఈ మ్యాచ్‌లను టీవీలో లేదా డిజిటల్‌గా ఎక్కడ ప్రసారం చేస్తారో ఇంకా స్పష్టత రాలేదు.ప్రసారకర్త విషయంలో గందరగోళం: సాధారణంగా వరల్డ్ కప్ వంటి పెద్ద టోర్నీలకు ప్రసారకర్తలు ముందుగానే ఖరారవుతారు. కానీ, 2026 టీ20 వరల్డ్ కప్ ప్రసార హక్కులకు సంబంధించి ఇంకా ఎటువంటి అప్‌డేట్ లేదు. భారీ మొత్తాన్ని డిమాండ్ చేయడం వల్ల జియోహాట్‌స్టార్ వెనక్కి తగ్గినట్లు సమాచారం. ఐసీసీ ఇంకా కొత్త ప్రసారకర్తను ఖరారు చేయాల్సి ఉంది.రూ. 100 కే టికెట్లు బుకింగ్ షురూ: ప్రసారకర్త విషయంలో సందిగ్ధత ఉన్నప్పటికీ, ఐసీసీ మాత్రం అభిమానులకు శుభవార్త చెప్పింది. టికెట్ల బుకింగ్‌ను అధికారికంగా ప్రారంభించింది. ఒక బర్గర్ ధర కంటే తక్కువకే, అంటే భారతదేశంలో టికెట్ ధరలు కేవలం రూ. 100 (సుమారు %వి%1.11) నుంచి ప్రారంభమవుతున్నాయి. శ్రీలంకలో ఇవి 1,000 నుంచి మొదలవుతాయి.బుకింగ్ ఎలా చేసుకోవాలి?:తమకు నచ్చిన మ్యాచ్, వెన్యూ లేదా టీమ్ ఆధారంగా టికెట్లు బుక్ చేసుకోవచ్చు. 'బుక్ మై షో' టికెటింగ్ పార్ట్‌నర్‌గా ఉండే అవకాశం ఉంది.3. టోర్నీ విశేషాలు:ఈ టోర్నీకి భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. మొత్తం 8 స్టేడియాల్లో మ్యాచ్‌లు జరుగుతాయి. 2026 ఫిబ్రవరి 7న టోర్నీ ప్రారంభం కానుంది. ముంబై వేదికగా జరిగే తొలి మ్యాచ్‌లో భారత్, అమెరికా తో తలపడనుంది. మొత్తం 20 జట్లను 4 గ్రూపులుగా విభజించారు. భారత్.. పాకిస్థాన్, యూఎస్ఏ, నెదర్లాండ్స్, నమీబియా జట్లతో ఒకే గ్రూపులో ఉంది.ఒక్కమాటలో చెప్పాలంటే, టీవీలో మ్యాచ్ ఎక్కడ చూడాలో తెలియకపోయినా, మైదానంలో చూసేందుకు మాత్రం తక్కువ ధరకే టికెట్లు అందుబాటులోకి వచ్చేశాయి!

# వాళ్లిద్దరి ఫామ్ ఆందోళనకరంగానే ఉంది కానీ




టీమిండియా టీ20 కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్.. గత కొద్ది కాలంగా ఫామ్ లేమితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సౌతాఫ్రికాతో జరిగిన రెండు టీ20ల్లోనూ పేలవ ప్రదర్శనే కనబర్చారు. ముల్లాన్‌పూర్ వేదికగా జరిగిన రెండో టీ20లో సూర్య 5, గిల్ 0 పరుగులకే ఔటయ్యారు. వీరిద్దరి ఫామ్‌పై విమర్శలు వస్తున్న నేపథ్యంలో టీమిండియా సహాయ కోచ్ ర్యాన్‌టెన్ డస్కాటే.. కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఆస్ట్రేలియా పర్యటన చివరిలో గిల్ మనస్తత్వంలో మంచి మార్పులే వచ్చాయి. ప్రస్తుత సిరీస్‌లో గిల్ ఔట్ అయిన విధానానికి నేను పెద్దగా ఆందోళన చెందను. ఎందుకంటే తొలి టీ20లో మేమే ఆటగాళ్లను పవర్ ప్లేలో దూకుడుగా ఆడమని చెప్పాం. అయితే కటక్‌లో బ్యాటర్లకు అనుకూలించే పిచ్ కాదు. కాబట్టి ఆ మ్యాచులో గిల్ ఆట గురించి పెద్దగా మాట్లాడను. ఇక రెండో టీ20 విషయానికొస్తే.. ఈ 20 ఇన్నింగ్స్‌లో అతడు 12 సార్లు మూడో స్థానంలో, 8 సార్లు నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కి దిగాడు. వీటిల్లో పాకిస్తాన్ మీద చేసిన 47 పరుగులు, ఆస్ట్రేలియాపై సాధించిన 39 పరుగులు మినహా.. ఇంకా చెప్పుకో దగ్గ ప్రదర్శనలు అయితే లేవు. వీటిల్లో కనీసం ఒక్క హాఫ్ సెంచరీ కూడా లేకపోవడం గమనార్హం. సౌతాఫ్రికాతో జరిగిన కటక్ టీ20లో 12 పరుగులు, ముల్లాన్‌పూర్‌లో జరిగిన రెండో టీ20లో కేవలం 5 పరుగులు మాత్రమే చేసి నిరాశపర్చాడు.ఇది కూడా సూర్య ప్రదర్శనపై ప్రభావం చూపుతుందని అభిమానులు విశ్లేషిస్తున్నారు. ప్రతిష్మా'త్మక టీ20 వరల్డ్ కప్ సమీపిస్తోన్న నేపథ్యంలో సూర్య వరుస వైఫల్యాలు టీమిండియాను కలవరపెడుతోంది. స్కై వీలైనంత త్వరగా ఫామ్ అందుకుని జట్టుకు కోరుకుంటున్నారు.బ్యాటర్ ఫామ్‌లో లేనప్పుడు మంచి బంతులకు కూడా కొన్నిసార్లు అలా జరుగుతుంది' అని ర్యాన్‌టెన్ అన్నాడు.ఆ నమ్మకం మాకుంది'గిల్ ఐపీఎల్‌లో దాదాపు 800 పరుగులు చేశాడు. మాకు అతడిపై నమ్మకం ఉంది. సూర్య కుమార్ విషయంలో కూడా అదే ద ృక్పథంతో ఉన్నాం. కెప్టెన్సీ పాత్రల విషయంలో మా ప్రణాళికలో ఇప్పటికే చాలా దూరం వెళ్లాం. నాణ్యమైన ఆటగాళ్లు, కెప్టెన్లకు మనం మద్దతు ఇవ్వాలి. బయటి నుంచి చూస్తే వాళ్ల పరిస్థితి, ఫామ్ కాస్త ఆందోళనకరంగానే కనిపిస్తుంది. కానీ వారు తిరిగి పుంజుకుంటారని మాకు ఆ ఇద్దరి విషయంలో పూర్తి విశ్వాసం ఉంది' అని ర్యాన్‌టెన్ వెల్లడించాడు.

# కస్టమర్లకు ఊరట వడ్డీ రేట్లు తగ్గించిన ఈ ఐదు బ్యాంకులు





ఆర్బీఐ ఇటీవల రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించిన విషయం తెలిసిందే. జీడీపీ వ ృద్ధి, ద్రవ్యోల్బణం తగ్గిన క్రమంలో వడ్డీ రేట్లను తగ్గిస్తూ ప్రజలకు తీపికబురు అందించింది. దీంతో బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గిస్తున్నాయి. 5 బ్యాంకులు తాజాగా నిర?యం తీసుకున్నాయి.రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల రెపో రేటును 5.50 శాతం నుంచి 5.25 శాతానికి తగ్గించిన విషయం తెలిసిందే. 25 బేసిస్ పాయింట్లను తగ్గిస్తూ తన సమావేశంలో నిర?యం తీసుకుంది. దీని వల్ల బ్యాంకులు కూడా లోన్లు, ఫిక్స్ డ్ డిపాజిట్లపై వడ్డీ రేటును సవరించాల్సి ఉంటుంది. దీంతో బ్యాంకులన్నీ వడ్డీ రేట్లను తగ్గిస్తున్నాయి.రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల రెపో రేటును 5.50 శాతం నుంచి 5.25 శాతానికి తగ్గించిన విషయం తెలిసిందే. 25 బేసిస్ పాయింట్లను తగ్గిస్తూ తన సమావేశంలో నిర?యం తీసుకుంది. దీని వల్ల బ్యాంకులు కూడా లోన్లు, ఫిక్స్ డ్ డిపాజిట్లపై వడ్డీ రేటును సవరించాల్సి ఉంటుంది. దీంతో బ్యాంకులన్నీ వడ్డీ రేట్లను తగ్గిస్తున్నాయి.ప్రస్తుతం ఐదు బ్యాంకులు ఆర్బీఐ నిర?యానికి అనుకూలంగా వడ్డీ రేట్లను తగ్గించి కస్టమర్లకు ఉపశమనాన్ని కలిగించాయి. బ్యాంక్ ఆఫ్ ఇండియా లింక్డ్ లెండింగ్ రేటను 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీని వల్ల అది 8.30 శాతం నుంచి 8.10కి పడిపోయింది. డిసెంబర్ 5 నుంచి ఈ రేట్లను అమల్లోకి తెచ్చింది.ప్రస్తుతం ఐదు బ్యాంకులు ఆర్బీఐ నిర?యానికి అనుకూలంగా వడ్డీ రేట్లను తగ్గించి కస్టమర్లకు ఉపశమనాన్ని కలిగించాయి. బ్యాంక్ ఆఫ్ ఇండియా లింక్డ్ లెండింగ్ రేటను 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీని వల్ల అది 8.30 శాతం నుంచి 8.10కి పడిపోయింది. డిసెంబర్ 5 నుంచి ఈ రేట్లను అమల్లోకి తెచ్చింది.ఇక ఇండియన్ బ్యాంక్ కూడా లెండింగ్ రేటను 8.20 శాతం నుంచి 7.95కి తగ్గించింది. ఇక మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బెస్ట్ లెండింగ్ రేటును 5 బేసిస్ పాయింట్లు తగ్గించింది. డిసెంబర్ 6 నుంచి అమల్లోకి తెచ్చింది. అలాగే బ్యాంక్ ఆఫ్ బరోడా కూడా వడ్డీ రేట్లను 8.15 నుంచి 7.90 శాతానికి తగ్గించింది. డిసెంబర్ 6 నుంచి వీటిని అమలు చేస్తోంది.ఇక ఇండియన్ బ్యాంక్ కూడా లెండింగ్ రేటను 8.20 శాతం నుంచి 7.95కి తగ్గించింది. ఇక మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బెస్ట్ లెండింగ్ రేటును 5 బేసిస్ పాయింట్లు తగ్గించింది. డిసెంబర్ 6 నుంచి అమల్లోకి తెచ్చింది. అలాగే బ్యాంక్ ఆఫ్ బరోడా కూడా వడ్డీ రేట్లను 8.15 నుంచి 7.90 శాతానికి తగ్గించింది. డిసెంబర్ 6 నుంచి వీటిని అమలు చేస్తోంది.కరూర్ వైశ్యా బ్యాంక్ కూడా ఆర్బీఐ నిర?యంతో %వీజూ=%ను 10 బేసిస్ పాయింట్లు తగ్గిస్తూ నిర?యం తీసుకుంది. 9.55 నుంచి 9.45 శాతానికి తగ్గించింది. డిసెంబర్ 7 నుంచి కొత్తవి అమల్లో ఉన్నాయిప. అటు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కూడా వడ్డీ రేట్లను తగ్గించి డిసెంబర్ 6 నుంచి అమలు చేస్తోంది.కరూర్ వైశ్యా బ్యాంక్ కూడా ఆర్బీఐ నిర?యంతో %వీజూ=%ను 10 బేసిస్ పాయింట్లు తగ్గిస్తూ నిర?యం తీసుకుంది. 9.55 నుంచి 9.45 శాతానికి తగ్గించింది. డిసెంబర్ 7 నుంచి కొత్తవి అమల్లో ఉన్నాయిప. అటు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కూడా వడ్డీ రేట్లను తగ్గించి డిసెంబర్ 6 నుంచి అమలు చేస్తోంది.బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గించడంతో కస్టమర్లకు లోన్లపై వడ్డీ రేటు తగ్గనుంది. దీని వల్ల ఈఎంఐలు కూడా తగ్గుతున్నాయి. అలాగే కొత్త తీసుకునే లోన్లపై వడ్డీ రేట్లు తగ్గుతుంది.బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గించడంతో కస్టమర్లకు లోన్లపై వడ్డీ రేటు తగ్గనుంది. దీని వల్ల ఈఎంఐలు కూడా తగ్గుతున్నాయి. అలాగే కొత్త తీసుకునే లోన్లపై వడ్డీ రేట్లు తగ్గుతుంది.

# ఆర్‌బీఐ మరో శుభవార్త తగ్గనున్న ఛార్జీలు ప్రజలకు బిగ్ రిలీఫ్




బ్యాంకింగ్ వినియోగదారులకు మేలు చేకూర్చేలా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిరంతరం కొత్త నిర?యాలు తీసుకుంటోంది. ఈ మేరకు ప్రజలకు మరో శుభవార్త తెలపనుంది. బ్యాంక్ అకౌంట్ల ఉన్నవారితో పాటు లోన్లు తీసుకునే వారికి ఊరట కల్పించింది. ఈ మేరకు త్వరలో అన్ని బ్యాంకులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇకపై అన్ని బ్యాంకులు ఏదైనా సర్వీస్‌కు ఒకే ఫీజు వసూలు చేసేలా ఆర్‌బీఐ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ విషయమై అన్ని బ్యాంకులతో కీలక చర్చలు జరుపుతోంది. త్వరలోనే ఆర్‌బీఐ ఒక సర్వీస్‌కు అన్ని బ్యాంకులు ఒకేలా ప్రాసెసింగ్ ఫీజు వసూలు చేసేలా కీలక మార్పులు అమల్లోకి తీసుకురానుందని తెలుస్తోంది.అన్నీ బ్యాంకుల్లో ఒకే ఫీ ఇప్పటివరకు బ్యాంకింగ్ సేవలు, లోన్లకు ప్రాసెసింగ్, ఏటీఎం, ట్రాన్సక్షన్, మెయింటనెన్స్, ఇతర ఫీజలు లాంటివి ఒక్కో బ్యాంక్ ఒక్కోలా వసూలు చేస్తున్నాయి. కొన్ని బ్యాంకులు తక్కువ ఫీజుతో సేవలు అందిస్తుండగా.. మరికొన్ని బ్యాంకులు అధిక మొత్తంలో కలెక్ట్ చేస్తున్నాయి. బ్యాంకింగ్ వినియోగదారులకు మెరుగైన సేవలు, పారదర్శకత తెచ్చేందుకు అన్ని బ్యాంకుల్లో ఒకే రకంగా ఫీజులు ఉండేలా కొత్త విధానాలు అమల్లోకి రానున్నాయి. ఒక్కో బ్యాంక్ ఒక్కోలా ఫీజు వసూలు చేయడం వల్ల ప్రజలు పోల్చి చూసుకోవడం కూడా కష్టంగా మారింది. అంతేకాకుండా ఒక సేవ కోసం వివిధ పేర్లతో వివిధ మార్గాల్లో బ్యాంకులు కస్టమర్ల నుంచి అధిక ఫీజు వసూలు చేస్తున్నాయి. దీని వల్ల కస్టమర్లు పెద్ద మొత్తంలో ఫీజులు చెల్లించాల్సి వస్తోంది. వీటి భారం తగ్గించేందుకు అన్నీ బ్యాంకులు ఒకేలా వసూలు చేసేలా ఏకీక ృత విధానం ఆర్‌బీఐ తీసుకురానుందని సమాచారం. త్వరలోనే దీనిపై ప్రకటన వెలువడే అవకాశముంది.త్వరలోనే మార్గదర్శకాలుఇప్పటివరకు ప్రాసెసింగ్, ఇతర ఫీజులకు సంబంధించి ఒక విధానం లేకపోవడం వల్ల బ్యాంకులు ఇష్టారీతిగా కస్టమర్ల నుంచి వసూలు చేస్తున్నాయి. అదనపు ఛార్జీల వల్ల కస్టమర్లు నష్టపోతున్నారు. అదే ఒకే విధమైన ఫీజులు అమల్లోకి వస్తే బ్యాంకింగ్ వినియోగదారులకు లాభం జరుగనుంది. ఏ సేవకు ఎంత ధర అనేది కస్టమర్లకు కూడా తెలుస్తుంది. దీంతో వేరే బ్యాంకుతో పోల్చి చూసుకోవాల్సిన పని కూడా ఉండదు. బ్యాంకులతో చర్చలు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే దీనిపై ఆర్‌బీఐ నుంచి మార్గదర్శకాలు వస్తాయని చెబుతున్నారు.

# డాడీ' కంటే ముందే అల్లు అర్జున్ సినిమాల్లో నటించారు



ప్రస్తుతం పాన్ ఇండియా స్థాయిలో ఐకాన్ స్టార్‌గా వెలుగొందుతున్న హీరో అల్లు అర్జున్. 'పుష్ప' సినిమాతో జాతీయ అవార్డు గెలుచుకుని, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. అయితే, ఆయన కెరీర్ ప్రారంభంలో హీరోగా ఎంట్రీ ఇవ్వకముందు, మెగాస్టార్ చిరంజీవి సినిమాలో ఒక డాన్సర్ పాత్రలో కనిపించారు. అదే 'డాడీ' సినిమా. ఆ సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించారు బన్నీ. అయితే, అంతకంటే ముందే అర్జున్ రెండు సినిమాల్లో నటించాడని చాలామందికి తెలియదు. ఇంతకీ డాడీ సినిమా కంటే ముందే బన్నీ కనిపించిన సినిమాలేవో చూద్దాం.డాడీ కంటే ముందు.అల్లు అర్జున్ పూర్తి స్థాయి హీరోగా 2003లో 'గంగోత్రి' సినిమాతో పరిచయమయ్యారు. ఆ సినిమా కంటే ముందు, 2001లో వచ్చిన చిరంజీవి సినిమా 'డాడీ'లో ఒక చిన్న డాన్స్ బిట్ చేశారు. అయితే, ఈ రెండు సినిమాల కంటే ముందు కూడా ఆయన బాల నటుడిగా రెండు సినిమాల్లో కనిపించారు. 1985లో వచ్చిన చిరంజీవిగారి 'విజేత' సినిమాలో బాల నటుడిగా బన్నీ సినిమా కెరీర్ మొదలైంది. ఆ తర్వాత 1983లో వచ్చిన మరో గొప్ప సినిమా 'స్వాతిముత్యం'లో కూడా బన్నీ బాల నటుడిగా కనిపించారు. ఈ రెండు సినిమాలు ఆయనకు నటుడిగా మంచి పేరు తెచ్చిపెట్టాయి. ఆ తర్వాత దాదాపు 15 ఏళ్ల విరామం తీసుకున్న అల్లు అర్జున్, మళ్లీ 'డాడీ' సినిమాలో కనిపించారు.చిరంజీవి మాటతోనే డాడీలో ఛాన్స్!'డాడీ' సినిమాలో బన్నీ డాన్స్ చేయడం చాలా యాదృఛికంగా జరిగింది. ముందుగా ప్లాన్ చేయకుండా, అనుకోకుండా ఆ సినిమాలో నటించాల్సి వచ్చిందని బన్నీ ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. "ఆ సమయంలో నేను పూర్తిగా డిస్కోటిక్ ప్రియుడిని. 'డాడీ' సినిమా షూటింగ్ జరుగుతుండగా, చిరంజీవిగారు నన్ను పిలిచి, 'ఒక చిన్న డాన్స్ బిట్ చేస్తావా?' అని అడిగారు. నేను ఆయన మాటలను కాదనలేకపోయా. అలా ఊహించని విధంగా 'డాడీ' సినిమాలో డాన్సర్‌గా కనిపించాను" అని అల్లు అర్జున్ తెలిపారు.ఆ సినిమాలో బన్నీ వేసిన క్రేజీ డాన్స్ స్టెప్పులకు చిరంజీవి కూడా ఫిదా అయ్యారు. అక్కడున్నవారంతా ఆశ్చర్యపోయి చప్పట్లతో హోరెత్తించారు. ఈ చిన్న సీన్‌లో ఉన్న కొద్ది సమయం కూడా బన్నీ తన అదుతేమైన డాన్సుతో మెప్పించారు. ఆ తర్వాత రెండేళ్లకే 'గంగోత్రి' సినిమాతో హీరోగా పరిచయం అయ్యారు.బాల నటుడిగా అడుగుపెట్టి, డాన్సర్‌గా మెగాస్టార్ ఆశీస్సులతో మెరిసి, ఆ తర్వాత ఐకాన్ స్టార్‌గా ఎదిగిన అల్లు అర్జున్ ప్రయాణం.. సినిమా రంగంలో టాలెంట్, హార్డ్ వర్క్‌కు బెస్ట్ ఎంగ్జామ్?పుల్?. ప్రస్తుతం బన్నీ అట్లీ దర్శకత్వంలో తన తదుపరి సినిమా కోసం ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్నారు

# అప్పుడు న్యూస్ యాంకర్ ఇప్పుడు ఒక్కొక్క సినిమా రూ. 20కోట్లు



సినిమాలతో పాటు ఇటీవలే బాలీవుడ్ లోకి కూడా అడుగు పెట్టింది. రీసెంట్ గా ఆమె నటించిన సినిమా ఏకంగా 1000కోట్లకు పైగా వసూల్ చేసి రికార్డ్ క్రియేట్ చేసింది. ఇంతకు ఆ చిన్నారి ఎవరంటే.ఈ భామ సౌత్ సినిమాల్లో పవర్ ఫుల్ హీరోయిన్ గా మారిపోయింది. ఒకదాని తర్వాత ఒకటి అదుతేమైన పాత్రలు చేస్తూ స్టార్ గా రాణిస్తుంది. అత్యధిక పారితోషికం తీసుకునే సౌత్ నటీమణులలో ఆమె ఒకరు. తెలుగు తమిళ్ సినిమాలతో పాటు ఇటీవలే బాలీవుడ్ లోకి కూడా అడుగు పెట్టింది. రీసెంట్ గా ఆమె నటించిన సినిమా ఏకంగా 1000కోట్లకు పైగా వసూల్ చేసి రికార్డ్ క్రియేట్ చేసింది. ఇంతకు ఆ చిన్నారి ఎవరంటే.పై ఫొటోలో కనిపిస్తున్న చిన్నారి మరెవరో కాదు ప్రముఖ హీరోయిన్ నయనతార. సూపర్ స్టార్స్ లిస్ట్ లో నయనతార ఒకరు. ఈ స్టార్ హీరోయిన్ కు లేడీ సూపర్ స్టార్ అనే బిరుదు ఉంది. బాలీవుడ్‌లోనూ ఈ బ్యూటీకిడిమాండ్ పెరిగింది. షారుఖ్ 'జవాన్' సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది ఈ అమ్మడు. తొలి సినిమాతోనే బాలీవుడ్‌లో మంచి పేరు తెచ్చుకుంది. పై ఫొటోలో కనిపిస్తున్న చిన్నారి మరెవరో కాదు ప్రముఖ హీరోయిన్ నయనతార. సూపర్ స్టార్స్ లిస్ట్ లో నయనతార ఒకరు. ఈ స్టార్ హీరోయిన్ కు లేడీ సూపర్ స్టార్ అనే బిరుదు ఉంది. బాలీవుడ్‌లోనూ ఈ బ్యూటీకి డిమాండ్ పెరిగింది. షారుఖ్ 'జవాన్' సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది ఈ అమ్మడు. తొలి సినిమాతోనే బాలీవుడ్‌లో మంచి పేరు తెచ్చుకుంది. నయనతార అసలు పేరు డయానా మరియం కురి యన్. 2003లో 'మనసీనక్కరే' అనే మలయాళ చిత్రంతో సినీ ప్రయాణం మొదలుపెట్టింది. మలయాళంలో కొన్ని సినిమాలు చేసిన తర్వాత తెలుగు, తమిళ చిత్రాల వైపు అడుగులేసింది. 'అయ్యా' ఆమె తొలి తమిళ చిత్రం. 2011లో 'శ్రీరామరాజ్యం' సినిమాలో ఆమె నటనకుగాను ఫిలిం ఫేర్ అవార్డు ఆడుకుంది. 2011కి ముందు నయనతార క్రిస్టియన్. 2011లో క్రిస్టియన్ మతాన్ని విడిచిపెట్టి హిందూ మతాన్ని స్వీకరించింది.నయనతార అసలుపేరు డయానా మరియం కురియన్. 2003లో 'మనసీనక్కరే' అనే మలయాళ చిత్రంతో సినీ ప్రయాణం మొదలుపెట్టింది. మలయాళంలో కొన్ని సినిమాలు చేసిన తర్వాత తెలుగు, తమిళ చిత్రాల వైపు అడుగులేసింది. 'అయ్యా' ఆమె తొలి తమిళ చిత్రం. ఒక్కో సినిమాకు 20 నుంచి 25 కోట్ల రూపాయలు వసూల్ చేస్తుంది. అలాగే ఫోర్బ్స్ ఇండియా సెలబ్రిటీ లిస్ట్‌లో దాదాపు 200 కోట్ల నికర విలువ కలిగిన ఏకైక సౌత్ నటిగా నయనతార నిలిచింది.స్టార్ కొరియోగ్రాఫర్ ప్రభుదేవ్‌ను పెళ్లి చేసుకునేందుకే ఆమె హిందూ మతంలోకి మారిందని అప్పట్లో పెద్ద చర్చ నడిచింది. కానీ వారి బంధం ఎక్కువ కాలం నిలవలేకపోయింది. నయనతార 2022లో దర్శకుడు విఘ్నేష్ శివన్‌ని పెళ్లాడింది. ఆ తర్వాత సరోగసీ ద్వారా ఇద్దరు తల్లిదండ్రులు అయ్యారు. వీరికి కవలలు. ప్రస్తుతం సౌత్ లో అత్యంత రెమ్యునరేషన్ తీసుకుంటుంది నయనతార. ఒక్కో సినిమాకు 20 నుంచి 25 కోట్ల రూపాయలు వసూల్ చేస్తుంది. అలాగే ఫోర్బ్స్ ఇండియా సెలబ్రిటీ లిస్ట్‌లో దాదాపు 200 కోట్ల కలిగిన ఏకైక సౌత్ నటిగా నయనతార నిలిచింది.

నెట్టింట సినిమా హీరోయిన్స్ కు సంబందించిన ఫోటోలు వైరల్ అవ్వడం సర్వసాధారణం.. స్టార్ హీరోయిన్స్ కు సంబందించిన ఫోటోలను అభిమానులు తెగ షేర్ చేస్తూ ఉంటారు. అలాగే హీరోయిన్స్ కు సంబందించిన ఫోటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి .నెట్టింట సినిమా హీరోయిన్స్ కు సంబందించిన ఫోటోలు వైరల్ అవ్వడం సర్వసాధారణం.. స్టార్ హీరోయిన్స్ కు సంబందించిన ఫోటోలను అభిమానులు తెగ షేర్ చేస్తూ ఉంటారు. అలాగే హీరోయిన్స్ కు సంబంది ంచిన ఫోటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక పైన కనిపిస్తున్న అందాల భామను కనిపెట్టారా.? సినీ ఇండస్ట్రీలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది.నెట్టింట సినిమా హీరోయిన్స్ కు సంబందించిన ఫోటోలు వైరల్ అవ్వడం సర్వసాధారణం.. స్టార్ హీరోయిన్స్ కు సంబందించిన ఫోటోలను అభిమానులు తెగ షేర్ చేస్తూ ఉంటారు. అలాగే హీరోయిన్స్ కు సంబందించిన ఫోటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక పైన కనిపిస్తున్న అందాల భామను కనిపెట్టారా.? సినీ ఇండస్ట్రీలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది.ఈ భామ సౌత్ సినిమాల్లో పవర్ ఫుల్ హీరోయిన్ గా మారిపోయింది. ఒకదాని తర్వాత ఒకటి అదుతేమైన పాత్రలు చేస్తూ స్టార్ గా రాణిస్తుంది. అత్యధిక పారితోషికం తీసుకునే సౌత్ నటీమణులలో ఆమె ఒకరు. తెలుగు తమిళ్

# విన్నర్ అతనే గూగుల్ కూడా ఫిక్స్ అయ్యిపోయింది

మరికొద్ది రోజుల్లో బిగ్ బాస్ సీజన్ 9 ముగిసిపోనుంది. ఇక ఫినాలే దగ్గరపడటంతో విన్నర్ ఎవరు అవుతారన్న ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. ప్రస్తుతం హౌస్ లో కళ్యాణ్, సుమన్ శెట్టి, సంజన, తనూజ, ఇమ్మాన్యుయేల్, భరణి , డీమన్ పవన్ ఉన్నారు. ఈ ఏడుగురిలో ఈవారం ఎవరు ఎలిమినేట్ అయ్యి బయటకు వచ్చేస్తారు.? ఎవరు విన్నర్ అవుతారు .? ఎవరు రన్నర్ అవుతారన్న ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. ఇప్పటికే మొదటి ఫైనలిస్ట్ గా కళ్యాణ్ పడాల నిలిచాడు. ప్రస్తుతం సెకండ్ ఫైనలిస్ట్ కోసం టాస్క్ లు జరుగుతున్నాయి. ఇదిలా ఉంటే బిగ్ బాస్ సీజన్ మొదలైన దగ్గర నుంచి సీరియల్ బ్యూటీ తనూజ విన్నర్ అవుతుందని ప్రేక్షకులు ఊహించారు.బిగ్ బాస్ కూడా ఆమెకు సపోర్ట్ గా నిలుస్తూ వచ్చాడు. దాంతో తనుజను బిగ్ బాస్ ముద్దుబిడ్డగా ప్రేక్షకులు పిలుచుకున్నారు. ఆమె ఎం చేసిన వెనకేసుకు రావడం.. సంచలక్ గా తప్పు చేసినా కూడా పెద్దగా మందలించకపోవడంతో ప్రేక్షకులు కూడా ఆమె బిగ్ బాస్ 9 విన్నర్ అవుతుందని ఫిక్స్ అయ్యారు. కానీ ఇప్పుడు ఊహించని విధంగా రేస్ లోకి కళ్యాణ్ వచ్చాడు. టాస్క్ ల్లో సత్తా చూపిస్తున్నాడు కళ్యాణ్. అలాగే ఆట పరంగానూ కళ్యాణ్ చాలా ఇంప్రూవ్ అయ్యాడు.దాంతో ఇప్పుడు కళ్యాణ్ విన్నర్ అవుతాడు అంటూ ప్రేక్షకులు అంటున్నారు. ఇదిలా ఉంటే కళ్యాణ్ విన్నర్ అని ప్రేక్షకులే కాదు గూగుల్ కూడా ఫిక్స్



అయ్యినట్టుంది. బిగ్ బాస్ సీజన్ 9 విన్నర్ ఎవరు.? అని గూగుల్ ఏఐని అడిగితే.. కళ్యాణ్ పడాల విన్నర్ అని చెప్పేసింది. దాంతో కళ్యాణ్ విన్నర్ అవ్వడం కామెంట్ చేస్తున్నారు. ఇక రన్నర్ ఎవరు అని అడిగ్గా.. తనూజ పుట్టస్వామి అని చెప్తుంది గూగుల్. మరి ఏఐ చెప్పింది నిజమో కాదు మరికొన్ని రోజుల్లో తెలిసిపోతుంది. చూడాలి ఏం జరిగుతుందో..

# కొత్త లగ్జరీ కారు కొన్న హీరో శర్వానంద్.



టాలీవుడ్ ట్యాలెంటెడ్ హీరో శర్వానంద్ చేతిలో ప్రస్తుతం క్రేజీ ప్రాజెక్టులు ఉన్నాయి. ప్రస్తుతం సామజ వరగమన ఫేమ్ అబ్బరాబు దర్శకత్వంలో నారీ నారీ నడుమ మురారి సినిమా చేస్తున్నాడు శర్వా. ఇది వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనితో పాటు సంపత్ నంది దర్శకత్వంలో భోగి అనే పేరుతో ఓ మాస్ ఎంటర్ టైన్ చేస్తున్నాడీ ఛార్మింగ్ స్టార్. అలాగే బైకర్ సినిమా షూటింగ్ కూడా దాదాపు పూర్తయ్యింది. సినిమాల సంగతి పక్కన పెడితే తాజాగా శర్వానంద్ కొత్త కారు కొన్నాడు. సుమారు రూ. 2.5 కోట్ల విలువైన లెక్సస్ ఎల్‌ఎం 350 అనే అల్ట్రా లగ్జరీ ఎంపీవీని ఈ హీరో కొనుగోలు చేశాడు. బ్లాక్ కలర్‌లో ఉన్న ఈ లెక్సస్ ఎల్‌ఎం 350 కారు ఇప్పుడు లగ్జరీకి మారు పేరు. విమానంలోని ఫస్ట్-క్లాస్ క్యాబిన్‌ను తలపించేలా ఈ కారు ఇంటీరియర్స్ ఉంటాయి. 48 అంగుళాల భారీ ఎల్‌ఈడీ స్క్రీన్, పూర్తిగా వెనక్కి వాలే ఎయిర్‌లైన్ స్టైల్ రెక్లైనర్ సీట్లు, 23 స్పీకర్లతో కూడిన మార్క్ లెవిన్సన్ సౌండ్ సిస్టమ్ వంటి అదుతేమైన ఫీచర్లు ఈ కారులో ఉన్నాయి. ప్రయాణికుల సౌకర్యం కోసం మసాజ్ సీట్లు, చిన్న ఫ్రిజ్ వంటి సదుపాయాలు కూడా కల్పించారు. 2.5-లీటర్ పెట్రోల్-హైబ్రిడ్ ఇంజిన్‌తో ఇది రన్ అవుతుంది.శర్వానంద్‌కు లగ్జరీ కార్లంటే ఎంతో ఇష్టం. ఇప్పటికే అతని గ్యారేజీలో రేంజ్ రోవర్, బీఎండబ్ల్యూ ఐ7, ఆడి క్యూ5 వంటి ఖరీదైన లగ్జరీ కార్లు ఉన్నాయి. ఇప్పుడు లెక్సస్ ఎల్‌ఎం 350%ూ% కారు కూడా ఈ జాబితాలో చేరింది. శర్వానంద్ తన కొత్త కారును షోరూమ్ నుంచి ఇంటికి తీసుకువెళుతున్న వీడియో ఒకటి ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియోలో సల్వార్ డ్రెస్ లో, పోనీ టెయిల్‌తో చాలా స్టైలిష్‌గా కనిపించాడు శర్వా. దీనిని చూసిన నెటిజన్లు శర్వాకు అభినందనలు, శుభాకాంక్షలు చెబుతున్నారు.

## అలాంటి సీన్స్ చేయడానికి ఓకే కానీ లిప్ లాక్ అతడికి మాత్రమే



ఇప్పుడిప్పుడే టాలీవుడ్ ఇండస్ట్రీలో గుర్తింపు తెచ్చుకుంటున్న హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. తాజాగా ఓ యంగ్ బ్యూటీ చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట తెగ వైరలవుతున్నాయి. బోల్డ్ సీన్స్ గురించి మాట్లాడిన ఈ అమ్మడు.. లిప్ లాక్ సీన్స్ మాత్రం చేయనుంటుంది. ఇంతకీ ఈ అమ్మడు ఎవరో తెలుసుకుందామా. ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవడానికి ట్రై చేస్తున్న హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. అందులో ఈ అమ్మడు ఒకరు. తెలుగు అడియన్స్ అందరూ ఆమెను ఎక్కువగా బజ్జీల పాప అని పిలుచుకుటారు. బ్యూటీకి యూత్ లో ఎక్కువగానే ఫాలోయింగ్ ఉంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవడానికి ట్రై చేస్తున్న హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. అందులో ఈ అమ్మడు ఒకరు. తెలుగు అడియన్స్ అందరూ ఆమెను ఎక్కువగా బజ్జీల పాప అని పిలుచుకుటారు. బ్యూటీకి యూత్ లో ఎక్కువగానే ఫాలోయింగ్ ఉంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ?ఆమె మరెవరో కాదు.. హీరోయిన్ కుషిత కల్లపు. 2023లో 'నీతోనే నేను' అనే సినిమాతో సినిరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తెలుగులో చంగురే బంగారు రాజా, మనోహరం వంటి సినిమాల్లో నటించింది. 2024లో బాబు బుల్‌షిట్ గై అనే సినిమాలో కనిపించింది.ఆమె మరెవరో కాదు.. హీరోయిన్ కుషిత కల్లపు. 2023లో 'నీతోనే నేను' అనే సినిమాతో సినిరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తెలుగులో చంగురే బంగారు రాజా, మనోహరం వంటి సినిమాల్లో నటించింది. 2024లో బాబు (బుల్‌షిట్ గై) అనే సినిమాలో కనిపించింది.ఇటీవలే రాజ్ తరుణ్ సరసన చిరంజీవ చిత్రంలో నటించింది. ప్రస్తుత 3 రోజెస్ అనే వెబ్ సిరీస్ చేసేందుకు రెడీ అయ్యింది. ఈ సిరీస్ ను డైరెక్టర్ మారుతి క్రియేటర్ గా వ్యహరించగా. నిర్మించారు. మాగీ దర్శకత్వం వహించారు. తాజాగా ఈ సిరీస్ ప్రమోషనల్ కార్యక్రమాల్లో పాల్గొంటుంది. ఇటీవలే రాజ్ తరుణ్ సరసన చిరంజీవ చిత్రంలో నటించింది. ప్రస్తుత 3 రోజెస్ అనే వెబ్ సిరీస్ చేసేందుకు రెడీ అయ్యింది. ఈ సిరీస్ ను డైరెక్టర్ మారుతి క్రియేటర్ గా వ్యహరించగా.. నిర్మించారు. మాగీ దర్శకత్వం వహించారు. తాజాగా ఈ సిరీస్ ప్రమోషనల్ కార్యక్రమాల్లో పాల్గొంటుంది. బోల్డ్ సీన్స్ చేయడానికి రెడీగా ఉన్నారా అని యాంకర్ అడగ్గా.. లిప్ లాక్ సీన్స్ మాత్రం చేయనని.. బోల్డ్ సీన్స్ చేసేందుకు ఓకే అని చెప్పుకొచ్చింది. లిప్ లాక్స్ కి ఇంట్లో వాళ్లు ఒప్పుకోరని, తనకి కూడా అలాంటివి చేయడం ఇష్టం లేదని చెప్పుకొచ్చింది. బోల్డ్ సీన్స్ చేయడానికి రెడీగా ఉన్నారా అని యాంకర్ అడగ్గా.. లిప్ లాక్ సీన్స్ మాత్రం చేయనని.. బోల్డ్ సీన్స్ చేసేందుకు ఓకే అని చెప్పుకొచ్చింది. లిప్ లాక్స్ కి ఇంట్లో వాళ్లు ఒప్పుకోరని, తనకి కూడా అలాంటివి చేయడం యానిమల్ సినిమాల్లో తృప్తి చేసిన పాత్రకు ఎంత పేరొచ్చినా తాను మాత్రం అటువంటి క్యారెక్టర్స్ చేయనని అంటుంది. భవిష్యత్తులో ఏదోక రోజు పెళ్లి చేసుకుంటానని.. తన భర్తకు మాత్రమే లిప్ లాక్ ఇస్తానని అంటుంది. '3 రోజెస్' సీజన్-2 డిసెంబర్ 13వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది.యానిమల్ సినిమాల్లో తృప్తి చేసిన పాత్రకు ఎంత పేరొచ్చినా తాను మాత్రం అటువంటి క్యారెక్టర్స్ చేయనని అంటుంది. భవిష్యత్తులో ఏదోక రోజు పెళ్లి చేసుకుంటానని.. తన భర్తకు మాత్రమే లిప్ లాక్ ఇస్తానని అంటుంది. '3 రోజెస్' సీజన్-2 డిసెంబర్ 13వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కాను

# విన్నర్ అతనే గూగుల్ కూడా ఫిక్స్ అయ్యిపోయింది



ప్రచార ఆరాటేం, పాపులార్టీ అంటే ఇష్టపడే దివ్వెల మాధురికి బిగ్ బాస్ షో కి సెలక్ట్ కావటం ఒక మంచి అవకాశమే అని చెప్పవచ్చు. అందుకే బిగ్ బాస్ షో లోకి మాధురి భారీ ఎక్స్ పెక్టేషన్స్ తోనే ఎంట్రీ ఇచ్చింది. ఉన్నన్ని రోజులు మాధురి కాస్త గడుసుగానే ఉంటూ తోటి పార్టిసిపెంట్స్ తో తగువులు పెట్టుకుంటూ ఉండేది. ఈ క్రమంలోనే బిగ్ బాస్ హౌస్ లో ఎక్కువ రోజులు ఆమె ఉండలేకపోయారు. చివరకు ఎలిమినేట్ అయి బయటకు వచ్చారు. అయితే బిగ్ బాస్ హౌస్‌లో దివ్వెల మాధురి గడిపిన కొద్ది రోజులకు గాను ఆమెకు భారీ రెమ్యూనరేషన్ నే ముట్టజెప్పారట. ఆమె ఉన్న కొన్ని రోజులకు రూ.9 లక్షలు ఇచ్చారట.బిగ్‌బాస్‌లో వచ్చిన డబ్బును మాదురి ఏం చేస్తుంది.దువ్వాడ శ్రీనివాస్,మాధురి జంట గత కొంత కాలంగా ఏం చేసిన సెన్సేషనల్. ఇపుడు బిగ్ బాస్ లో పార్టిసిపేట్ చేయటం కూడా మాధురికి మరింత పాపులార్టీని తీసుకువచ్చింది. ఈ పాపులార్టీతో ఆమె సేవా కార్యక్రమాలు వంటివి చేపడుతున్నారు. బిగ్ బాస్ లో తనకు వచ్చిన రెమ్యునరేషన్ డబ్బులను ఆపదలో ఉన్న వారికి దదువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి.. ఈ జంట అంటే రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలియని వారు ఉండరు.ఈ లేటు వయసు ఘాటు ప్రేమికులు సోషల్ మీడియా ఇంటర్వ్యూలు, రీల్స్, అనేక కాంట్రవర్షీలతో మస్తు ఫేమస్ అయిపోయారు. దివ్వెల మాధురి ఏ చిన్న రీల్ చేసిన, సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన దానికి అబ్బో బోలెడన్ని లైక్ లు, ఎంతో మంది ఫాలోవర్సు. ఈ ఫాలోయింగ్ చూసే ఇటీవల ఆమె మా టీవీ నిర్వహిస్తున్న బిగ్ బాస్ షోకి సెలెక్ట్ అయ్యారు. కొద్ది రోజులు బిగ్ బాస్ హౌస్‌లో తన వంతు రోల్ ప్లే చేసి ఎలిమినేట్ అయి బిగ్ బాస్ హౌస్ నుంచి ఇటీవల బయటకు వచ్చేశారు. అయితే రెమ్యూనిరేషన్ ఎంత.. దాన్ని ఆమె ఏం చేస్తున్నారో తెలుసా? అయితే తెలుసుకుందాం పదండిానం చేస్తూ వారికి అండగా నిలుస్తున్నారు. గొప్ప మనసున్న వ్యక్తిగా పేరు పొందుతున్నారు. బిగ్ బాస్ షోలో వచ్చిన పారితోషకంతో అనారోగ్యంతో ఇటీవల హాస్పిటల్ పాలైన తన అనుచరుడు లక్ష్మీనారాయణను దువ్వాడ శ్రీనివాస్ తో కలిసి ఇటీవల పరామర్శించి వైద్య ఖర్చులు నిమిత్తం రూ.30వేలు అలాగే వ్యాపార నిమిత్తం కిరాణా షాపు నడుపుకొనుటకు రూ.50 వేల నగదును అందజేశారు.అలాగే నరసన్నపేట నియోజకవర్గం అల్లాడ గ్రామంలో %ూ%.కుమారి అనే మహిళ ప్రేగు క్యాన్సర్ తో బాధపడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని తెలుసుకొని ఆపరేషన్ ఖర్చుల నిమిత్తమై ఆమెకు లక్షా పదివేల రూపాయలు సహాయం అందించారు. అలాగే శ్రీకాకుళంలో నివాసం ఉంటున్న మాధురి ఏ చిన్న రీల్ చేసిన, సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన దానికి అబ్బో బోలెడన్ని లైక్ లు, ఎంతో మంది ఫాలోవర్సు. ఈ ఫాలోయింగ్ చూసే ఇటీవల ఆమె మా టీవీ నిర్వహిస్తున్న బిగ్ బాస్ షోకి సెలెక్ట్ అయ్యారు. కొద్ది రోజులు బిగ్ బాస్ హౌస్‌లో తన వంతు రోల్ ప్లే చేసి ఎలిమినేట్ అయి బిగ్ బాస్ హౌస్ నుంచి ఇటీవల బయటకు వచ్చేశారు. అయితే రెమ్యూనిరేషన్ ఎంత.. దాన్ని ఆమె ఏం చేస్తున్నారో తెలుసా? అయితే తెలుసుకుందాం కుటుంబాన్ని పరామర్శించి రూ. 20 వేలు ఆర్థిక సాయం అందించారు.అలాగే విశాఖలోని ఓ ప్రైవేట్ కాలేజీలో చదువుకుంటున్న పేద కుటుంబాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులకు కాలేజీ ఫీజ్ కట్టేందుకు కొంత ఆర్థిక సాయం అందించారు. టెక్కలి లో జరిగిన శ్రీ లక్ష్మీ గణపతి యాగానికి రూ.50 వేలు నగదు అందించారు.ఇలా బిగ్ బాస్ షో ద్వారా తనకు వచ్చిన పారితోషకాన్ని పేదలకు, ఆపదలో ఉన్నవారికి పంచి పెడుతూ ఇపుడు శభాష్ అనిపించుకుంటుంది ఈ జంట.

Edited, Printed, Published and Owned by Padakanti Venkateshwarlu, Printed at Sri Kanaka Mahalakshmi Web Offset, 39-33-86/3, Plot No. Mig-137, Madhava Dhara, Vuda Colony, Visakhapatnam -530018, Andhra Pradesh. Published At 49-14-16, Beside Ramakrishna Printers, 2nd Floor, Lalitha Nagar, Visakhapatnam-530016, Andhra Pradesh. Editor: Padakanti Venkateshwarlu, (RNI: APTEL/2013/50107). E-Mail: News9TeluguDailyAp@gmail.com. Cell 8331888861.